ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 318 పేజీలు: 16 వెల: 6.50

'మహా' కొలువులో 39 మంది మంత్రులు
తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన అవార్డులు
5లో



ఆదివారం అమరజీవి విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

## ఇక పొట్టి శ్రీరాములు

# తెలుగు వర్సిటీ

### ఆయన పేరిట అమరావతిలో స్మారకం ఏర్పాటు

### సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి

### ఎపిని అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతాం

### శ్రీరాములు, పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు

**విజయవాడ, డిసెంబరు 15:** అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా జాతీయ,.అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నామన్నారు. సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణదినం ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతిరోజూ ఓ ముఖ్యమైనదే అయినా ఈరోజుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే ఓ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. చాలాకొద్ది మందే జాతికోసం ఆలోచిస్తారని ఇదేకోవలో తెలుగు జాతి కోసం ఆలోచించి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి మధ్యాహ్నం భోజనం చేయకపోతేనే తట్టుకోలేం అలాంటిది 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి, భయంకర పరిస్థితుల మధ్య సంకల్ప సిద్ధికోసం త్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టి శ్రీరాములు అని, అందుకే ఆయన అమరజీవి అయ్యారన్నారు. ఓ వ్యక్తి త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైంది. ఇలాంటి నాయకులను శాశ్వతంగా గుర్తుంచుకోవాల్సిన అవసరముందని భావించి.. ఈ స్ఫూర్తిని రాష్ట్రం మొత్తంమీద వ్యాప్తిచేయాల్సిన బాధ్యత ఉందని మొట్టమొదట చెప్పిన వ్యక్తి పవన్ కళ్యాణ్‌గారు. తెలుగుజాతి కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అయితే దేశాన్ని ఐకమత్యంగా ఉంచేందుకు పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. తెలుగుజాతి అనేకసార్లు చాలా ఇబ్బందులు పడిందని, ఒకప్పుడు ఏ పనికావాలన్నా మద్రాస్ వెళ్లాల్సిన >>2



# 'జమిలి' వాయిదా?

### శీతాకాల పార్లమెంటు జాబితా నుంచి బిల్లు వెనక్కి

### 20తో సమావేశాలు పూర్తి

**న్యూఢిల్లీ,డిసెంబరు 15:** జమిలి ఎన్నికల బిల్లులపై కేంద్రం పునరాలోచనలో పడింది. తాజాగా లోక్‌సభ బిజినెస్ జాబితానుంచి రెండు బిల్లులను తొలగించారు. తొలుత ఈనెల 16న లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకురావడానికి కేంద్రం సిద్ధమైంది. ఆ మేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపరిచారు. కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘావాల్ బిల్లుపెడతారనికేంద్రం వెల్లడించింది. కానీ తాజాగా రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్‌లో జమిలి ఎన్నికల బిల్లులు లేవు. ఈనెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో శుక్రవారంతో ముగిసే శీతాకాల సమావేశాల్లో బిల్లులు పెట్టడంపై సందిగ్ధత నెలకొంది. లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల అమలు కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణాన్ని చేర్చాల్సి ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పుకోసం అధికరణం 83ని,అసెంబ్లీపదవీకాలం సవరణకు అధికరణం 172ను ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం ఇచ్చే అధికరణం 327ని సవరించాల్సి ఉంటుంది. లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింగ్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టిన కేంద్ర మంత్రిమండలి లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలకోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈనెల 12న ఆమోదం తెలిపింది. అయితే >>2

## సాగునీటి సంఘాలు

# ఎన్డీయె ఖాతాలోకి

### 95% పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవం

**విజయవాడ డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి అత్యాధిక స్దానాలు ఏకగ్రీవంగా గెలుచుకుంది. మొత్తం 6149 సాగునీటి సంఘాలకు గాను 5946 సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. వీటిలో 95 శాతానికి పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని సంఘాలు ఎన్డీయే ఖాతాలోకి వచ్చాయి. మరో 103 సంఘాల ఎన్నికల వాయిదాపడ్డాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ స్పష్టం వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తం 6149 సాగునీటి సంఘాలకు 49020 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు నిన్న ఎన్నికలు జరిగాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సాగునీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకుంటారు. శనివారం ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల్లో అత్యధిక మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సాధారణ సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసి అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలూ పూర్తి చేశారు. మాజీ సీఎం, వైకాపా అధ్యక్షులు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులో మొత్తం 29 సాగునీటి సంఘాలను టిడిపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇందు >>2

# ఇబ్బందులు తాత్కాలికమే..

### వాటిని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

### సిఎం చంద్రబాబు నేతృత్వంలో మరింత ముందుకు

### శ్రీరాములు వంటి మహనీయులను నిరంతరం స్మరించాలి: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిని మహనీయుల ఆశయాలకు అనుగుణం చేపట్టామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ శివారు గ్రామాలకు సైతం పటిష్టమైన రహదారులు,రవాణా వ్యవస్థ, మంచినీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు, పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏపీ డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతుండగా గట్టిగా మాట్లాడాలని అభిమానులు కోరారు. వర్ధంతి కదా అరిస్తే బాగోదు అంటూ పవన్ ఛలోక్తి విసిరారు. మహనీయుల వర్ధంతి, జయంతిలు చేయాలని, భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలిసేలా చేయాలని అన్నారు. మనుషులకు మరుపు చాలా సహజమని, ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మనం గుర్తు చేసుకుంటామని పవన్ అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు. ఆయన జివిత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం



ఆదివారం అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న పవన్

పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు. చివరికి అమరజీవి త్యాగంతో దిగివచ్చిందన్నారు. ఆ స్ఫూర్తి అందరిలో ఉండాలన్నారు. చంద్రబాబు వంటి విజన్ ఉన్న ముఖ్యమంత్రి వంటి కొంత మంది నాయకులు దూరదృష్టితో ప్రజలకు ఎంతో మంచి చేశారు. మరి కొంతమంది తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేశారు. గత ఐదేళ్లల్లో పొట్టి శ్రీరాములు స్వగ్రా మంలో అభివృద్ధి లేకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అభివృద్ధి కావాలని పని చేశాం. 2019 తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు.ఒక్క అభివృద్ధి, ఒక్క ప్రాజెక్టు నిర్మాణం లేకుండా చేశారు. ఆరు నెలల పాలనలో వారి తప్పులను సరి చేయడమే సరిపోయింది. సంపద ప్రతిఒక్క కుటుంబానికి అందాలి, జీవన ప్రమాణాలు మారాలి. అందరూ ఆర్థిక అభివృద్ధితో, సంతోషంగా ఉండాలనేదే విజన్ 2047. ఎవరో కుట్రలు చేస్తే మీరు అందులో భాగస్వామ్యం కావద్దు.మీ నెత్తిన చెయ్యి పెట్టి అధికారంలోకి వచ్చాక మీ ఆస్తులే లాక్కున్న పరిస్థితి. పొట్టి శ్రీరాములు త్యాగాలతోపాటు, >>2

## నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

### జనవరి నుంచి డయాఫ్రంవాల్ పనులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సోమవారం పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి,ఎస్పీ ప్రతాప్ శివకిషోర్‌లు ఏర్పాట్లను సమీక్షించి ఆయాశాఖల >>2

## అల్పపీడనం నేడు, రేపు వానలు

**విజయవాడ,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఆదివారం సాయంత్రం తరువాత అల్పపీడనం ఏర్పడనుంది. ఈ ప్రభావంతో ఏపీలో రేపు, ఎల్లుండి మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. పలు జిల్లాలకు హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. డిసెంబర్ 17వ తేదీ నుంచి వానలు పడనున్నాయి. మరో రెండు రోజుల్లో బలపడుతుందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమవాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఈ ప్రభావంతో ఏపీతో పాటు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావం ఏపీపై ఎక్కు వగా ఉండనుంది.

అల్పపీడనం ప్రభావంతో రేపు ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మంగళవారం కోస్తా,రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై

# డ్రోన్ దాడులు


### బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం

**చర్ల : డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేం దుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉప యోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడు తున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహి స్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామా లలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు అందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహా రిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయ డం ఎంత వరకు సమంజసమని నిలదీస్తు న్నా రు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో >>2



## తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రముఖ తబలా వ్యాకారుడు జాకిర్‌హుస్సేన్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో రాజధాని నగరంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన్ను ఐసియులో చేరి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన స్నేహితుడు ప్రముఖ వేణువిద్వాంసుడు రాకేష్‌చౌరాసియా ఆదివారం వివరాలను వెల్లడించారు. 73 ఏళ్ల అమెరికా నివాసి అయిన తబలా వాద్య విద్వాంసుడు జాకిర్‌హుస్సేన్‌కు బిపి సంబంధిత ఆరోగ్యసమస్యలున్నాయని తెలుస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక ఆసుపత్రిలో గుండెసంబంధిత సమస్యలతో గతవారంలోనే చేరినట్లు ఆయన స్నేహితుడు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను >>2



16-12pg2exHMNWJQE.qxd:16-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1






ఆదివారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రులుపార్థసారథి,నారాయణ,అచ్చెన్నాయుడు,ఎంఎల్ఏలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

# ఇబ్బందులు తాత్కాలికమే..

>> గత పాలకుల పాపాలు కుడా గుర్తు ఉం చుకోండి.లక్షా పాతిక వేలకోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. ఇప్పుడు కేంద్రంలో మన పరపతి పెరిగింది కాబట్టి నిధులు వస్తున్నాయి. సుస్థిర పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని పవన్ కళ్యాణ్ తరచూ చెబుతుంటారు. రూ. 4 వేలు పెన్షన్ ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదు. ఇబ్బందులు తాత్కాలికంగానే ఉంటాయని,వాటిని అధిగమిస్తాం. మంచిలో పాటు మనకు చెడు చేసిన వారిని గుర్తుపెట్టుకోవాలి. మీరు గుర్తు పెట్టుకోకుంటే రాష్ట్రం మూడు ముక్కలే అవుతుంది. సీఎంచంద్రబాబు నేతృత్వంలో 2025 మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా చేస్తాం. పొట్టి శ్రీరాములు పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం, ఇంటిని మెమోరియల్‌గా చేస్తాం. రాజధాని అమరావతిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తాం. 2047 నాటికి మన తెలుగువారంతా అగ్రకంగా అభివృద్ధి సాధించాలి. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.2030 లక్షలు ఉండాలి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఆ సంకల్పంతోనే పని చేస్తాం:** ఆ సంకల్పంతోనే మేమంతా కలిసి పని చేస్తాం. ఐటీ గురించి నాటి నుంచి నేటి వరకు మాట్లాడే ఏకైక వ్యక్తిని నేనే. ఒక్క బటన్ నొక్కితే చాలు పెద్దినా క్షణాల్లో పని జరుగుతుంది. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు. మేము రూ.1650 కోట్లు ఆ బాకీ రైతులకు ఇచ్చాం. రైతు నుంచి ధాన్యం తీసుకున్న వెంటనే డబ్బులు పడే ఆలోచన చేస్తున్నామన్నారు ఇదంతా సీఎం చంద్రబాబు స్ఫూర్తితోనే జరుగుతుందన్నారు.చంద్రబాబు మార్గదర్శకంలోనే త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ ను అమలు చేస్తున్నాం. ఒక్క మెసేజ్‌తో మీ సమస్యలు, ఇబ్బందులు తీరుస్తాం. ప్రజలు కూడా మా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా సుపరిపాలన చేయాలనేది మా అభిమతం.అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం లక్ష్యంగా పాలన సాగిస్తాం. ఒకేసారి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సభలను నిర్వహించాలన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన ఆలోచన విధానంలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడులు

>> ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతికేకే గిరిజనులు నలిపోతున్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కరువ మం బే కష్టం కోసం విడువ మంటే చాపు కోసం అన్న చందంగా అటవీ గ్రామాల ప్రజల జీవితాలు అటు పోలీసులకు ఇటు మావోయిస్టులకు మధ్య నలిగిపోతు న్నాయని జకనిజా ఉన్నతాధి కారులు చొరవచూపి ఆదివాసిల్లనిమ్ముకొని జీవనం సాగిస్తున్నఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

## తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

>> ఐసియులో ఉంచి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యపరిస్థితివిషమించడంతో ఆదివారం రాత్రి పొదుపోయాక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తబలా విద్వాంసుడు అల్లారఖా పెద్దకుమారుడయిన హుస్సేన్ తండ్రి అడుగుజాడల్లోనే నడిచారు. భారత్‌లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తబలతా విద్వాంసునిగా పేరుగాంచారు. ఐదు జర్మనీ అవార్డులు పొందారు. 66వ గ్రామీ అవార్డును తాజాగా ఈ ఏడాది సాధించారు. అంతర్జాతీయ కళాకారులతోకలిసి నిచేసారు. 1988లో పద్మశ్రీ 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్ పురస్కారాలు అందాయి.

# ఇక పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ

>> పరిస్థితి ఉండేదని సీఎం ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు. మొట్టమొదటిగా గుంటూరులో యువజన నవ్య సాహితీ సమితి ఏర్పడిందని.. ఆ తర్వాత వివిధ రూపాల్లో దాదాపు 50 ఏళ్ల పోరాటం తర్వాత, పొట్టి శ్రీరాములు గారు ప్రాణత్యాగం చేసిన తర్వాత 1953లో తెలుగు రాష్ట్రం వచ్చిందని వివరించారు. 1912లో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో సంయుక్త సదస్సు ఏర్పాటు చేశారు. నిడదవోలులో పెద్ద సమావేశం పెట్టారు. తెలుగుజాతికి ఒక రాష్ట్రం కావాలని గట్టిగా అడిగారు. 1913లో ఆంధ్ర మహాసభ పెట్టి బాపట్లలో నినదించారు. పట్టాభి సీతారామయ్యగారు ఒక మాట అన్నారు. మనకు తమిళ మంత్రులు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేలోపే బ్రిటిష్‌వారే స్వాతంత్ర్యం ఇస్తారని. చివరికి అదే జరిగింది. 1948, మార్చిలో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విశాఖకు రాగా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరసన వ్యక్తంచేస్తే.. అదే ఏడాది జూన్ 17న థార్ కమిషన్ వేశారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం అవసరంలేదని ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఇలా రకరకాల సమస్యలు ఎదురయ్యాయి. చివరికి పొట్టిశ్రీరాములు త్యాగం ఫలితంగా తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఆయన 1901, మార్చి 16న ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని పడమటిపల్లిలో జన్మించారని.. స్వాతంత్ర్యంతో పాటు సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారని, హరిజనుల ఆలయ ప్రవేశం కోసం కూడా పోరాడిన సామాజిక వాది, మానవతా వాది పొట్టి శ్రీరాములు అని వివరించారు.

పొట్టి శ్రీరాములు త్యాగం, కొందరు రాజకీయ నాయకుల రాజీనామాలతో ఉద్యమం తీవ్రమైన వివరకు 1952, డిసెంబర్ 19న ఆనాటి ప్రధాని నెహ్రూ దిగొచ్చి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇదీ చరిత్ర. ఆ తర్వాత రాజధాని ఏదనే దానిపై గందరగోళం తలెత్తింది. ప్రకాశం పంతులుగారు వంటివారు ఆలోచన చేసి కర్నూలు రాజధానిగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పి శ్రీబాగ్ ఒప్పందం చేసుకున్నారు.ఇలా తాత్కాలికంగా నిర్ణయం తీసుకొని ముందుకెళ్లారు. ఆ తర్వాత 11 జిల్లాలతో రాష్ట్రం ఏర్పాటు బిల్లు 1953, ఆగస్టు 10న పార్లమెంటు ఆమోదించింది. తర్వాత 13 జిల్లాలు అయ్యాయి. 1953, అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా పాలన ప్రారంభమైంది. 1956, ఫిబ్రవరి 1న ఆనాటి ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు అసెంబ్లీలో విశాలాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1956,నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి.. మొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ప్రమాణం చేశారు. తర్వాతికాలంలో 1969లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ఆపై ఇక్కడ జై ఆంధ్రా ఉద్యమం జరగడం.. ఇలా అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగువారంతా ఒకటే అని ఎన్‌టీ రామారావుగారు ముందుకెళ్లారు. తొలిసారిగా తెలుగువారందరినీ గుర్తుంచుకునేలా హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై విగ్రహాలు పెట్టారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన పేరుతో తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నేను వచ్చాక నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశామని సీఎం వివరించారు.

**మహనీయుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది :** పొట్టి శ్రీరాములు పుట్టిన ఊర్లో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని, నీరు ఇవ్వడంతో పాటు వంతెన వేయాలని, హైస్కూల్ అభివృద్ధి చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి.. పద్ధతి ప్రకారం అన్ని పనులూ చేసి ఒక మెమోరియల్ ఏర్పాటుకు ముందుకెళ్తే దాన్ని కూడా తర్వాత వచ్చిన ప్రభుత్వం క్యాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారని సీఎం వెల్లడించారు. త్వరలోనే పొట్టి శ్రీరాములు పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుపెట్టుకావాల్సిన అవసరం ప్రతిఒక్కరికీ ఉందన్న ఆలోచనతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్రంలోని అయిదు కోట్ల 50 లక్షల మందిపైనా ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసి దేశానికి దశ దిశను చూపించిన ఏకైక వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావుగారు. ఇలాంటి గొప్పవారి త్యాగాలందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ప్రాంతీయ పార్టీ పెట్టినా.. దేశాభివృద్ధి దృక్పథంతో ముందుకెళ్లిన వ్యక్తి ఎన్‌టీ రామారావు అని వివరించారు. త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం.. పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకోవాలి.. మహాత్మా గాంధీని గుర్తు పెట్టుకోవాలి.. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను గుర్తుపెట్టుకోవాలి.. ఎన్‌టీ రామారావును గుర్తుపెట్టుకోవాలి.. మరోవైపు చెడుచేసిన వ్యక్తుల్నీ గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.. 2025, మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ప్రారంభమవుతుందని.. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేద్దామని తెలిపారు. అమరావతిలో మెమోరియల్ పెట్టి.. ఆయన త్యాగాలను గుర్తుంచుకునేలా ఏమే చేయాలో అన్నీ చేస్తామని సీఎం చెప్పారు. పొట్టి శ్రీరాములు ఉన్న ఇంటిని స్మారకంగా అభివృద్ధి చేసి, శాశ్వతంగా గుర్తుంచుకునేలా చేస్తామన్నారు. ఈ సభా ప్రారంభానికి ముందు అందరూ పొట్టి శ్రీరాములు విగ్రహం, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు.

## డ్రగ్స్ ఫ్యాక్టరీ డాన్ డానిష్ చిక్నా అరెస్ట్

**ముంబయి, డిసెంబరు 15:** మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు అత్యంత సన్నిహితుడు డానిష్ మర్చెంట్ అలియాస్ డానిష్ చిక్నాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాఫియా డాన్ నిర్వహించే డ్రగ్ ఫ్యాక్టరీకి సంబంధించిన కార్యకలాపాలను డోంగ్రి ప్రాంతంలో ఇతడే చూస్తుంటాడని సమాచారం. ఆతడితోపాటు మరో ఖాదిర్ గులామ్‌షేక్ అనే వ్యక్తినికూడా అరెస్టుచేసారు. మహ్మద్ అషికరుర్ షిదుర్ రహ్మాన్, రేహాన్ షకీల్ అన్సారి అనే ఇద్దరు వ్యక్తులను గతనెలలో పోలీసులు అరెస్టుచేసారు. వారినుంచి రాబట్టిన సమాచారంమేరకు తాజాగాచిక్నాను అదుపులోకి తీసుకున్నారు. గత నవంబరు 8వ తేదీ 144 గ్రాముల డ్రగ్స్‌తో రహ్మాన్‌ను మెరైన్‌లైన్ స్టేషన్ పరిధిలో తొలుత అరెస్టుచేసారు.

### THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 286907
2nd Prize Rs.7000/- 88751
3rd Prize Rs.3500/-
15065 32504 38586 41805 69784
71995 72568 75141 78196 84839
4th Prize Rs.200/-
1611 4053 4315 5019 6308
6414 7737 8794 9830 9880
5th Prize Rs.100/-
1018 2044 3220 3604 5003
5886 5988 6598 7708 8381
6th Prize Rs.50/-
0118 2007 3825 5230 6405 8170
0123 2050 4075 5349 6447 8250
0199 2373 4130 5400 6451 8253
0479 2566 4141 5422 6462 8338
0636 2726 4401 5464 6527 8549
1025 2887 4422 5552 6622 8883
1042 3034 4491 5571 6623 8980
1084 3170 4610 5771 6629 9283
1202 3188 4617 5838 6689 9303
1245 3191 4705 5874 6898 9342
1425 3264 4944 5935 7045 9426
1471 3321 4982 5966 7551 9496
1648 3355 5029 6077 7802 9685
1793 3379 5037 6083 7912 9872
1903 3677 5176 6317 7983 9947
1925 3688 5178 6344 8099
1938 3735 5224 6370 8123

**SINGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 114864
2nd Prize Rs.7000/- 96412
3rd Prize Rs.3500/-
13758 39443 48078 67354 68607
81373 87073 88972 89678 91262
4th Prize Rs.200/-
0758 1000 1356 1629 2565
6254 7408 8043 8900 9718
5th Prize Rs.100/-
1098 2818 3142 3722 4136
4979 6217 6338 6431 9995
6th Prize Rs.50/-
0358 2321 3914 5124 6977 8752
0408 2325 3977 5174 7266 8881
0418 2339 3980 5196 7498 9044
0566 2530 4124 5267 7602 9056
0629 2732 4126 5682 7628 9166
0707 2737 4131 5685 7676 9257
0884 2763 4387 5721 7814 9283
0927 2771 4496 5866 7885 9341
0971 2811 4501 6133 7981 9406
1056 2921 4632 6180 8031 9511
1077 2976 4653 6249 8107 9692
1453 3181 4708 6423 8163 9697
1497 3196 4803 6435 8192 9737
1712 3416 4820 6590 8298 9753
1736 3451 4840 6655 8388 9959
2025 3552 4873 6658 8423
2267 3846 4903 6854 8732

**KUIL SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 410769
2nd Prize Rs.7000/- 81372
3rd Prize Rs.3500/-
22177 39332 39868 48089 61224
73029 79388 84896 94019 95823
4th Prize Rs.200/-
0401 0475 0868 1290 2146
2757 6018 9047 9421 9472
5th Prize Rs.100/-
1716 2216 4116 4551 5652
5734 7371 7406 7535 9152
6th Prize Rs.50/-
0137 2770 5105 6180 7299 8761
0156 2957 5175 6192 7301 8833
0166 3004 5221 6354 7309 8845
0199 3110 5273 6518 7511 9148
0310 3223 5311 6531 7617 9149
0544 3424 5339 6883 7705 9239
0698 3828 5433 6896 7950 9275
1071 3835 5450 6943 7992 9333
1098 3863 5697 6956 8224 9339
1241 3977 5721 7059 8372 9405
1282 4257 5728 7126 8458 9504
1558 4347 5765 7130 8475 9681
1641 4471 5786 7136 8531 9746
1991 4542 5930 7257 8555 9771
2260 4680 6114 7259 8625 9886
2439 4733 6133 7273 8672
2499 4746 6176 7284 8736

**ROSA SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 749947
2nd Prize Rs.7000/- 83944
3rd Prize Rs.3500/-
16966 17994 21552 21985 22805
24013 33539 35256 46225 53781
4th Prize Rs.200/-
2083 3533 3671 4008 4902
6714 8096 8572 8883 9148
5th Prize Rs.100/-
0140 0839 1161 1171 2325
4275 4338 5469 7594 9034
6th Prize Rs.50/-
0134 1708 3271 4747 6415 8306
0151 1794 3443 4989 6476 8401
0177 1964 3444 5005 6682 8547
0200 2025 3575 5195 6733 8625
0374 2112 3661 5262 6770 9062
0429 2215 3668 5308 6825 9091
0457 2261 3802 5653 6845 9225
0517 2368 3908 5685 6855 9235
0564 2576 3986 5693 6881 9416
0657 2608 4000 5699 7153 9534
0740 2717 4153 5860 7709 9717
0869 2808 4379 5904 7963 9739
1014 2809 4383 6010 8109 9874
1045 2883 4395 6052 8184 9935
1290 3080 4445 6095 8188 9975
1314 3090 4637 6228 8254
1379 3262 4736 6362 8261

**DEAR SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 462742
2nd Prize Rs.7000/- 46714
3rd Prize Rs.3500/-
07877 10101 19369 42523 49498
50354 57728 74348 76848 81917
4th Prize Rs.200/-
1534 1605 3130 4975 5046
6820 7053 7556 7811 8610
5th Prize Rs.100/-
0263 0693 0814 1162 2052
2218 6409 7474 8145 9806
6th Prize Rs.50/-
0203 1640 2790 4754 6484 8238
0291 1687 2913 4758 6611 8249
0336 1723 2930 4781 6663 8313
0392 1728 3157 5309 6680 8317
0472 2008 3158 5430 6694 8388
0505 2009 3233 5431 6720 8474
0852 2054 3271 5432 6987 8525
0918 2116 3316 5509 6996 8881
0932 2135 3317 5537 7013 8942
0941 2216 3400 5738 7036 9195
1096 2230 3772 5828 7144 9315
1113 2304 3895 5926 7302 9598
1320 2315 3966 5977 7615 9670
1331 2318 4254 5979 7763 9807
1391 2441 4377 6076 8028 9864
1395 2450 4473 6162 8159
1415 2473 4598 6213 8196

**THANGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 879185
2nd Prize Rs.7000/- 15603
3rd Prize Rs.3500/-
01346 10030 16756 17313 21058
58066 61811 75612 79453 86870
4th Prize Rs.200/-
0608 2259 3617 4541 5842
6479 7570 7964 8602 9798
5th Prize Rs.100/-
0342 2247 3860 4405 4856
5577 5947 7543 7768 9549
6th Prize Rs.50/-
0125 2153 4073 6011 7089 8835
0331 2202 4150 6072 7561 8947
0348 2320 4256 6162 7813 8976
0542 2501 4275 6167 7835 9051
0730 2502 4389 6178 7849 9176
0852 2504 4558 6188 7951 9196
0992 2542 4804 6216 7960 9294
1019 2683 4914 6363 8240 9343
1094 2717 5018 6472 8338 9361
1363 2910 5032 6611 8379 9402
1481 2927 5045 6667 8504 9463
1604 3209 5105 6710 8531 9562
1724 3328 5203 6716 8558 9721
1744 3421 5441 6841 8616 9829
1776 3545 5628 6982 8652 9917
1970 3610 5777 7000 8704
1977 3852 5858 7055 8781

### THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 698977
2nd Prize Rs.7000/- 47412
3rd Prize Rs.3500/-
03848 08526 10990 20608 24696
27899 34625 57561 90361 99939
4th Prize Rs.200/-
1274 1916 6694 7300 8036
8657 8748 9004 9021 9054
5th Prize Rs.100/-
1786 2306 5051 5339 6152
6261 6771 6774 7242 7404
6th Prize Rs.50/-
0087 1674 3392 5022 6202 8083
0150 1832 3414 5035 6301 8247
0252 1871 3478 5144 6600 8520
0259 1936 3603 5228 6652 8685
0267 1980 3822 5351 6790 8848
0290 1997 4031 5377 6982 8870
0358 2045 4108 5418 6991 8881
0487 2189 4379 5472 7160 8993
0542 2354 4399 5537 7247 8996
0567 2596 4400 5613 7319 9146
0663 2611 4488 5628 7605 9158
0853 2689 4490 5654 7728 9544
1047 2749 4492 5687 7861 9714
1076 2969 4616 5765 7865 9776
1176 3037 4749 5857 7988 9905
1587 3054 4838 5878 7989
1662 3267 4936 6067 8038

**NALLANERAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 237773
2nd Prize Rs.7000/- 21538
3rd Prize Rs.3500/-
18337 28884 40986 41509 48028
53816 58903 97304 97482 97589
4th Prize Rs.200/-
0384 1906 2948 4123 4394
4529 5135 6415 7743 8406
5th Prize Rs.100/-
0001 0075 0184 0621 4593
6572 7247 9232 9400 9412
6th Prize Rs.50/-
0023 1246 3005 5054 6721 7892
0030 1393 3019 5087 6853 8187
0099 1428 3351 5196 6868 8233
0119 1553 3465 5235 6948 8344
0308 1580 3593 5265 7033 8654
0343 1732 3810 5374 7036 8657
0424 1874 4102 5404 7145 9060
0426 1891 4167 5474 7153 9139
0492 1987 4193 5625 7204 9178
0656 1990 4246 5665 7219 9319
0817 2047 4282 5674 7315 9364
0845 2122 4295 6012 7328 9365
1118 2524 4454 6053 7379 9792
1139 2578 4551 6066 7396 9793
1188 2786 4627 6156 7739 9811
1201 2920 4696 6454 7806
1238 2954 4839 6660 7857

**KUMARAN SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 483338
2nd Prize Rs.7000/- 68320
3rd Prize Rs.3500/-
05630 12088 31262 44625 51009
52936 53806 63446 77143 78910
4th Prize Rs.200/-
1713 3027 3041 4196 4909
5349 6421 7482 8246 8974
5th Prize Rs.100/-
0289 1365 3165 3897 4855
5390 6488 7053 8112 8500
6th Prize Rs.50/-
0091 1499 3562 5343 7777 8891
0156 1539 3777 5412 7783 8922
0211 1673 3802 5994 7914 9067
0283 1910 3949 6129 7978 9083
0381 2115 4121 6584 8044 9139
0458 2460 4149 6605 8073 9149
0576 2586 4197 6686 8135 9290
0605 2644 4254 6690 8300 9430
0702 2739 4616 6760 8482 9537
0798 2818 4706 6955 8496 9623
0877 2836 4828 7095 8506 9722
0906 3028 4910 7244 8528 9785
0939 3035 5047 7417 8585 9851
1100 3121 5092 7504 8706 9949
1271 3160 5213 7664 8836 9972
1283 3348 5265 7675 8841
1471 3443 5275 7762 8842

**VISHNU SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 532179
2nd Prize Rs.7000/- 42122
3rd Prize Rs.3500/-
03320 21346 27678 39727 70199
74343 77807 83297 86518 95974
4th Prize Rs.200/-
0225 0483 0951 1973 4437
5589 5897 6575 7718 8607
5th Prize Rs.100/-
2213 2735 3944 4895 5027
5960 8249 8715 8861 9997
6th Prize Rs.50/-
0101 1937 3621 5571 6635 8453
0367 2097 3841 5719 6697 8470
0600 2304 3861 5735 6981 8659
0629 2329 3927 5822 6996 8701
0662 2331 3939 5824 7055 8896
0745 2452 4014 5856 7056 8955
0988 2750 4436 5887 7061 9018
1316 2842 4499 5913 7114 9127
1360 2874 4613 6053 7123 9371
1375 2879 4775 6136 7533 9466
1398 2917 4868 6184 7642 9533
1434 3039 5140 6201 8062 9566
1513 3151 5288 6243 8113 9868
1572 3254 5348 6255 8163 9926
1768 3316 5352 6270 8215 9946
1794 3580 5485 6344 8284
1800 3594 5548 6362 8434

**SWARNALAXMI SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 468599
2nd Prize Rs.7000/- 81400
3rd Prize Rs.3500/-
13234 24856 35645 46345 57466
68405 68997 79958 81200 92527
4th Prize Rs.200/-
0432 0663 2690 3220 3760
3781 6319 6666 7834 9715
5th Prize Rs.100/-
1168 1300 2114 2187 4447
4602 7542 8453 9884 9976
6th Prize Rs.50/-
0083 1880 3495 5272 6920 8832
0087 1884 3520 5294 6935 8942
0156 1977 3629 5470 7275 9007
0450 2026 3757 5491 7403 9025
0754 2098 3949 5757 7409 9065
0797 2341 4020 5794 7476 9448
0953 2483 4132 5802 7553 9449
1031 2657 4219 5827 7590 9470
1236 2689 4238 5927 7831 9498
1528 2839 4548 5971 7969 9506
1641 2957 4658 5972 7970 9519
1727 3057 4714 6369 8092 9592
1743 3152 4964 6481 8235 9692
1810 3218 5047 6597 8389 9950
1835 3334 5048 6634 8395 9998
1853 3457 5060 6799 8570
1874 3494 5157 6855 8719

**LION SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 523738
2nd Prize Rs.7000/- 91798
3rd Prize Rs.3500/-
12363 23463 34192 34949 45741
56775 67453 78418 78811 89753
4th Prize Rs.200/-
3310 3372 3970 4038 4585
6241 6327 6890 9308 9720
5th Prize Rs.100/-
0151 1062 1526 1773 2398
3651 5808 7964 9038 9637
6th Prize Rs.50/-
0055 1781 3536 5443 6954 8224
0057 1928 3666 5533 7151 8226
0098 2157 3807 5597 7160 8413
0236 2186 3835 5789 7209 8554
0257 2482 3842 5828 7358 8655
0285 2836 4049 5896 7410 8680
0764 2861 4158 5957 7569 9201
1364 2903 4174 6111 7666 9366
1398 3048 4222 6145 7667 9420
1479 3070 4300 6185 7797 9454
1491 3079 4387 6216 7806 9582
1542 3249 4718 6453 7886 9650
1637 3257 4865 6579 7909 9710
1709 3262 4889 6705 8042 9776
1716 3273 5004 6771 8112 9877
1740 3385 5147 6814 8113
1753 3485 5412 6850 8208






ఆదివారం పటేల్ చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళిని అర్పించిన సిఎం ,డిప్యూటీ సిఎం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమైక్యత,సంఘటిత,సర్వస్వాతంత్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ఆయన దేశంలో స్వాతంత్ర రాజ్యాలను పాలించేందుకు ప్రయత్నించి శక్తులన్నింటిని అదుపు చేసి,వాటి దేశంలో విలీనం చేసారన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.ఆయన జాతి ఎన్నటికి మరువలేనిదన్నారు.రోజు భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా మన్ననలు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి. ఈ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్.ఈ సందర్భంగా ఆయన పటేల్ సేవలను కొనియాడారు.

## 'జమిలి' వాయిదా?

>> శీతాకాల సమావేశాలు 20వ తేదీతో ముగుస్తాయి. అంటే వచ్చే శుక్రవారంతో సభ దీర్ఘకాలం పాటు వాయిదాపడనుంది. ఈ క్రమంలో ఈకాలవ్యవధిలోనే బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోంది. అలాంటివేళ ఇలా చివరినిమిషంలో బిల్లు ఆమోదంపై వెనక్కితగ్గడంపై పలు సందేహాలకు తావిస్తోంది. రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్ అజెండాలో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులులేవు. ఈసమావేశాల్లోనే జమిలి బిల్లులు పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. అలాంటి వేళ ఈ బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం సందిగ్ధంలో పడడంపై సర్వత్రా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## సాగునీటి సంఘాలు ఎన్డీయె ఖాతాలోకి

>> కూరుపేట మండల కుడితిపాళెం సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెదేపా వైకాపా నాయకులు గొడవ పడ్డారు. వింజమూరు మండలం కిస్తీపురంలో రెండు పార్టీల నాయకులు వాదోపవాదాలకు దిగడంతో పోలీసులు చెదరగొట్టారు. కొండాపురం మండలం ఇస్కదామెర్లలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో ఎన్నిక వాయిదా పడింది. సైదాపురం మండలంలోని గిద్దలూరు సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా వేశారు. ఏఎస్ పేట మండలం అబ్బీపురంలో జనసేన నాయకులు పోలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం నవగాం నీటి సంఘం ఎన్నికల్లో వివాదం చోటుచేసుకుంది. పనుకువలస ప్రాదేశిక నియోజకవర్గంలో ఎన్నికల సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకుపోయారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గణపవరంలో రెండు వర్గాల తోపులాటతో నీటి సంఘం ఎన్నిక వాయిదా పడింది.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని నీటిసంఘం ఎన్నికల్లో రెండు వర్గాలు గొడవపడటంతో అధికారులు ఎన్నిక నిలిపివేశారు.

# నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

>> సిబ్బందికి తగు సూచనలుచేశారు. హెలిపాడ్ నుంచి ప్రాజెక్ట్ పనుల ప్రాంతాల వరకు సీఎం వెళ్లే అవకాశమున్నచోట్ల వరకు సీఎంకాన్వాయ్ ట్రైల్‌రన్ ను అధికారులు నిర్వహించారు. ప్రాజెక్ట్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు, ఎస్పీలు తెలిపారు. అక్కడే ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూపొందించిన వర్క్ షెడ్యూల్‌ను సీఎం ప్రకటించనున్నారు. పోలవరం ప్రాజెక్ట్, హంద్రినీవతో పాటు ఇరిగేషన్ ప్రాజెక్టులు, వాటర్ పాలసీలపై ఈనెల 3న సీఎం చంద్రబాబు సమీక్షించారు. పోలవరం ప్రాజెక్ట్ పనులపై షెడ్యూల్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి, అక్కడే షెడ్యూల్ విడుదల చేసేలా సన్నాహాలు చేయాలని సీఎం సూచించారని వివరించారు. షెడ్యూల్ ప్రకారం ఒక్క రోజు కూడా తేడా లేకుండా పనులు జరగాలని సీఎం ఆదేశించారని నిమ్మల అన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి తిరిగి పోలవరం పనులను పునఃప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు. ఒక్క క్షణం కూడా వృథా కాకుండా పోలవరం పనులు చేపట్టాలని సీఎం సూచించారని మంత్రి తెలిపారు. జనవరిలో డయాఫ్రమ్ వాల్ పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పోలవరం పునరావాస పనులు కూడా త్వరలోనే చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, భూసేకరణ తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించి, పోలవరం సకాలంలో పూర్తి చేస్తామని తేల్చిచెప్పారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర, రాయలసీమకు తీసుకెళ్తామని మంత్రి నిమ్మల వెల్లడించారు. రాయలసీమ సాగు, తాగు నీరు అందించేందుకు హంద్రీనీవ కాలువ సామర్థం పెంచేలా లైనింగ్, వైండనింగ్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.



విజయవాడ పుస్తక మహోత్సవ నిర్వాణకు మంచి స్థలం కోసం పవన్ కల్యాణ్‌కు వినతిఇ పత్రం అందిస్తున్న బుక్‌పెస్టివల్ నిర్వాహక సంఘ ప్రతినిధులు

# మాతృ భాషపై నవతరంలో ప్రేమాభిమానాలు పెంచాలి

## విజయవాడ పుస్తక మహోత్సవానికి మంచి స్థలం ఇస్తాం: డి.సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృ భాషపట్ల నవతరంలోనూ, చిన్నారుల్లోనూ ప్రేమాభిమానాలు పెంచడంన కీలక కర్తవ్యం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు. రచయితల గొప్పదనాన్ని తెలియచేసేలా తెలుగు సాహితీ యాత్రలు నిర్వహించే దిశగా ప్రణాళికలు రూపొందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు తెలిపారు. శ్రీశ్రీ, గురజాడ, చలం, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, తిలక్, దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి గొప్ప కవులు, రచయితల స్వస్థలాలు, అక్కడ వారి జ్ఞాపకాలను కాపాడటం ద్వారా, వారి సాహిత్య సేవలు తెలిపే స్మారక కేంద్రాలు నిర్మాణం ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ఆదివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కల్యాణ్ గారిని విజయవాడ బుక్ ఫెస్టివల్ కమిటీ ప్రతినిధులు కలిశారు. 35 సంవత్సరాల నుంచి విజయవాడలో దిగ్విజయంగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెబుతూ అందుకు సంబంధించిన వివరాలను తెలిపారు. కొద్ది సంవత్సరాలుగా పుస్తక మహోత్సవ నిర్వహణకు అవసరమైన మైదానం కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ"ఆధ్యాత్మిక పర్యాటకం, సాహస క్రీడలతో కూడిన పర్యాటకం, చారిత్రక స్థలాల పర్యాటకం ఉన్న విధంగానే సాహితీ పర్యాటకం కూడా రావాలి. తెలుగు భాషకు సేవలందించిన కవులు, రచయితలు స్వస్థలాలు, నివసించిన ప్రదేశాలు, వారి జ్ఞాపకాలు ఉన్న ప్రాంతాలను, ప్రముఖ గ్రంథాలయాలను భాషాభిమానులు, విద్యార్థులు సందర్శించేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వేటపాలెం గ్రంథాలయం, రాజమహేంద్రవరం గౌతమి గ్రంథాలయం, కడప సి.పి.బ్రౌన్ గ్రంథాలయం లాంటి ప్రముఖ గ్రంథాలయాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయి. వీటినీ, కవులు, రచయితల నివాసాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేయవచ్చు. ఇది తెలుగు భాష అభివృద్ధితోపాటు, పర్యాటక రంగం విస్తరణకు దోహదపడుతుంది. ఈ అంశంపై భాషా - సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలి. ఈ దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది" అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రతినిధులు టి.మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య గొల్ల నారాయణ రావు, శ్రీమతి సందీపని పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.12.28
ఆరుద్ర రా.1.13
వర్జ్యం : ఉ.10.20-11.51
దు.మ.12.33-1.17, 2) మ.2.46-3.30
శుభసమయం : ఉ.6.30-7.15,
మ.3.30-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఒకరి ప్రమేయం వలన ఎంతో వివాదాస్పదం అవుతుందనుకున్న పని సానుకూల పడుతుంది.

**వృషభం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమీకరణ చేసుకుంటారు.

**మిథునం:** సాంకేతిక కారణాల వలన పనులు నిదానంగా సాగుతాయి. ఆలసత్వం ఏర్పడుతుంది.

**కర్కాటకం :** హాని కలిగించే నిజం కన్నా హాయి గొలిపే అపద్దమే మేలని గ్రహించండి. ధనలాభం.

**సింహం:** గతంలో దూరమైన సన్నిహిత వర్గం తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి.

**కన్య :** కొన్ని బాధ్యతల నుండి ఉద్దేశ్య పూర్వకంగానే తప్పుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** అర్హతలను నిర్దేశించేది ధనమేనని రూఢీ చేసుకుంటారు. వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆహార నియమాలు పాటించడం అన్ని విధాలా శ్రేయస్కరం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** మీరు ఎంతగా శ్రమించిన పనులు నిదానంగా సాగుతాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉపయుక్తం లేని ఖర్చులు చోటు చేసుకుంటాయి. మిత్రబృందాలు అండగా నిలుస్తాయి.

**కుంభం:** అచిరకాలంలోనే బంగారు బాటగా భవిష్యత్తు కనబడుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** కఠినమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు పరచడానికి సమయం కోసం వేచి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

## జగన్ జన్మదినం రోజున సేవా కార్యక్రమాలు: పార్టీ శ్రేణులకు వైఎస్సార్సీ పిలుపు

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం, ఆ రోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. ఎమ్మెల్యేలు, పార్టీ కో–ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుని పార్టీ నేతలు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులను భాగస్వామ్యం చేస్తూ జగన్ పుట్టినరోజు వేడుకలు అన్ని స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్దేశించింది.

## వరికి పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు 31 దాకా గడువు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులను ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 15 ఆఖరు తేదీగా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వరి పంటకు మాత్రం ఈ అవకాశాన్ని ఈ నెలాఖరు వరకు పెంచింది. బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా బీమా ప్రీమియం చెల్లించాలి. రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేరుగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ రైతులు బీమా ప్రీమియం చెల్లించకపోతే, వారికి ప్రభుత్వ బీమా పథకం వర్తించదు. కనుక రైతులంతా బీమా ప్రీమియం చెల్లించి, తమ పంటలకు బీమా చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. రాష్ట్రంలోని 2024-25 సంవత్సరానికి రబీ సీజన్‌కు పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ అధికారులతో సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు రైతులు ప్రీమియం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీంతో అన్ని జిల్లా నుంచి మండలం వరకు వ్యవసాయ అధికారులు రైతులు బీమా చెల్లింపునకు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 15న ఆఖరు తేదీగా నిర్ణయించారు. రేపటితో గడువు ముగియనుండడంతో అన్ని జిల్లాల్లో ఏవోలు, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు రంగంలో దిగి రైతుల చేత బీమా ప్రీమియం కట్టించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయితే వరికి మాత్రం ఈ నెల 31 వరకు ప్రీమియం చెల్లింపులు చేసేందుకు గడువు పెంచారు. బీమా ప్రీమియం పంట పంటకు వేర్వేరుగా ఉంటుంది. రైతుల వాటా కింద వరికి ఎకరాకు రూ. 638, శనగకు ఎకరాకు రూ.486, వేరుశనగకు ఎకరాకు రూ.486, జొన్నకు ఎకరాకు రూ.319, పెసలకు ఎకరాకు రూ.273, మినుములకు ఎకరాకు రూ.288, నువ్వులకు ఎకరాకు రూ.182, సన్‌ఫ్లవర్‌కు ఎకరాకు రూ.304 రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఉల్లి, టమాటతో పాటు ఇతర పంటలకు కూడా బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.



అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పార్థసారథి

## పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ త్యాగఫలమే భాషా ప్రయుక్త రాష్ట్రాలు

### - సమాచార మంత్రి పార్థసారథి
### - పటేల్, శ్రీరాములుకు ఘనంగా నివాళులు

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికవాది, మానవతావాది అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మర్పణ దినోత్సవాన్ని విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధం వేడుకలను నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు హాజరుకాగా, మంత్రి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు వచ్చిందన్నారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించారని గుర్తుచేశారు. అలాగే అంటరానితనం రూపుమాపాలని విశేషంగా కృషి చేశారు. ఆయన బలిదానం చేసిన రోజున వర్ధంతి వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన త్యాగనిరతిని భవిష్యత్ తరాలు సైతం గుర్తించేలా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అరాచక పాలన చేసిందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు చేశారని, దీంతో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఆఖరుకు పోలవరం ను సైతం నాశనం చేశారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలను అమ్ముకోలేని స్థితి గత ప్రభుత్వ పాలనలో ఉందన్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్ కు మణిమకుటంగా సైబరాబాద్ ను నిర్మించారని, అలాగే మన రాష్ట్రంలో కూడా సైబరాబాద్ నిర్మిస్తారాని, మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. స్వార్థ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించకుండా నాశనం చేశారని, గత ప్రభుత్వ పాలన వల్ల భూముల ధరలు పడిపోయాయని మండిపడ్డారు. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో సీఎం చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటు అవుతుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. విజయవాడలోని టీడీపీ ఆఫీసులో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో మంత్రిపార్థసారథి మాట్లాడుతూ వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది. స్వార్థ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం నిర్మించకుండా నాశనం చేశారు. గత ప్రభుత్వ పాలన వల్ల భూములు ధరలు పడిపోయాయి. రైతుల ధాన్యంకిడబ్బులు ఇవ్వకపోతే మేమే అధికారంలోకి వచ్చాక డబ్బులు చెల్లించాం. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటవుతుంది. వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ ఆంధ్రులు ఆరంభశూరులన్న చోటే అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించి మనకు విముక్తి కల్పించారన్నారు. మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు మదరాసీలని పిలిచేవారని, ఆ రాష్ట్రం వాళ్లు మనల్ని హీనంగా చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడటమే కాకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మన జాతిపిత మహాత్మగాంధీ చేత నువ్వు గట్టివాడివయ్యా అని కితాబు పొందారన్నారు. ఆయన ప్రాణత్యాగ ఫలమే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూమత మయిందన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలు, మెమోంటాలతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అతిథుల చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఏవీని ప్రదర్శించారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావ్, శ్రీరాం రాజగోపాల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పెళ్లి శుభలేఖ అందించిన పివి సింధు



**విజయవాడ, డిసెంబరు15, ప్రభాత వార్తప్రతినిధి:** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ పతక విజేత పి.వి.సింధు త్వరలో వైవాహిక జీవితంలో అడుగుపెడుతున్నారు. తన పెళ్ళి శుభలేఖను పీవీ సింధు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్వయంగా అందించారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. సింధు ఆమె తండ్రి ఒకప్పటి జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.వి. రమణతో కలిసి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చారు. ఆమె శుభలేఖ అందించిన పవన్ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అతి చిన్న వయస్సు నుంచి బ్యాడ్మింటన్ కేరియర్‌ను ప్రారంభించి, దేశ ఖ్యాతి విఖ్యాత పివి సింధు తెలుగువారందరికి గర్వకారణమన్నారు. ఆమె వివాహానికిగాని, రిస్పెషన్‌గాని వస్తానని పవన్‌కు చెప్పారు. వివాహం తరువాత కుడా సింధు తన కేరియర్‌ను కొనసాగించి రాష్ట్రానికి దేశానికి వివిధ టోర్నమెంట్‌లో పతకాలు తెవాలని ఆకాంక్షించారు. సింధు మరి కొద్ది సేపట్లో సీఎం చంద్రబాబును కలిసే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ పోరాటఫలితమే ప్రభుత్వ గురుకులాల బాట

### - తిరుమలలో తెలంగాణ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో గురుకులాల్లో అధ్వాన్న పరిస్థితులు ,విద్యార్థుల ఇబ్బందులపై బిఆర్ఎస్ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల బాట పట్టిందని బిఆర్ఎస్ మాజీమంత్రి, ఎంఎల్‌సి సత్యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణాలో గత ప్రభుత్వంలో ,ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అదికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు వేచిచూస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆమె చెప్పారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆయుష్షు కలిగించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు చెప్పారు. టిటిడి ఆలయ అధికారులు మంచి దర్శనం చేయించారని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆమె కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నేతలుఆయన ఆశయాలు కొనసాగిస్తాం, ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకుసాగుతామని నినాదాలు చేసారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి భారతదేశ చరిత్రలో అందరూ గర్వంగా, గౌరవంగా చెప్పుకునే నాయకత్వ లక్షణాలు కల్గిన వ్యక్తిగా, ఈ దేశానికి స్వాతంత్రం కావాలని, నాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. తెలుగు మాట్లాడేవారంతా ఒక ప్రాంతంలో, ఒక రాష్ట్రంలో ఉండాలని నిస్వార్ధంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ముందుకుసాగి, ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప మహానుభావుడు. ఆంధ్రులు ఆరంభ శూరులు కారని నిరూపించిన వారు ఆయన, ప్రొట్టి శ్రీరాములు త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్నాంనిస్వార్ధంగా తెలుగు జాతి కోసం ఆ మహానుభావుడు మరణించారు. సమాజంలో ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళ్ళే ప్రక్రియలో భాగంగా మా నాయకుడు జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకుసాగుతాయి, పొట్టిశ్రీరాములు గారికి మేం ఘనమైన నివాళులర్పిస్తున్నాం.

ఒక మహానాయకుడిగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను కొనసాగిస్తూ మేం ముందుకు సాగుతామని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు రవిచంద్ర, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చల్లా బ్రహ్మేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు. మాజీ సీఎం జగన్“ ఎక్స్ ” వేదిక అమర జీవికి నివాళిని అర్పించారు.

## నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం

### - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేందుకు ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా కూటమి ప్రభుత్వం నిర్ణయించి జరపడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములును త్యాగాలను మననం చేసుకున్న మంత్రి దుర్గేష్ ఘన నివాళి అర్పించారు.. డిసెంబర్ 15వ తేదీని ఆయన గౌరవార్థం ఆత్మార్పణ దినంగా నిర్వహించడం వల్ల ఆయన కృషి, త్యాగం భవిష్యత్ తరాలకు తెలియడమేగాక స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రత్యేకించి తెలుగు జాతి కోసం ఆలోచించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి వివరించారు.. అంతేగాక భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడ య్యారన్నారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసారన్నారు.

## ఎయిమ్స్‌లో మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగంలో శిక్షణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎయిమ్స్ పరిధిలో డియోడయాగ్నోసిస్, అనాటమీ విభాగాలు సంయుక్తంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగిసింది ఇమేజ్‌గైడెడ్ మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్‌లపై కాడెరిక్ వర్క్‌షాప్‌ను నిర్వ హించారు. ఇండియన్ రేడియోలాజికల్, ఇమేజింగ్ అసోసియేషన్ ది మస్క్యులో స్కెలెటల్ సొసైటీ ఆఫ్ ఇండియా సంరక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఎయిమ్స్ వైద్యవర్గాలు వివరించారు.. రెండు రోజుల కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 10 మంది అధ్యాపకులు పాల్గొన్నారు, వీరు అత్యాధునిక ఎంఎస్‌కే జోక్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ జోక్యాలు వివిధ మస్క్యులోస్కెలెటల్ పాథాలజీల చికిత్సకు కీలకం మరియు పెద్ద శస్త్రచికిత్సలకు చాలా తక్కువ చొరబాటు పద్ధతిలో ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. 20 హై-రిజల్యూషన్ అల్ట్రా సౌండ్ మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగం సహాయంతో ఎనిమిది శవాలపై వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఇటువంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చాలా అరుదు మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడానికి యువ రేడియాలజిస్ట్‌లను నైపుణ్యంతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వర్క్‌షాప్ సమయంలో ప్రదర్శించ బడిన ఇమేజ్‌గైడెడ్ జోక్యాలు తరచుగా వీశిదీ ప్రాతిపదికన, తక్కువ నొప్పితో మరియు తక్కువ ఖర్చుతో నిర్వహించబడతాయి, తద్వారా రోగులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుంది.



శిక్షణలో పాల్గొన్న ఆయా విభాగాల వైద్యా విద్య బోధకులు

## తిరుమల సమాచారం

### కొండలరాయునికి వేడుకగా కార్తీకదీపం



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం చివరి ఆదివారం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవానుడు ఆలయంలో,కొండపై నేతితో దీపోత్సవాలు వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా పౌర్ణమి,కృత్తికా నక్షత్రాన వేడుకగా నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగించి గోవింద గోవింద నామస్మరణ చేశారు. తొలిసారిగా బంగారువాకిలిలోని సన్నిధి నుండి లోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగించారు. లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని వేడుకున్నారు. గరుడసేవ కూడా రద్దుచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, విఎస్‌ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

### జై శ్రీరామ్ నినాదంతో ప్రతిధ్వనించిన తిరుమల



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కార్తీకమాసం చివరి ఆదివారం ఉదయం ఏడుకొండలపై జైశ్రీరామ్ నినాదం మారుమ్రోగింది. చివరి ఆదివారం ఉదయం వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామికి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో బేడి ఆంజనేయస్వామిని వేదమంత్రోచ్ఛరణలతో స్తుతిస్తూ అభిషేకించారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి వడపప్పు ప్రసాదం నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

### కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది :మంత్రి సవిత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధికి అడుగులు వేస్తోందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని రాష్ట్ర మంత్రి సవితతెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. ఆదివారం ఉదయం అనుచరులతో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

### వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ చక్రధర్ సరంగ్ సింగ్ ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### దేవుళ్ల దర్శనంతో ప్రత్యేక అనుభూతి :ఎమ్మెల్యే దగ్గుపాటి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అయ్యప్పస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని, దేవుళ్ళ కరుణాకటాక్షాలతో అనంతపురం నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఉండాలని వేడు కున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. తన అను చరులతో కలసి ఆదివారం శ్రీవారిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి ఆశీస్సులు అందుకున్నా : సినీనిర్మాత అశ్వనీదత్



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని సినీనిర్మాత అశ్వనీదత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెళ్లికి వెళుతున్న ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

**అల్లూరు (నెల్లూరు), డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని వుడ్ హౌస్ పేట తెల్లగుంట మార్గమధ్యలో శనివారం అర్ధరాత్రి కొండ బిట్రగుంటకు పెళ్లి బృందంతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది ప్రమాదంలో ఇసుకపల్లి దళితవాడకు చెందిన నూనె దామాక్షమ్మ 40 ట్రాక్టర్ చక్రాల కింద పడి మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలు ట్రాక్టర్లో సుమారు 20 మంది అదే గ్రామానికి చెందినవారు సంఘటన స్థలానికి అల్లూరుఎస్సై కిషోర్ బాబు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మాస్టరం నిమిత్తం కావలి ఏరియా ఆసుపత్రికి తరలిచ్చినారు.

16-12Pg6exHMNWJQE.qxd:16-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# బిసి హాస్టళ్లలో సిసి కెమెరాలు: మంత్రి సవిత



## - విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య

**తిరుపతి,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఉన్న అన్ని బిసి హాస్టళ్ళలో విద్యార్థినుల రక్షణకోసం ,వారిపై నిరంతరం పర్యవేక్షణకు సిసికెమెరాలు ఏర్పాటుదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నామని రాష్ట్ర బిసిసంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. బిసి హాస్టళ్ళలో విద్యార్థులకు భద్రతతోకూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి గురుకుల పాఠశాలల్లో, హాస్టళ్ళలో సిసికెమెరాలు ఏర్పాటుచేయను న్నామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని బిసి గురుకులహాస్టల్‌ను అధికారులతో కలసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్‌లో ప్రతి గదిని, బాత్‌రూమ్‌లను, వంటగదిని .మరుగుదోడ్లను పరిశీలించానన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమప్రభుత్వం 39కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రాష్ట్రచరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా బిసిల అభ్యున్నతికి అత్యధిక నిధలు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళ మరమ్మతులకు 25కోట్లు రూపాయలు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళకు నిరంతరం విద్యుత్ సరఫరా వుండేలా ఇన్వర్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. హాస్టళ్ళలో పరిశుభ్రమైన వాతావరణం ,నాణ్యమైన ఆహారం, విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను బిసి హాస్టళ్ళకు పంపుతున్నారో ఆదే నమ్మకాన్ని ప్రభుత్వం కాపాడుతుందన్నారు.

# సిఎం చంద్రబాబుకు పెళ్లి శుభలేఖను అందించిన క్రీడాకారిణి పివి సింధు



**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో పెళ్ళిపీటలు ఎక్కుతున్న ప్రఖ్యాత బాడ్మింటన్ క్రీడాకారిణి,ఏపీ ప్రభుత్వ డిప్యూటీ కలెక్టర్ పీవీ సింధు సీఎం చంద్రబాబును కలుసుకుని తన పెళ్ళి శుభలేఖను అందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కలిశారు. తన వివాహానికి రావాలని సీఎం చంద్రబాబు గారికి ఆహ్వాన పత్రిక అందించారు. పెళ్ళికి వస్తానని పీవీ సింధుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.క్రీడా రంగంలో భవిష్యత్తులోను మంచి సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు ఆమెకు భరోసా ఇచ్చారు.వివాహం సందర్భంగా శుభాశీస్సులు అందజేసారు.

# రాయలసీమ ఉద్యమ వికాసంలో కవులపాత్ర కీలకం

## రాయలసీమ మహాకవిసమ్మేళనంలో సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాత వార్త బ్యూరో)** రాయలసీమ ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవులు, కళాకారులు క్రియాశీలకమై ఉద్యమ వికాసంలో కీలక పాత్ర పోషించాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కలకాశాలలో జరిగిన రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిథి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి.. పేర్కొన్నారు.రాయలసీమ రత్నాలు పేరున నూటానలభై మంది వివిధ రంగాల రాయలసీమ ప్రముఖులపై సాగిన కవిసమ్మేళనంలో ఇందులో రాష్ట్రవ్యాప్తంగా కవులు పాల్గొని రాయలసీమ ప్రముఖులపై కవితాగానం చేసారు.ప్రారంభ సమావేశంలో అతిథిలుగా విచ్చేసిన జలసాధన సమితి అధ్యక్షుడు రామకుమార్ మాట్లాడుతూ అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలలో కీలమైన హంద్రీనీవా కాలువల నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత బండి నారాయణ స్వామి మాట్లాడుతూ సమైఖ్యాధ్ర మత్తులో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని సీమ సాహిత్యరంగంలో మరింత చలనం రావాలని కోరారు. ప్రముఖ రచయిత శాంతి నారాయణ మాట్లాడుతూ సీమ జీవితంలోని సంక్లిష్టతలను కవులు రచయితలు మరింత పదునుగా రికార్డు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక అరుణ్, రత్నం, మానవత అమరనాథరెడ్డి, లోచర్ల విజయభాస్కరరెడ్డి , ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. మల్లెల నరసింహా మూర్తి గారి మాకు నదికావాలి పుస్తకాన్ని, కడప రామాంజినేయులు గారి సద్దకంకి పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకార్ధంకంగా జరిగిన ఈ కవిసమ్మేళనంలో భాగంగా రాయలసీమ జీవితం




ఉట్టి పడేలా చిత్రకళా ప్రదర్శన కూడా కొనసాగింది. కవిసమ్మేళనంలో ఏలూరు యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, కల్లూరు ఆనందరావు, దామోదరరెడ్డి, నబీరసూల్ తదితర సీనియర్ కవులు పాల్గొన్నారు. కవులందరినీ ఘనంగా సత్కారం చేసారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కార్యక్రమం సమన్వయం చేసారు. వేదిక సభ్యులు రవికుమార్, నిర్మల, లోకన్న, నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 15, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఒ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా



ప్రత్యేక రథంపై ఆశీనులై నగర వీధుల్లో భక్తులననుగ్రహిస్తూ ఆలయానికి చేరుకున్న స్వామి అమ్మవార్లు



జయప్రద, శ్యామలా దేవిలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఒ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు. - లోకరక్షణార్ధం సూర్యోపాసన: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. -దుర్గమ్మసేవలో విఐపిలు: దుర్గమ్మవారిని ఆదివారం ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, మాజీ రాజ్యసభ్య ఎంపి జయప్రద, మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ఆదివారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. - ఆద్యంతం రసభరితంగా భక్తిసంగీతం: దుర్గమ్మ ఆలయంలో ఆదివారం విజయవాడకు చెందిన ఆరాధ్య అకావమి ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కు చెందిన యేలేశ్వరపు ఉషా మాధురి నేతృత్వంలో గజాననయుతం, లింగాష్టకం, వరలీలగానలోల, అన్నపూర్ణాదేవి, గరుడగమన, చక్కనితల్లికి, నగుమోము గలవాని, అయిగిరి నందిని, కలిగే నీదే కైవల్యము, శివశివమహాదేవ అంటూ ఆద్యంతం రసభరితంగా కీర్తనలను ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు.

# మాదిగ దాసుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

## జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు



జాతీయ ఎస్సీ, ఎస్టి కమీషన్ చైర్మన్ కిషోర్ మక్వినాను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులంగా వున్న మాదిగ దాసుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు జాతీయసంక్షేమ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రాం ఐక్యతా భవన్లో కలిసి ఈ మేరకు వినతిని అందించారు. కిషోర్ మక్వనాని కి దుశ్శాలువా, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. మాదిగదాసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళగిరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తహసీల్దార్ స్థాయిలో తమకు కులధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. తన దృష్టికి తెచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అమలు చేయడానికి కృషి చేస్తానని మక్వనాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు తాళ్ళూరి విష్ణువి, సహాయకార్యదర్శి టి హనుమంతరావు, సభ్యులు ఎం రమణ, టి అంకినీడు ప్రసాద్, టి ప్రవీణ్, ఎం పవన్‌కుమార్ దాసు, బి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పూజలకు కదలి వచ్చిన భక్త జనం



శివయ్య దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. పౌర్ణమి ఆదివారం రావటంతో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమిలు ఆదివారం వస్తే భక్తులు తండోపతండాలుగా కదలి రావటం ఆనవాయితి. ఆదివారం పౌర్ణమి రావటంతో కిట కిట లాడింది. ఇక దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు ఇఒ డి.బాపిరెడ్డి సారథ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేసారు. ఆలయంలో వచ్చిన భక్తుల వాహనాలతో పరిసరాలు కళ కళ లాడాయి. భక్తులు ఇబ్బంది పడకుండా నిత్యాన్న ప్రసాదంలో భోజన వసతి కల్పిం చారు. ఎటు చూసినా వాహనాలే శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు తండోవతండాలుగా కదలి వచ్చారు.దాంతో ఆలయం కిట కిట లాడింది.ఇక వారు వచ్చిన వాహనాలు సన్నిధివీధిలో బారులు తీరాయి. మాస్టర్‌ప్లాన్ కోసం సేకరించిన స్థలం అంతా పార్కింగ్‌కు సరిపోయింది.రాజగోపురం పక్కన దిగువ సన్నిధివీధిలోనూ,సన్నిధివీధిలో దేవస్థానం పార్కింగ్‌లో విచ్చల విడిగా వ్యాపారం జరిగింది.ఇక్కడ నుంచి దళారుల సంస్థానం ప్రారంభం అవుతుంది. అంచనాలకు మించి అభిషేకాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుడు అబిషేక ప్రియుడంటారు. ఆదివారం అంచనాలకు మించి భక్తులు రావటంతో వారి సంతృప్తి కోసం అభిషేకం టిక్కెట్లు విచ్చల విడిగా జారి చేస్తున్నారు. రాహుకేతుదదోష నివారణ పూజలు సుమారు 5వేలకు చేరింది, దేవస్థానం అయితే వచ్చిన భక్తులను అసంతృపికి గురి కాకుండా దర్శనాలు,అభిషేకాల్లో అవకాశం కల్పించారు. ఆదివారం పూజలు,అభిషేకాలు: దర్శన టిక్కెట్లు వివరాలు ఇలా ఉన్నాయి. రూ.200లుచెల్లించి ప్రవేశించిన వారు 3575మంది కాగా రూ.200ల టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3015 మంది ఇక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి వివరాలను దేవస్థానం విడుదల చేసింది. రూ.500లు చెల్లించిన వారు 2617, రూ.750ల టిక్కెట్లు ద్వారా 1093 రూ.1500 టిక్కెట్లు ద్వారా 364, రూ.2500ల టిక్కెట్లు ద్వారా 262,రూ.5వేల టిక్కెట్లు 81 మంది పూజలు జరిపించుకున్నారు. రుద్రాభిషేకాలు 95,మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం 50 గోపూజలు 39 జరిగాయి. తలనీలాలు సమర్పించుకున్న వారు 38 మంది ఇక ప్రసాదాల అమ్మకాలు 23వేలు అమ్మకాలు జరిగినట్లు వివరించారు.

# డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ : సిపి రాజశేఖరబాబు

## - స్వర్ణాంధ్ర 2047 సాకారమయ్యేలా సహకరిద్దామన్న ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ క్రైం,డిసెంబరు 15,ప్రభాతవార్త** డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్‌ను నిర్వహించవచ్చని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సిపి రాజశేఖరబాబు అధ్వర్యంలో కమీషనరేట్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు డ్రోన్‌లను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఎన్టీఆర్ జిల్లా పోలీసు ఒక మైలురాయిగా నిలబడబోయే క్లౌడ్ పెట్రోలింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌తో విజయవాడ నగర పోలీసు కమీషనరేట్ ముందుకు రావడం జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం సిఎం 2047 విజన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభిం చారని, డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా ఏది అంటే ఆంధ్రప్రదేశ్ అని చెప్పాలని, అన్నీ సర్వీసులలో డ్రోన్ వినియోగం పెరగాలని, పోలీసింగ్‌లో డ్రోన్ వినియోగం పెరగాలని పేర్కొన్నారన్నారు. ముఖ్యంగా పోలీసింగ్‌లో లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలెన్స్,క్రైం సీన్ సర్వేలన్స్, అల్లర్లు చేసేవారిని చెదరగొట్టడానికి డ్రన్ టియర్ గ్యాస్ ఉపయోగించవచ్చన్నారు. వనరబుల్ ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రదేశాల మ్యాపింగ్‌లను డ్రోన్‌కు అనుసంధానం చేయడం ద్వారా అవే ట్రాక్ చేసుకుంటూ ఆయా ప్రదేశాలకు తిరిగి అక్కడి సమాచారాన్ని ఇక్కడ కమాండ్ కంట్రోల్ నుండి చూడచ్చన్నారు. పోలీసులు కనిపించక పోయినా పోలీసింగ్ కనిపించాలని, దీని ద్వారా తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ నిర్వహిచవచ్చన్నారు.ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) 10 డ్రోన్‌లను పోలీస్ శాఖకు ఇవ్వడం,మరి కొంత మంది దాతలు మరో 15 డ్రోన్‌లను ఇచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 500 మంది మహిళా



సచివాలయ పోలీసులకు అందరికి డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని,ఈ క్రమంలో ఇప్పటికే 100 మందికి మహిళా పోలీసులకు డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ కమీషనర్ మేము కలిసి నగరంలో ట్రాఫిక్ ఎందుకు ఇంత పెరుగుతుందని ప్రి జొక్షన్‌లో అస్త్రం అనే ఏఐ అనే ఆర్టిఫిషియల్ టూల్‌ను ఉపయోగించి ట్రాఫిక్‌ను నియంత్రించడం ద్వారా అక్టోబరు నెలలో 119గా వచ్చిన కంజెక్షన్‌ను ఈ టూల్ 72కు తీసుకురాగలిగామన్నారు.

# పర్యావరణ మైనింగ్, సోలార్ అమలులో సింగరేణికి ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పర్యావరణహిత సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. దేశంలోనే అత్యుత్తమ కంపెనీగా ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్ కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు.

పర్యావరణ హిత మైనింగ్ కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్‌ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండా సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయవంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థను ఈ రంగాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ శ్రీ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. అలాగే ఒడిశాలో నైనీ బొగ్గు గనికి అనుబంధంగా పర్యావరణహితంగా 1600 మెగావాట్ల అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ చేపట్టే ప్రతిపాదన, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ తదితర చర్యలతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆరు కోట్ల కు పైగా మొక్కలు నాటడమే కాక వాటిని వనాలుగా పెంచుతోందన్నారు. అలాగే పర్యావరణహిత మైనింగ్ పద్ధతులైన సర్ఫేస్ మైనర్, కంటిన్యూయస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్ అండ్ కన్వేర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను బొగ్గు ఉత్పత్తిలో వినియోగిస్తూ ఆదర్శ కంపెనీగా నిలుస్తోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 245 మెగావాట్ల సామర్థం గల సోలార్ ప్లాంట్లను పలు ఏరియాలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోందని, తద్వారా తన థర్మల్ విద్యుత్ వినియోగాన్ని సగానికి పైగా తగ్గించుకొని పర్యావరణకు దోహదపడుతోందని కొనియాడారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోన్న బిజెపి

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 15, ప్రభాతవార్త:** భారతీయులు విశ్వమానవులని, వారిని ఒక్కటిగా ఉంచగలిగింది మన రాజ్యాంగమేనని దానిని కాపాడుకోవడం భారతీయుల తక్షణ కర్తవ్యం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)

సీనియర్ నాయకుడు అక్షయ కుమార్ దత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాఘవులు ప్రధాన వక్తగా పాల్గొని స్మారకోపన్యాసం చేశారు. టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాఘవులు మాట్లాడుతూ అక్షయకుమార్ దత్ విశ్వ మానవుడని కొనియాడారు.



# మంచు ఫ్యామిలీలో మళ్లీ వివాదం

## జనరేటర్‌లో పంచదార పోయించి, విద్యుత్ సరఫరా నిలిపివేశారని మనోజ్ ఆరోపణ

**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు కుటుంబంలో వివాదాల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. గత కొన్ని రోజులుగా రచ్చకెక్కిన వీరి కుటుంబ గొడవల వ్యవహారాలు ఇంకా సద్దుమణిగినట్లు లేదు. తాజాగా మంచు ఫ్యామిలీలో మరో చిచ్చు రేగింది. జల్‌పల్లిలోని తమ ఫాం హౌస్‌లో డీజిల్ జనరేటర్‌లో చక్కెర పోసి ప్రమాదం సంభవించే పరిస్థితి తీసుకొచ్చారని మోహన్‌బాబు రెండవ కుమారుడైన మంచు మోహన్‌బాబు ఆదివారం సాయంత్రం విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ సంచలనమైంది. ఈ విషయమై సంబంధింత పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించడం మంచు కుటుంబంలో మళ్ళీ కాకరేపింది. శనివారం రోజు తన తల్లి నిర్మలా దేవి పుట్టిన రోజు సందర్భంగా తాను ఏర్పాట్లు చేశాననీ అదే రోజు తాను సినిమా షూటింగ్ నిమిత్తం బయటకు వెళ్తే తన సతీమణి కుమారుడి స్కూల్ ఈవెంట్‌కు హాజరయ్యారని మనోజ్ వెల్లడించారు. అయితే తన తల్లికి బర్త్ డే కేకు ఇచ్చే నెపంతో ఫాంహౌస్‌లోకి తన అనుచరులు, కొంత మంది బౌన్సర్లతో మంచు విష్ణు వచ్చి అక్కడ ఉన్న డీజిల్ జనరేటర్లలో పంచదార పోయించాడని ఆరోపించారు. అంతే కాకుండా అక్కడి నుండి విష్ణు వెళ్లే క్రమంలో తన వ్యాయామ కోచ్‌ను బెదిరించడమే కాకుండా ఇంటి వద్ద పని చేసే వారిని పంపించేశాడని తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి డీజిల్ జనరేటర్‌లో సమస్య ఏర్పడి అంతరాయం కలగడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యామని మనోజ్ పేర్కొన్నారు. జనరేటర్ నుండి విద్యుత్ సరఫరాలో తీవ్ర హెచ్చు తగ్గులు కలిగి ఇబ్బందులు కలగడంతో తన తల్లి, భార్య, తొమ్మిది నెల పాప, బంధువులు అంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని మనోజ్ తెలిపారు. జనరేటర్ సమీపంలోనే వాహనాలు, గ్యాస్ సిలిండర్లు ఉండడంతో వల్ల అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హైరానా పడ్డామని ఆయన పేర్కొన్నారు. తమను అంతం చేయడానికి కుట్రే చేశారని మనోజ్ సంచనల ఆరోపణలు చేశారు. తన సోదరుడు విష్ణు, ఆయన అనుచరులు కలిసి ఈ పన్నాగం పన్నారని ఆయన ఆరోపిం చారు. ఈ విషయమై తాను సాయం త్రం పహాడీషరీఫ్ పిఎస్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులను కోరనున్నట్లు తెలిపారు.

**వారం నుండి రోజుకో వివాదం..**

దాదాపు వారం రోజుల నుండి మంచు కుటుంబంలో రోజుకో వివాదం తలెత్తడం గమనార్హం. ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం తనపై దాడి జరిగిందనీ.. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని మరుసటి రోజు సోమవారం సాయంత్రం పహాడీషరీఫ్ ఠానాకి వచ్చి మెడికో లీగల్ రిపోర్ట్‌తో సహా మోహన్‌బాబు రెండవ కుమారుడు మంచు మనోజ్ లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటి నుండి సదరు మంచు కుటుంబంలో వివాదాలు పూటకో మలుపు తిరుగుతున్నాయి. అదే రోజు సాయంత్రం మోహన్‌బాబు రాచకొండ పోలీస్ కమీషనర్‌కు లేఖ ద్వారా తనకు తన కుమారుడు మనోజ్ అతని భార్య మౌనిక, వారి మనుషుల నుండి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయడం సంచలనమైంది. ఆ తర్వాత మోహన్‌బాబు మొదటి కుమారుడు మంచు విష్ణు దుబాయి నుండి రావడం.. ఫాం హౌస్‌లో విష్ణు, మనోజ్‌లకు చెందిన బౌన్సర్ల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం చెలరేగడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఆ తర్వాత మోహన్‌బాబు తన ఫాంహౌస్‌లో అగ్రహోదగ్రుడై కవరేజీకి వచ్చిన విలేకరి మైక్ లాక్కొని దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశంమైంది. దీంతో మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. అయితే జరిగిన సంఘటనపై చింతి స్తూ మోహన్‌బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేసిన కొన్ని గంటలకే మంచు కుటుంబంలో మరో వివాదం తలెత్తడం కొస మెరుపు. హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి కిందకు వచ్చే జల్‌పల్లి ప్రాంతంలో నున్న మంచు ఫాంహౌస్ కేంద్రంగా వారి కుటుంబంలో కొన్ని రోజులుగా గొడవలు, ఘర్షణలు తరచూ జరుగు తుండడం పోలీసులకు, మీడియాకు తలనొప్పి వ్యవహా రంగా మారుతోంది. వీరి సమస్యలకు ఎప్పుడు ముగింపు పలుకుతుందోననే చర్చ సర్వత్రా జరుగుతున్నది.

16-12Pg5.qxd:16-12Pg5.qxd 1/1/02 5:48 AM Page 1



# 'మహా' కొలువులో 39 మంది

## మంత్రివర్గ విస్తరణ జరిపిన సిఎం ఫడ్నవిస్
## నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో ఘనంగా ప్రమాణస్వీకారం



**నాగ్‌పూర్, డిసెంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మహారాష్ట్రలోని దేవేంద్ర ఫడ్నవిస్ మహాయుతి ప్రభుత్వం మొత్తం 39 మంది మంత్రులతో కేబినెట్ కూర్పు పూర్తిచేసింది. ఆదివారం నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేకకార్యక్రమంలో వీరందరిచేత గవర్నర్ రాధాకృష్ణన్ ప్రమాణంచేయించారు. కేబినెట్‌లోకి మంత్రులను తీసుకోవడం పూర్తి అయినా వారికి కేటాయించే శాఖలే ఇపుడు కీలకం అవుతున్నాయి. హోంశాఖ తనకే ఉండాలని, రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖలను కూడా కోరిన షిండేకు ఏఏశాఖలు కట్టబడెతారన్నదే ఇపుడు ఉత్కంఠగా మారింది. బిజెపిలో కీలకంగాపనిచేసిన బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజాముండే, నితీష్‌రాణేలు ప్రమాణంచేసారు.

శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్; ఉదయ్ సామంత్; ఎన్సీపి అజితపవార్‌వైపు నుంచి ధనంజయ్‌ముండే బాబాసాహెబ్ పాటిల్‌లు ప్రమాణంచేసారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తోపాటు డిప్యూటీలు అజిత్ పవార్, ఏక్‌నాథ్‌షిండే తదితరులు పాల్గొన్నారు. పలువురు కొత్త ఎమ్మెల్యేలకుసైతం కేబినెట్‌లో చోటు కల్పించగా గత కేబినెట్‌లో పనిచేసిన కొందరికి ఈ సారి స్థానభ్రంశం తప్పలేదు. బిజెపినుంచి కేబినెట్‌మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ వికే పాటిల్, చంద్రకాంత్‌పాటిల్, గిరిష్ మహాజన్, గణేశ్‌నాయక్, మంగళ్‌ప్రభాత్ లోథా, జయకుమార్ రావల్, పంకజాముండే, అతుల్ సావే,అశోక్ ఉయికే, ఆశిష్ షేలార్, శివేంద్ర రాజే భోసాలే, జయకుమార్ గోరే, సంజయ్ సావ్‌కరే, నితీష్ రాణె, ఆకాశ్ ఫండ కర్‌లు కేబినెట్‌మంత్రులుగాను, సహాయ మంత్రులుగా మధురి మీసాల్, పంకజ్ భోయార్, మెఘ్నా బోర్డికర్‌లు ప్రమాణంచేసారు. శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్, దాదా భూసే, సంజయ్‌రాథోడ్; ఉదయ్ సామంత్, శంభురాజ్ దేశాయి, సంజయ్ సిర్సత్, ప్రతాప్ సర్నాయక్, భరత్‌సేథ్ గోగావాలే, ప్రకాష్ అబిత్కర్; ఆశిష్ జైస్వాల్, యోగేశ్ కదమ్‌లు మంత్రులుగా ప్రమాణం చేసారు.

ఇక ఎన్సీపీ అజిత్‌పవార్‌వైపునుంచి హసన్ ముష్రీఫ్, ధనుంజయ్‌ముండే, దత్తామామా భర్నే, అదితి తత్కారే, మానిక్‌రావు కోకటే, నరహరి జిర్వాల్,మక్రంద్ అభా పాటిల్; బాబాసాహెబ్ పాటిల్; ఇంద్రనీల్ నాయక్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు.



ఆదివారం మంత్రులుగా ప్రమాణం చేస్తున్న బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజా ముండే



# అసెంబ్లీకి ఆప్ తుది జాబితా విడుదల

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల తుది జాబితా విడుదలయింది. వచ్చే ఏడాది ఆరంభంలో మొత్తం70 స్థానాలు కలిగిన ఢిల్లీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఆప్ మూడు జాబితాలను ప్రకటించగా తాజాగా 38 మంది అభ్యర్థులతో దుఇజాబితాను విడుదల చేసింది. ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తుంటే సిఎం అతిశీ మరోసారి కాల్కాజీ సీటునుంచి బరిలో నిలుస్తున్నారు. అలాగే గ్రేటర్ కైలాశ్ సీటునుంచి సత్యేంద్రకుమార్ జైన్‌ను బరిలో దించింది. ఈ ఎన్నికల్లో 20 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు నిరాకరించింది. కస్తూర్బానగర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మదన్ లాల్ స్థానంలో రమేష్ పెహల్వాన్‌ను పోటీకి దించింది. బిజెపిని వీడిన రమేశ్‌పెహల్వాన్‌తన సతీమణి కుసుమ్‌లతతో కలిసి ఆదివారం ఉదయమే ఆప్‌లోచేరారు. మరోవైపు న్యూఢిల్లీ సీటులో కాంగ్రెస్‌నుంచి దివంగత సిఎం షీలా దీక్షిత్‌తనయుడు సందీప్ దీక్షిత్ బరిలోఉంటే కేజ్రీవాల్‌కు గట్టిపోటీ ఉండే అవకాశం ఉంది.

ఆప్ పూర్తి ఆత్మవిశ్వాసంతో 70 స్థానాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టినట్లు మాజీ సీఎం కేజ్రీవాల్ ఎక్స్‌వేదికగా ప్రకటించారు. బిజెపి అదృశ్యం అయింది. ఆ పార్టీకి సీఎం అభ్యర్థి లేరు. ఒక టీమ్‌లేదు. ప్రణాళిక లేదు.

ఢిల్లీపై ఒక విజన్ లేదు. వాళ్లనినాదం ఒక్కటే కేజ్రీవాల్‌ను తొలగిం చాలన్నదే వాళ్లకు ఉన్న ఏకైక మిషన్ అనివిమ ర్శించారు. ఆప్‌కు ఢిల్లీ అభివృద్ధి పట్ల ఒక స్పష్టమైన విజన్ ఉందని, దాన్ని అమలుచేసేం దుకు విద్యావంతులతో కూడిన టీమ్ ఉందన్నారు. గడచిన పదేళ్లలో చేసిన పనులుఅనేకం ఉన్నాయని, ఎవరు పని చేసారో వాళ్లకే ఢిల్లీ ప్రజలు ఓటేస్తారుకానీ దూషించేవారికి కాదన్నారు.

## మందుపాతర పేలి కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**కాంకేర్, డిసెంబరు 15:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఛత్తీస్‌గఢ్‌పర్యటన సందర్భంగా భద్రతా సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈసమయంలో ఓచోట మావోయిస్టులు అమర్చిన ఐఇడిని గుర్తించారు. ఆపేలుడుపాతరను నిర్వీర్యంచేసే సమయంలో ఒక్కసారిగా పేలడంతో భద్రతా సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయి. ఆతడిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం భద్రతా సిబ్బంది ఆప్రాంతంలో విస్తృత సోదాలు నిర్వహించారు. పేలుడు పదార్థాలతో తిరుగుతున్న తొమ్మిది మంది మావోయిస్టులను అరెస్టుచేసారు. అమిత్‌షా పర్యటనవేళ ఈఘటన చోటుచేసుకోవడంతో హై అలర్ట్ ప్రకటించారు. ఘటనా స్థలంలో భద్రతా దళాలను భారీగా మొహరించినట్లు కాంకేర్‌జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండురోజుల పర్యటనకోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం రాయ్‌పూర్‌చేరుకున్నారు. రాయ్‌పూర్, బస్తర్ జిల్లాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

# నా పతనానికి కారణం 'గాంధీ కుటుంబమే'

## కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి 'గాంధీ కుటుంబం' ఎంత కారణమో అదేవిధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని అన్నారు. ఆ పార్టీ చిన్న నేతలకు సరైన గుర్తింపు ఉండేది కాదని పేర్కొన్నారు. ఎన్నో యేళ్లు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. అగ్రనేత సోనియాగాంధీని కలుద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా అవకాశం లభించలేదన్నారు. తర్వాత రాహుల్‌గాంధీతో ఒకసారి, ప్రియాంక గాంధీ రెండుసార్లు మాట్లాడ నట్లు తెలిపారు. ప్రయాంకది దయాహృదయం అని.. అప్పుడప్పుడూ తనకు ఫోన్‌చేసి. బాగోగులు తెలుసుకుంటూ ఉంటారని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో 2012లో తలెత్తిన ద్వంద్వ సంక్షోభాల వల్ల పార్టీకి కొంతమేర ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. సోనియాగాంధీ అనారోగ్యం, అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు బైపాస్ సర్జరీ జరగడం వల్ల వారు పార్టీకి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. అయితే ఆ సమయంలో సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ పార్టీని ఒంటి చేత్తో నడిపించారని గుర్తు చేసుకున్నారు. రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మాహెప్తుల్లా కాంగ్రెస్‌పై ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే. తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాక సోనియాగాంధీకి ఫోన్‌చేస్తే గంటపాటు లైన్‌లో ఉంచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని.. దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని, అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. ఈ క్రమంలో సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# ట్రూత్‌సోషల్‌మీడియా సిఇఒకు ట్రంప్ కేబినెట్‌లో చోటు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రభుత్వ కార్యవర్గం తుదిరూపం ఇస్తున్నారు. ఈ క్రమంలో తన సన్నిహితులు బంధువర్గానికి కీలకస్థానాలు ఇచ్చారు. తాజాగా ట్రూత్ సోషల్ సిఇఒ డెవిన్ నేనెస్‌కు ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్ సలహా బోర్డు ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ట్రూత్‌సోషల్ సిఇఒ డెవిన్‌ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్‌సలహాబోర్డు ఛైర్మన్‌గా నియమిస్తున్నా. ఇందులో ఫెడరల్ ప్రభుత్వ విశిష్ట పౌరులుంటారు. హౌస్ ఇంటెలిజెన్స్‌కమిటీ ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఆయనకు ఉంది. రష్యాకు సంబంధించిన భూటకపు సమాచారాన్ని బహిర్గతం చేయడంలో కీలకపాత్ర పోషించారని ట్రంప్ అన్నారు. మరోవైపుట్రంప్ చిరకాల స్నేహితులు బిల్‌వైట్‌ను బెల్జియంలో అమెరికా రాయబారిగాను, ట్రాయ్ ఎడ్గర్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంలాండ్ సెక్యూరిటీ డిప్యూటీ సెక్రటరీగాను నియమిం చారు. డెవిన్ కొంతకాలం కాలిఫోర్నియానుంచి ప్రతినిధుల సభకు ప్రాతినిధ్యం వహించారు. 2015-2019 వరకూ హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీకి ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఉంది. 2019నుంచి ట్రూత్ సోషల్‌కు నాయకత్వం వహిం చేందుకు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు.

## మతం పేరిట ముస్లింలకు ఎన్డీయే అన్యాయం

### పార్లమెంటులో హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కేంద్ర ప్రభుత్వం రోజుకో చట్టంచేస్తూ మైనార్టీల హక్కులను హరించి వేస్తోందని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ఆవేదన వ్యక్తంచేసారు. మత మార్పిడికి అనుమతి తప్పనిసరి అంటోంద న్నారు. ఈ రోజు అంబేద్కర్ బతికి ఉంటే మతం మారడానికి ప్రభుత్వ సమ్మతి తీసు కోవాలని ఆయనకూ షరతుపెట్టేవారేమోనని అన్నా రు. 75 ఏళ్ల రాజ్యాంగ మహిమాన్విత ప్రస్థానం అనే అంశంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మైనార్టీలకు అధికారం పంచడానికి ఎవరూ ఇష్టపడటంలేదని, 75 ఏళ్లక్రితం అంబేద్కర్ ఛెప్పిన ఇప్పటికీ అక్షర సత్యమని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సరిహద్దులను మెజార్టీ వర్గం గెలిచేలా ఎన్నికల్లో పోటీచేసేందుకు ముస్లింలు ఇబ్బందిపడేలా నిర్ణయించారు. ఈ క్రమంలోనే 2007లో సచార్ కమిటీ ఇక మీదట జరిగే నియోజక వర్గాల పునర్విభజనను అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని సూచించింది.

జనగణన తర్వాతచేపట్టే పునిర్విభజనలోనైనా సచార్ కమిషన్ నివేదికను దృష్టిలో ఉంచుకుం టారా? లేదా అన్నది తెలియడంలేదన్నారు. సామాజిక అన్యాయం పేరిట 15,16 అధికరణాల కింద రిజర్వేషన్లు కల్పించినా దశాబ్దాలుగా ముస్లింలకు మాత్రం మతంపేరు చెప్పి అన్యాయం చేస్తున్నారని, ఒకవైపు వక్ఫ్‌ని మరోవైపు ఉర్దూను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి సంస్కృతి ఉన్న జాతీయ వాదం పేరుతో హిందూత్వజాతీయ వాదాన్ని రుద్దేస్తోందని ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేసారు.

# నా మనవడిని ఎక్కడ దాచారు?

## అతుల్ తండ్రి ఆందోళన



**బెంగళూరు, డిసెంబరు 15:** భార్య వేధింపులు తాళలేక టెక్కీ ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఆయన భార్య నిఖితా సింఘానియా, ఆమె కుటుంబసభ్యులను బెంగళూరు పోలీసులు అరెస్టు చేసారు. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన మనవడు ఎక్కడంటూ అతుల్ తండ్రి పవన్‌కుమార్‌మోడీ కోడలు నిఖితను ప్రశ్నించారు. తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన నిఖిత ఆమె కుటుంబసభ్యులను అరెస్టు చేసినందుకు పోలీసులు పవన్ ధన్యవాదాలు తెలిపారు. 2020లో అతుల్‌కు కుమారుడు జన్మించాడని, ఆ తర్వాత నిఖితా నా కుమారుడు విడిపోయారని, నాటినుంచి నా మనవడిని చూడలేదని కేవలం విడియో కాల్స్‌లో మాత్రమే చూసామని, ఇపుడు ఆ చిన్నారని ఎక్కడ ఉంచిందో తెలియదని అన్నారు. వాడు అసలు బతికే ఉన్నాడో లేదో మా కుటుంబసభ్యులందరికీ ఆందోళనగా ఉం దని, దయచేసి ఆతడిని మాకు అప్పగించాలని, నా దగ్గర ఉంటేనే వాడు క్షేమంగా ఉంటాడని అతుల్ తండ్రి వాపోయాడు. భార్య సతాయిం పులు తట్టుకోలేకనే అతుల్ సుభాష్ బెంగ ళూరులో ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి ముందు ఆయన ఏకంగా 40పేజీల లేఖ రాసాడని పోలీస్ అధికారులు వెల్లడించారు. యుపికి చెందిన ఆయన ఒక కంపెనీలో ఐటి డైరెక్టర్‌గా పనిచేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఔట్‌లో ఉండేవారు. భార్య కారణంగా తాను అనుభవించిన మానసిక క్షోభను వివరిస్తూ రాసిన లేఖను ఇ మెయిల్ ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు తన కార్యాలయం అధికారులు సిబ్బంది కుటుంబసభ్యులకు పంపిం చాడు. తన నివాసంలో అర్థరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

అతుల్ సుభాష్ ఆత్మహత్య చేసుకునే ముందు సుమారు 80 నిమిషాల విడియోను చిత్రీకరించాడు. ఇదిలా ఉండగా బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ కేసులో పోలీసులు సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావమరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. అతుల్ భార్య నిఖి తాను హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా, అత్త, బావ మరిదిని యుపిలోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. నింది తులను కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా న్యాయస్థానంలో అతుల్‌పై భార్య తన కుమారుడిని అస్త్రంగా ప్రయోగించిందని, యుపి న్యాయ స్థానంలో తనపై ఆమె కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భర ణం కోసం నెలకు రు.2 లక్షల డిమాండ్ ప్రధాన్‌మైవని పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే ఇవిఎంలకు ప్రశ్నిస్తే ఎలా?

## జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్య



శ్రీనగర్, డిసెంబరు 15: జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాన ప్పుడు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇవిఎం)పై ప్రశ్నించడం తప్పని అన్నారు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయ కూడదని సూచించారు. ఇవిఎంలపై ఆరోపణలు చేస్తున్న 'ఇండియా' బ్లాక్ పార్టీలకు తన వ్యాఖ్యలతో షాక్ ఇచ్చారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్‌కు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష కూటమిలో భాగమైన ఒమర్ అబ్దుల్లా పిటిఐకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో 'స్థిరంగా' ఉండాలని తెలిపారు. గెలిచినప్పుడు ఒక విధంగా, ఓడినప్పుడు మరో విధంగా మాట్లాడ కూడదని హితవు పలికారు. కాగా, ఫలితాలు అంచనాలకు అందనప్పుడు మాత్రమే ఇవిఎంలను ప్రశ్నించడం తప్పు అని కాంగ్రెస్ ఒమర్‌అబ్దుల్లా చురక వేశారు. 'అవే ఇవిఎంలతో మీరు (కాంగ్రెస్) వంద మందికిపైగా పార్లమెంట్ సభ్యులను పొందారు. మీ పార్టీ విజయంగా దానిని సెలబ్రెట్ చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆశించిన విధంగా ఫలితాలు రానప్పుడు ఇవిఎంలకు వ్యతిరేకంగా మా ట్లాడ కూడదు. ఓటింగ్ యంత్రాం గంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదు' అని అన్నారు. మరోవైపు ఓటర్లు ఒకసారి ఎన్నుకుంటారని, మరోసారి ఎన్నుకోరని ఒమర్ అబ్దుల్లా తెలి పారు. దీనికి తాను ఉదాహరణ అని అన్నా రు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినట్లు చెప్పారు. అయితే తాను ఎప్పుడూ ఇవిఎంలను నిందించలేదని అన్నారు.

# కోల్‌కతాలో మహిళ దారుణ హత్య

## కోరిక తీర్చనందుకు హత్య చేసి మూడు ముక్కలు!



**కోల్‌కతా, డిసెంబరు 15:** లైంగిక కోరిక తీర్చలేదన్న ఆగ్రహంతో ఓ వ్యక్తి మహిళను హత్య చేశాడు. ఆమె తల నరకడంతోపాటు మృతదేహాన్ని మూడు ముక్కలుగా కోశాడు. శరీర భాగాలను పలుచోట్ల పడేశాడు. తెగిన తలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దర్యాప్తు చేసి చివరకు ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం రీజెంట్ పార్క్ ప్రాంతంలో తెగిన మహిళ తల పాలిథిన్ బ్యా గ్‌లో ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే శనివారం చెరువు సమీపంలో మహిళ మొండెం, దిగువ భాగాన్ని పోలీసులు కనుగొన్నారు.

కాగా, ఆ ప్రాంతాల్లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న అతిఉర్ రెహమాన్ లస్కర్ (35)ను నిందితుడిగా గుర్తించారు. సొంతూరుకు పారిపోయిన అతడిని అరెస్టు చేశారు. లస్కర్‌ను ప్రశ్నించగా లౌంగిక కోరిక తీర్చనందుకు ఆ మహిళను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు.

మరోవైపు రెండేళ్ల కిందట భర్తను వీడిన 30 యేళ్ల మహిళ కూలీగా పని చేస్తున్నదని పోలీసులు తెలిపారు. బావ వరుసైన లస్కర్‌తో కలిసి రోజూ పనికి వెళ్లేదని చెప్పారు. అయితే తన కోరిక తీర్చాలని అతడు వేధిస్తుండటంతో అతడి మొబైల్ నంబరును ఆమె బ్లాక్ చేసిందని అన్నారు. ఆ మహిళ తిరస్కరణ నిందితుడికి కోపం తెప్పించిందని వెల్లడించారు.

కాగా, డిసెంబరు 12న గురువారం సాయంత్రం పని ముగిసిన తర్వాత నిర్మాణంలో ఉన్న భవనంలోకి రావాలని ఆ మహిళను లస్కర్ బలవంతం చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు. అక్కడ ప్రతిఘటించిన ఆమె గొంతు నొక్కి హత్య చేశాడని చెప్పాడు.

ఆ తర్వాత మహళ తల నరకడంతోపాటు శరీరాన్ని మూడు భాగాలుగా కోసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడని వివరించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




కేంద్రమంత్రి శ్రీపాద వై.నాయక్ నుంచి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును అందుకున్న డిఆర్ఎం విజయకుమార్ బృందం

# తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు!

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గత కొన్నేళ్లుగా కేంద్రప్రభుత్వం నుంచి ఇంధన పరిరక్షణ అవార్డులను అందుకుంటున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణ మధ్య రైల్వే తన ఒరవడిని కొనసాగిస్తూనే ఉంది. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ నిర్వహించిన సమావేశంలో కేంద్ర విద్యుత్,నూతన పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద వై.నాయక్,తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రధానం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 2024లో అత్యుత్తమ శక్తి నిర్వహణ(ఎనర్జీ కన్సర్వేషన్)విధానాలను అమలు చేయడం ద్వారా అనేక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌లను ఎంపిక చేశారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్‌మోహన్ మీనా,చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(జనరల్) విష్ణుకాంత్, గుంతకల్లు డిఆర్ఎం విజయకుమార్ వారి సిబ్బంది ఈ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాదిలో తెలుగు రాష్ట్రాల్లో జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను మెరిట్ సర్టిఫికేట్‌లను అందుకున్న వారి వివరాలు హాస్పిటల్ సెక్టార్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని డివిజనల్ రైల్వే ఆసుపత్రికి ప్రథమ బహుమతి లభించగా,రైల్వే స్టేషన్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌కు కూడా ప్రథమ బహుమతి, సికిందరాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట రైల్వేస్టేషన్‌కు ద్వితీయ బహుమతి, లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి,హైదరాబాద్ రైల్వే స్టేషన్‌కు, నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లకు మెరిట్ సర్టిఫికేట్‌లు లభించాయి.



# పోటెత్తిన పర్యాటకులు.

దుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 15, ప్రభాతవార్త

మండలంలో పర్యటక ప్రదేశాలైన చాపరాయి జలపాతం, అరకు పైనారిలో ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు కోటేతడంతో జలపాతం పర్యాటకుల తాకిడితో కిటకిటలాడింది. చాపరాయి జలపాతంలో అధిక సంఖ్యలో పర్యాటక రావడంతో వాహనాల రద్దీ ఏర్పడింది. జలపాతంలో సందర్శించే పర్యాటకులు కుటుంబ సమేతంగా జలపాతంలో జారుతూ స్నానాలు చేస్తూ ఆనందంగా గడిపారు. అక్కడ ఉన్న దింసా నృత్యం బృందంతో కలిసి దింసా నృత్యాన్ని ప్రదర్శిస్తూ పర్యాటకులు ఆదివాసి గిరిజన దింసా అనుభూతిని పొందారు. చాపరాయి జలపాతం, అరకు పైనరీ అంజోడా సిల్క్ ఫారంలో గార్డెన్ వద్ద ఫోటోలు తీయించుకుంటూ పర్యాటకులు సందడి చేశారు. పర్యాటక ప్రదేశాల ఆవరణలో పర్యాటకులు కుటుంబ సమేతంగా వనభోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. తెల్లవార్లు కురిసిన పొగ మంచు అందల్లో ద్విచక్ర వాహనాల్లో సరదాగా ప్రయాణిస్తూ సందడి చేశారు. ఆదివారం అధిక సంఖ్యలో పర్యటకులు తరలిరావడంతో పర్యాటక ప్రదేశాలు కిక్కిరిసిపోయాయి.

# గాజువాక శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

## -ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త

ఒకప్పుడు కుగ్రామం గా ఉండే గాజువాక నేడు అన్ని రంగాలలో దిన దినాభి వృద్ధి చెందుతూ భారతదేశం లో అభివృద్ధి చెందుతున్న నాగరాలలో జభితాలో చోటు కైవసం చేసుకుంటుందని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గాజువాక లో క్రిష్ణ డైమండ్ షో రూం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు ప్రతీ అవసరానికి నగరానికి వెళ్ళవలసి వచ్చేదని నేడు గాజువాకలోనే నగరానికి ధీటుగా అనేక షాపింగ్ మాల్స్, బంగారం నగల షాప్స్ ఏర్పాటు అవడం తో ఇక నగరానికి వెళ్ళవలసిన అవసరం పోయిందని అన్నారు. ముఖ్యంగా పెళ్లిళ్లకు అవసరమైన వాటి కొనుగోలు కోసం నగరానికి వెళ్ళవలసి వచ్చేదని అన్నారు. ఇప్పుడు డైమండ్ షాప్ ప్రారంభం తో గాజువాకకే వన్నె వచ్చిందని అన్నారు. అమ్మకం దారులు కొనుగోలు దారుల అవసరాలకు తగ్గట్టు నాణ్యమైన వాటిని తక్కువ ధరకు అందించి కొనుగోలు దారుల మన్నలను పొందాలని అన్నారు. షోరూం యాజమాన్యం మాట్లాడుతూ ఇది భారతదేశం లోనే 60వ డైమండ్ అండ్ గోల్డ్ జువాలరీ షాప్ అని దీనిని గాజువాక లో ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. కొనగోలు దారుల అభిరుచికి తగ్గట్టు లేటెస్ట్ డిజైన్ అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమం వార్డ్ కార్పొరేటర్ శ్రీనివాస్,షో రూం యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పూడివానిపాలెం సమస్యలు పరిష్కారిస్తాం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అగనంపూడి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

జనసేన పార్టీ జీవీఎంసీ 85వ వార్డు పూడివానిపాలెం గ్రామ బాలగణపతి యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు జనసేన పార్టీ జీవీఎంసీ 85వ వార్డు అధ్యక్షులు గవర సోమశేఖర్ రావులి కలిసి తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు కలిసి తమ గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని, శిథిలావస్థలో ఉన్న పంప్ హౌస్ తొలగించాలని మరియు తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు దానికి ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి గ్రామ ప్రజల కోరిక మేరకు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటి కనకరాజు , బొద్దపు మాణిక్యం , మంత్రి శ్రీనివాసరావు , కోమటి దుర్గారావు , కాటకోటి అప్పారావు,మంత్రి అప్పారావు,, కోమటి సన్యాసిరావు , కోమటి అప్పారావు గారు మరియు వార్డ్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పాముల వసంత్ గారు పాల్గొన్నారు.

# భారతీయ శాస్త్రీయ, నృత్యాలకు ఆదరణ కల్పిస్తున్న స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం




విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త

అత్యంత వైవిధ్యభరితమైన సంస్కృతులు, సంప్రదాయాలు అనుసరిస్తూ భారతీయ శాస్త్రీయ, నృత్యాలకు ఆదరణ కల్పిస్తున్న స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని మాజీ శాసనమండలి సభ్యుడు పీ వీ ఎన్ మాధవ్ అన్నారు.ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్,ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా కొలకత్తాకు చెందిన జాతీయ కథక్ డాన్సర్ పాయల్ మల్లిక్ ను యంగ్ ఇండియన్ క్వీన్ అఫ్ కథక్ పురస్కార్ తో సత్కరించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాధవ్ హాజరయ్యారు.విశాఖపట్నం సీతమ్మధార ఏపీఎస్ఈబీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నృత్యానికి సరిహద్దులు లేవని, ప్రపంచంలో మరెక్కడా లేని అత్యంత వైవిధ్యభరితమైన సంస్కృతులు, సంప్రదాయాలు భారతదేశానికి సొంతమని వాఖ్యానించారు. ప్రత్యేక అతిధిగా హాజరైన ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,ఏపీ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ భారతీయ కళలు, సంస్కృతులను పరిరక్షించాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని, పిల్లలను ఆ విధంగా తీర్చిదిద్దాలని కోరారు.అనేకమంది కళాకారులకు సహాయమందించానని,కళాకారులకు అన్నివిధాలా అండగా నిలుస్తానని అచ్యుతరావు హామీ ఇచ్చారు. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రీయ నృత్యం సంస్కృతిలో భాగమన్నారు. స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ అధినేత నాగరాజు పట్నాయక్ సారధ్యంలో ఎంతోమంది చిన్నారులు జాతీయ,అంతర్జాతీయ వేదికలపై నృత్యప్రదర్శనలు ఇచ్చారని,కొంతమంది చిన్నారులు రాష్ట్రపతి పురస్కారానికి కూడా ఎంపికయ్యారని ప్రశంసించారు.సీనియర్ జర్నలిస్టు, ఇంటర్నేషనల్ కోరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్నివిధాలా సహకరించిన పీవీఎన్ మాధవ్,డాక్టర్ కంచర్ల అచ్యుతరావు,గంట్ల శ్రీనుబాబు, ఏపీఎస్ఈ బీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీఎస్ఆర్ ప్రసాదరావు, బ్రహ్మకుమారీస్ రమా అక్కయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అతిధులు జాతీయ కథక్ డాన్సర్ పాయల్ మల్లిక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి పురస్కారం,జ్ఞాపిక బహుకరించి అభినందించారు.తనను సత్కరించిన అతిధులకు పాయల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో ఆహుతులను ఎంతగానో అలరించారు.

# ఏ వర్గాన్నీ దూరం చేసుకోవద్దు

(మొదటి పేజీ నుంచి)



గదులను ఆయన ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చాలా కాలం తర్వాత ఉత్తరాంధ్రకు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత వరుస విజయాలను అందించిన ఈ కార్యాలయాన్ని సుందరీకరించి తిరిగి ప్రారంభించుకోవడం ఒక శుభ పరిణామం చెప్పారు ఈ కథ ఈ కార్యాలయ ఆధునికరణకు పూర్తి బాధ్యతలు తీసుకున్న పశ్చిమ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ మల్ల విజయప్రసాద్ కు ఆయన అభినందనలు తెలియజేశారు. గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను సమీక్షించుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు విజయసాయిరెడ్డి సూచించార. చాలాకాలంగా పార్టీలో కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యకర్తలపై ఆర్థిక భారం మోపే ఆలోచన పార్టీకి లేదని, ప్రస్తుత ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై పార్టీ శ్రేణులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకపై పార్టీ నాయకులు కార్యకర్తలతో మమేకమై ఉంటారని ఆయన చెప్పారు .కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ నాయకులు వారిని వెంటనే ఆదుకోవాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఐదేళ్లుగా పార్టీలను కార్యకర్తలు అసంతృప్తితో ఉన్న మాట వాస్తవమేనని, మళ్లీ వైసీపీ అధికారంలోకి రానున్నదని అప్పుడు వారి సేవలకు గుర్తింపు ఇవ్వటమే కాకుండా, వారి ఆలోచన విధానాలు కనుగొనగా పథకాలను రూపొందిస్తామని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. 2027 సెప్టెంబర్ లో జెమిని ఎన్నికలు రాబోతున్నాయని ఆయన న్యూస్ అని చెప్పారు. ఎన్నికల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అందుబాటులోకి వస్తుందని ఆయన తెలియజేశారు. విశాఖ నుంచి పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని, పార్టీని బలోపేతం చేయడానికి మాత్రమే ఇక్కడికి వచ్చానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే, కార్యకర్తలకు అండగా ఉంటాం అన్న నమ్మకాన్ని కల్పించాలని సూచించారు. రైతు వ్యతిరేక విధానాలపై ఈనెల 13వ తేదీన నిర్వహించిన నిరసన కార్యక్రమం విజయవంతం అయిందని, దీనిని బట్టి ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైందని ఆయన అన్నారు.

### నాపై తప్పుడు కేసులు పెడుతున్నారు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని చాలామందిని గ్రామాల నుంచి తరిమేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కూడా అనేక విధాలుగా ఇబ్బంది పెట్టాలని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. తనపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపాలన్న ఆలోచనతో ప్రభుత్వ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై లుక్ అవుట్ నోటీస్ జారీ చేయడం దీనికి? తాను ఇప్పుడు విశాఖలోనే ఉన్నాను వచ్చి అరెస్ట్ చేసుకోవచ్చు కదా? ముందస్తుబేలు కూడా తాను కోరుకోను అని విజయ్ సాయి రెడ్డి చెప్పుకొచ్చారు. విశాఖలో తాను భూ ఆక్రమణలకు పాల్పడ్డట్టు చేస్తున్న దుష్ప్రచారంలో వాస్తవం లేదని, దానిని నిరూపిస్తే ఆ భూమిని తిరిగి ఇచ్చేస్తానని ఆయన పేర్కొన్నారు. తాను తప్పు చేయలేదు కాబట్టే ధైర్యంగా ఉన్నానని విజయసాయిరెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉండగా విద్యుత్తు కుంభకోణంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు ఏ గౌరవం కోరుకున్నారో దానిని ఇవ్వలేకపోయామని అన్నారు ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అందజేసినప్పటికీ పార్టీ ఓటమిపాలవడం బాధాకరమని చెప్పారు. గత ఎన్నికల ఫలితాలు పార్టీని నిరాశపరిచిన దానిని చాలెంజ్గా తీసుకుని జమిలి ఎన్నికలకు వెళ్తామని, పోరాటపట్టిమీద కొనసాగిస్తామని ఆయన అన్నారు పార్టీ అధికారంలోకి రాగానే కార్యకర్తలు తలెత్తుకొనే విధంగా చూసుకుంటామని అమర్నాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుడి ముత్యాల నాయుడు , ధర్మశ్రీ, వదురు కళ్యాణి, ఎంపీ తనూజ రాణి, కేకే రాజు, మళ్ళ విజయ ప్రసాద్, వాసుపల్లి గణేష్ , కాయల వెంకట రెడ్డి, చెంగల వెంకట్రావు, కొండ రాజీవ్, తైనాలా విజయ కుమార్, చొక్కాకుల వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతంలో అతి పెద్ద మారథాన్



(మొదటి పేజీ నుంచి)

ఉపయోగపడుతుందని అన్నారు. ఈస్ట్రన్ నేవల్ కమాండ్ , జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 15,000 మంది రిజిస్టర్ చేసుకుని పాల్గొన్నారు అని చెప్పారు. అంతేకాక మహిళలు పాల్గొనే మారథాన్, అదే విధంగా దివ్యాంగ పిల్లలు పాల్గొనే మారథాన్ ప్రత్యేకంగా నిర్వహించామని చెప్పారు. మన దేశంతో పాటు సుమారు 8 దేశాల నుండి రన్నర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విశాఖపట్నం టూరిజం ఫెసిలిటీస్, సముద్రతీర ప్రాధాన్యత గురించి తెలియజెప్పే అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ అధికారి కమాండ్ రాజేష్ పెండక్కర్, నేవల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సమీర్, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ లకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు, క్రీడాకారులు, పిల్లలు, వృద్దులు, నేవీ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి కోసం భారీ వాహనాల్లో మట్టి తరలింపు...

## 14 గ్రామాలకు వెళ్లే బి.టి రహదారి ఛిద్రం



రాజవొమ్మంగి డిసెంబర్, 15, ప్రభాతవార్త



516 ఈ జాతీయ రహదారి పనులకు భారీ వాహనాల్లో మట్టిని రవాణా చేసే సందర్భంలో 14 గ్రామాలకు వెళ్ళడానికి 8 సం. క్రితం నిర్మించిన బి.టి రహదారి ఛిద్రం అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు .మండలంలో జడ్డంగి గ్రామం నుండి అడ్డతీగల మండలం డి.మల్లవరం వరకూ 2016 సం. లో టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ. 6కోట్లు ఉపాధి హామీ నిధులతో అర్.అండ్ బి శాఖ పర్యవేక్షణ లో 15.600 కి.మీ బి.టి రహదారిని నిర్మించారు. రోడ్డు నిర్మాణపనులు పూర్తి అయిన తరువాత ఏ శాఖకు అప్పగించారో నేటికీ స్పష్టత లేదు. ఈ బి.టి.రహదారికి కనీస మరమ్మత్తులు కూడా చేయలేదు. జడ్డంగి, చిన్నయ్యపాలెం, రెవటిపాలెం, జమ్మిచావిడి, కొత్త వెలగలపాలెం, పాతవెలగలపాలెం, దోనెలపాలెం, కినపర్తి, లంగుపర్తి, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం, దొరమామిడి మీదుగా డి.భీమవరం, అడ్డతీగల చేరుకోవడానికి రెండు మండలాల మధ్య సులభంగా రాజపోకలకు నిర్మించారు. అలాంటి రహదారి నేడు రాళ్లు కనిపించేలా తయారు అవుతొంది.ఇదే రహదారిలో జడ్డంగి దుర్గాదేవి ఆలయం వద్ద మడేరు కాలువపై ఇదే సంవత్సరం భారీ గొయ్య పడటంతో స్థానికులు పూడిపించుకోవడం జరిగింది జడ్డంగి మడేరు కాలువపై గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 2014 సం.లో ఐ. ఏ. పి. నిధులు రూ. 2.50 కోట్లు వ్యయంతో నిర్మించిన వంతెనపై రహదారి రాళ్లు కనిపించేలా తయారు కావడం జరిగింది. మట్టి తరలింపు సమయంలో ఒక్కో లారీ 50 టన్నుల సామర్థ్యంతో వెళ్ళడం జరుగుతుంది. రోడ్డు పూర్తిగా పాడవకుండా అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

# పోలీస్ కమిషనరేట్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా విశాఖపట్నంలో పోలీస్ కమిషనరేట్ లో. అడ్మిన్ ఎ.డి.సి.పి డా. వి బి రాజ్ కమల్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

## -జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి



విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి, మహాపురుషుడైన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డివి రమణమూర్తి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 15 న వీర మరణం పొందారని, ఈరోజు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆత్మార్పణ దినంగా రాష్ట్రమంతా జరుపుకుంటుందన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ప్రాత. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతులైనారని. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయులన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు " అమరజీవి ") గా గౌరవించబడ్డారాన్నారు. అతను సామాజిక న్యాయం మరియు దళితుల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. మన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎంతో సేవ చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ ఎం.వి.డి పణిరామ్, అడ్మిన్స్టేటివ్ ఆఫీసర్ ఎ.అప్పలనాయుడు, సహాయక ఇంజనీర్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, ఎ.అప్పలరాజు ,అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెమ్మారు విశ్వేశ్వరరావు సంస్కరణ సభ



ఆరిలోవ, డిసెంబర్, 15, ప్రభాతవార్త

రోజరీ కాన్వెంట్ వ్యవస్థాపకులు , కరస్పాండెంట్ నెమ్మారు విశ్వేశ్వరరావు సంస్కరణ సభ నెమ్మారు రామస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు భారతి స్కూల్ అధినేత ఎం.వి. రావు, ప్రకాష్ స్కూల్ కరస్పాండెంట్ మురళీ, రాణి మెమోరియల్ స్కూల్ చౌదరి మాస్టారు, బి. ఏం స్కూల్ మణికుమార్ హాజరయ్యారు. అనంతరం విశ్వేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో విశ్వేశ్వరరావు రోజరీ కాన్వెంట్ అనే పాఠశాల స్థాపించి వేల సంఖ్యలో ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చి దిద్దారని ప్రముఖులు స్మరించుకున్నారు. అంతేకాక విశ్వేశ్వరరావు ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని, ఆయన అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోజరీ కాన్వెంట్ ఉపాధ్యాయులు తో పాటు పూర్వపు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆనందపురం, డిసెంబర్, 15, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఆనందపురం సీఐ వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తగరపువలస నుంచి విశాఖపట్నం వెళ్తున్న బొలెరో వ్యాన్ భీమిలి క్రాస్ రోడ్డు వద్ద నడుచుకొని వెళు న్న ఓ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆ వ్యక్తికి కుడికాలు, శరీరం పైన తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు అతనిని చికిత్స కోసం పోలీసులు కేజీహెచ్ కు తరలించారు. కాగా క్షతగాత్రుడు వివరాలు ఏమి తెలపలేకపోతున్నాడని పోలీసులు చెప్పారు. అతను నీ, పసుపు రంగు కలిగిన బనియన్ ధరించి ఉన్నాడన్నారు. అతని ఆచూకీ తెలిసినవారు 73 822 96 908 నంబరు కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



మధురవాడ, డిసెంబర్, 15, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెద్ద మడలపల్లి గ్రామంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరానికి కమాండర్ రాకేష్ ప్రసాద్ డైరెక్టర్ హిందుస్థాన్ షిప్ యార్డ్ సామాజిక కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణకు శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ ఉచిత కంటి శిబిరం ద్వారా వంద మందికి కంటి శాస్త్ర చికిత్సలు, వందమందికి కలద్దాలు పంపిణీ షిప్ యార్డ్ జిఎం అండ్ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆస్పత్రి జిఎం కే రాధాకృష్ణన్, ఆస్పత్రి డిజిఎం వి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పర్యాటకులకు అందుబాటులోకొచ్చిన కృష్ణాపురం ఎకో టూరిజం ప్రాజెక్ట్

వివరాలు 11 పేజీ..



బొర్రగుహలకు పోటెత్తిన పర్యాటకులు

వివరాలు 11 పేజీ..





# ఏ వర్గాన్నీ దూరం చేసుకోవద్దు..

- కార్యకర్తలు మనోభావాలు అర్థం చేసుకున్నాం
- ఇక వారితోనే మమేకమై ఉంటాం
- 2027 సెప్టెంబర్ లో జెమిలి ఎన్నికలు రావచ్చు
- వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

వైసిపి నాయకులు ఏ వర్గాన్ని, ఏ మతాన్ని దూరం చేసుకోవద్దని, అన్ని కులాల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటిని నెరవేర్చే విధంగా పనిచేయాలని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సూచించారు. నగరంలోని కృష్ణ కాలేజీ రోడ్లో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని ఇటీవల ఆధునికరించారు. ఈ కార్యాలయాన్ని విజయసాయిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా పార్టీ పథకాన్ని ఆవిష్కరించి ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన

వివరాలు 6లో..



# దక్షిణభారతంలో అతిపెద్ద మారథాన్



## పాల్గొన్న వివిధ దేశాల రన్నర్స్

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

దక్షిణ భారతంలో అతి పెద్ద మారథాన్ ను విశాఖ జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ చెప్పారు.. ఆదివారం ఉదయం 6గంటలకు ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ నుండి 5 కె, 10 కె, 21 కె, 42 కే దూరం మారథాన్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ భారతంలో అతిపెద్ద మారథాన్ మన జిల్లాలో నిర్వహించడం వల్ల పర్యాటక అభివృద్ధికి ఎంతగానో

వివరాలు 6లో..



# పోలీస్ కమిషనరేట్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

వార్త 6లో





# వణికిస్తున్న చలి

## కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు. ..

## సాయంత్రం ఐదు గంటలకే ఇళ్లకు పరిమితమైన ప్రజలు.

**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**


మన్యంలో గత రెండు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంచు దట్టంగా కురవడంతో పాటు చలిగాలు ప్రభావం పెరిగింది. దీంతో ప్రజలు సాయంత్రం ఐదు గంటలకి ఇళ్లకు పరిమితం అవుతున్నారు. ఆదివారం జి.మాడుగులలో5.7, డుంబ్రిగూడ 7.9, అరకు 8.8, అనంతగిరి 9.1, హుకుంపేట 9.3, పెదబయలు 9.7, పాడేరు 10.2, చింతపల్లి 10.7 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ వాతావరణ విభాగం మోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. కాగా ఉదయం 9 గంటల వరకు సూర్యోదయం కనిపించడం లేదు. దీంతో ప్రజలు చలిమంటలను, ఉన్ని దుస్తులను ఆశ్రయిస్తున్నారు.

# ఏఎల్‌పురంలో కళ్యాణ మండపం ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న



**గొలుగొండ డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఏ ఎల్ పురం లో కళ్యాణ మండపంను ప్రారంభించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా చెక్క వెంకట పద్మావతి కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. చెక్క సంతోష్ ఆహ్వానం మేరకు ఆదివారం ఏ ఎల్ పురం విచ్చేసిన స్పీకర్ నూతన కళ్యాణ మండపాన్ని స్పీకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు,పెట్ల నారాయణ మూర్తి, మాజీ సర్పంచ్ కుందూరు అప్పారావు, మాజీ వైస్ సర్పంచ్ గొంప వాసు, పాపారావు, రాజులునాయుడు, చెక్క సంతోష్ కుటుంబ సభ్యులు,తదితర్లు పాల్గొన్నారు..



# పోటెత్తిన పర్యాటకులు

మిగతా 6 లో..

# ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

- కబడ్డీ క్రీడాకారుల సమస్యలు పరిస్కారానికి కృషి
- గాజువాకలో కబడ్డీ ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు
- ఎమ్మెల్యే పల్లా

**గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఆంధ్ర కబడ్డీ క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారానికి కృషి చేస్తానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గాజువాక తెదేపా కార్యాలయంలో రాష్ట్ర కబడ్డీ క్రీడాకారులు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కబడ్డీని ముందుకి తీసుకువెళ్తూ రాష్ట్రం లో ఉన్న కబడ్డీ అసోసియేషన్ విబేదాలను పరిష్కరిస్తూ గతం లో గుంతకల్ లో జరిగిన 115/2010 రిజిస్ట్రేషన్ మీద ఎంక్వయిరీ జరిపించి నిజమైన అసోసియేషన్ నిర్ధారించి క్రీడా సంఘానికి న్యాయం చేస్తామని



తెలిపారు. గాజువాక నియోజకవర్గం లో కబడ్డీ కి ఇండోర్ స్టేడియం ని ఏర్పాటుకు చేస్తామని అన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా తనను ఎన్నుకున్న జిల్లా సంఘాలుకు, రాష్ట్ర కబడ్డీ క్రీడాకారులుకు, కృతజ్ఞతలని అన్నారు. అనంతరం పల్లా ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉరుకూటి శ్రీనివాసరావు , గాజువాక నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ప్రసాద్ శ్రీనివాసరావు, ఉరుకూటి బాబురావు, మూర్తి , పల్లా రమణ,పల్లా బాబురావు, వి అచ్చిల్నాయుడు, వి. రాజు,ఎం .గణపతి రావు,పల్లా సత్యనారాయణ, పి కోటేశ్వరరావు, జిల్లా అసోసియేషన్ కబడ్డీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం

## ఆలయం అర్చకులు సనపల గోవిందా స్వామి



**మాధవదార, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్య క్షేత్రం మాధవ దారిలో వెలసిన శ్రీ లీలా మాధవ్ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 6:30 నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభం అవుతున్నట్లు ఆలయ అర్చకులు సనపల గోవింద్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి ఒక నెల ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధను రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం మొదలవుతుంది. తిరిగి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది అని తెలిపారు. ధనుర్మాసం ప్రారంభాన్నే పల్లెటూర్లలో సంక్రాంతి నెల పట్టడము అంటారు. కురువృద్ధుడు భీష్ముడు అంపశయ్య మీద ఉండి ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేవరకు ఆగి ఆ పుణ్యకాలం వచ్చాకే మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. ప్రతి రోజు తిరుప్పావై పఠనం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలకు పూర్తి రక్షణ కల్పించాలి



**ఆనందపురం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

అన్ని వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు దేశంలో రక్షణ లేకుండా పోతుందని మాల మహానాడు వ్యవస్థాపకుడు భాగం గోపాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా ఆనందపురం జాతీయ రహదారిపై దళిత సంఘాల నేతలతో ఆదివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అవమానాలు జరుగుతున్నా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. హిందువులు భగవద్గీత, క్రైస్తువులు బైబిలు, ముస్లింలు ఖురాన్ ను పూజించి మత సామరస్యాన్ని చాటుతున్నారని చెప్పారు. దేశంలో ఉన్న 140 కోట్ల జనాభా ఆయన రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి జీవిస్తున్నారని అలాంటి మహాను బావుడకు అవమానం జరిగితే ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ భారత రత్న అంబేద్కర్ విగ్రహాలకు సరియైన రక్షణ లేనందున విగ్రహాల వద్ద ప్రభుత్వాలు నిఘా ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని చెప్పారు. బోని సన్ని బాబు మాట్లాడుతూ విగ్రహాలను కూల్చిన వారిని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు సియాద్రి రాంబాబు, ఉప్పాడ సత్యనారాయణ, మల్లారపు కృష్ణ, వై. రామారావు, బోని నర్సింగ్ రావు, వెంకన్న, క్రాంతి , గిరీష్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ నిధులతో పద్మనాభం గ్రామంలో పలు అభివృద్ధి పనులు.



**పద్మనాభం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన లక్షల రూపాయలతో గ్రామ ఎంపీటీసీ కంటుబోతులక్ష్మినాయుడు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. గ్రామ అభివృద్ధికి సుమారు 15 లక్షల రూపాయలతో పద్మనాభం, ఇసుకులపాలెం, అర్చకునిపాలెం గ్రామాలలో సి.సి.రోడ్లు, డ్రెయినేజీలను నిర్మిస్తున్నారు. అయితే గత 30 సంవత్సరాల నుండి గోస్తనీ బ్రిడ్జి పక్క నుండి గోస్తనీ నదికి లేని సి.సి.రోడ్డును ప్రస్తుతం నిర్మించారు. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేసారు. అలాగే అనంత పద్మనాభస్వామి భక్తులు నదీ స్నానానికి వెళ్లడానికి ఇబ్బందులు తప్పనున్నాయి.

# అద్భుతంగా సాగిన వేద సదస్యం




**జగదాంబ, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

వేద పండితుల వేద పఠనంతో బివికె కళాశాల ప్రాంగణం పులకించిపోయింది. కాసలనాడు బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోఆదివారం విశాఖపట్నం ద్వారకానగర్ లో గలబివికెకళాశాల ప్రాంగణంలో సంఘం సభ్యులతో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘంఅధ్యక్షులు శిష్టా లక్ష్మీ నరసింహ మూర్తి , కార్యదర్శి శిష్టా క్షీరసాగర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సంక్షేమం కోసం ప్రముఖ వేద పండితులచే వేదపఠనం నిర్వహించబడింది. ఈ వేద సదస్యం లో ప్రముఖ వేద పండితులు, సప్తఋషి పీఠం నిర్వహణాధిపతి (దువ్వాడ) మామిల్లపల్లి మాధవ శర్మ , వారి శిష్య బృందం పాల్గొని వేద పఠనం చేశారు. ఈ సందర్భంగా వారిని సంఘం తరపున ఘనంగా సత్కరించారు. కవి,రచయిత దేవులపల్లి దుర్గాప్రసాద్ వ్యాఖ్యానం కార్యక్రమానికి నిండుతనం చేకూర్చింది. ఈ సందర్భంగా సంఘం సభ్యుల పిల్లలకు విద్యా ఉపకారవేతనాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కాలనాధభట్ట శ్రీరామ శాంతి స్వరూప్ ,మామిళ్లపల్లి నాగబాబు,మిస్సుల సూర్యనారాయణ, మిస్సుల సీతారామాంజనేయులు,నూకల నరసింహ మూర్తి,మిస్సుల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు,కుటుంబ సభ్యులకు ఆటవిడుపుగా పురాణ ప్రశ్నలు, చిన్న పిల్లలకు సరదా ప్రశ్నలతో పాటు , కుమారి శిష్టా అంజన సంస్కృతి శాస్త్రీయ గాత్ర కచేరి శ్రోతలను మైమరపించే విధముగా సాగింది. వీటితో పాటు వివిధ రకాల వినోద కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు అంద చేసారు.

# విశాఖలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం "ధరతి బ్రో" ప్రారంభోత్సవం

**జగదాంబ, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



విశాఖలో తొలిసారిగా రూపొందించిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం ధరతి బ్రో ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక హోటల్లో జరిగింది. ఈ సంధర్బంగా జరిగిన విలేఖరుల సమావేశంలో కంపెనీ ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.డి.జైభారత్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో విప్లవం సృష్టించే విధంగా సరికొత్త ఫీచర్స్ తో పూర్తి మెటల్ తో తయారు చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ సంధర్బంగా ధరతీ బ్రో కు ప్రత్యేకమైన డిజైన్, ప్లాస్టిక్ భాగాలు లేకుండా పూర్తి మెటల్ బాడీ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని, స్థానికంగా తయారు చేసిన అన్ని భాగాలను 2.2 కిలో వాట్ పీక్ పవర్ తో నాలుగు గంటల ఛార్జ్‌కి 100 కి.మీ. వరకు ప్రయాణిస్తుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రికల్ వాహనాల కోసం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ ఎంతో ప్రోత్సాహంగా ఉందని కంపెనీ ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.డి.జైభారత్ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

# ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024

# పోటీల్లో విశాఖ అథ్లెట్ల సత్తా

## మూడు స్వర్ణ పతకాలతో దూసుకుపోయిన దువ్వూరి సరోజిని



**జగదాంబ, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

" ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ - 2024" రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విశాఖ అథ్లెట్ దువ్వూరి సరోజిని సత్తా చాటారు. ఈ పోటీల్లో మహిళల 30 ప్లస్ విభాగంలో పాల్గొన్న ఆమె శుభారంభంలోనే 100 , 200 మీటర్ల పరుగు పందెం అలాగే 5 కి.మి వాక్ పోటీలలోనూ వరుసగా మూడు స్వర్ణ పతకాల్ని సాధించి, గుడివాడ నగర ప్రముఖులచే శభాష్ అనిపించు కున్నారు. గత ఏడాది తొలిప్రయత్నంలోనే జిల్లా స్థాయి నుండీ అంతర్జాతీయ స్థాయి వరకు కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 14 స్వర్ణ, రజిత, కాంశ్య పతకాలను సాధించిన సరోజిని నగర ప్రముఖుల ప్రసంస లందుకున్నారు. ఈ ఏడాది 'ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024 ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో 'వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం' కు చెందిన 46మంది అథ్లెట్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని స్వర్ణ, రజత, కాంశ్య పతకాలు సాధించుకోవడం ఘర్వ కారణమని కొనియాడుతూ, ఈ సందర్భంగా... విశాఖ అథ్లెట్స్ అసోసిషన్ న్యూ చీఫ్ పేట్రన్ కమల్ బ్కెడ్, న్యూ చీఫ్ అడ్వయిజర్ చింతలపాటి సత్యదేవ్, మాస్టర్ అథ్లెటిక్స్ సెక్రటరీ జనరల్ మంగ వరప్రసాద్, కార్యదర్శి ఎల్‌వీ.సుధాకర్. కోశాధికారి ఎం.రామారావు, కో-ఆర్డినేటర్ సీహెచ్. శ్రీనివాసరాజు, పీఆర్‌వో వంశీ చింతలపాటి తదితరులు స్వర్ణ, రజిత, కాంశ్య పతకాల విజేతల్ని అభినందిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలు తెలిపారు.

# నరవ ప్రకాశరావుకు యూత్ హాస్టల్స్ సత్కారం

**జగదాంబ, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



భీమవరం యూత్ హాస్టల్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా YHAI సంస్థ 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్బంగా వార్షిక సమావేశం ఆదివారం భీమవరం త్యాగరాజా భవన్ హాలు లో ఘనంగా జరిగింది ఈ సమావేశం లో యూత్ హాస్టల్స్ అఫ్ అసోసియేషన్ ఇఫ్ ఇండిస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ కు వ్యవస్థాపక కార్యదర్శి గా వ్యవహరించి సంస్థ అభివృద్ధికి కృషి చేసినందు కు నరవ ప్రకాశ రావు ను వ్హయి జాతీయ చైర్మన్ మనోజ్ జహరి హాజరయి నరవ ప్రకాశ రావు సేవలను కొనియాడుతూ గ్యా పీక తో సన్మానించారు
నరవ కృత్ణతలు తెలిపారు.

# హెచ్‌ఎస్‌ఎల్ పాఠశాల 1984-85

# 10వ తరగతి బ్యాచ్ అ'పూర్వ' కలయిక....

## ఆప్యాయంగా పలకరింపు



**గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో 1984,1985సంలో 10వ తరగతి చదువుకున్న బ్యాచ్ విద్యార్థులు ఒకచోటుకు చేరుకున్నారు. ఒకరినొకరుఆప్యాయంగాపలకరింపుతో ఆనందంపంచుకున్నారు. ఆదివారం హోటల్ మేఘాలయ లో జరిగిన ఈ వేడుక అంబరాన్నంటింది. వకే వేదిక పై కలుసుకొని చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకొని ఆట పాటలతో ఆనందంగా గడిపారు. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హిందూస్తాన్ షిప్ యార్డ్ పాఠశాలలో 1984,85 సం లలో చదువుకున్న తాము ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగామని నేడు మిత్రులందరం ఒకే చోటులో కలుసుకోవడం అనందంగా ఉందన్నారు. తమలో కొంతమంది దుబాయి,సింగపూర్, కథార్, మలేసియా, కర్ణాటక,హైదరాబాద్, రాజమండ్రి,వివిధ జిల్లాల్లో ఉంటూ ఈరోజు కలుసుకున్నామని పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అందర్నీ వకే తాటి పై చేర్చిన గంజి శ్రీను, సింగ్,అరుగుల శ్రీను,సుజి మహారణ,బచ్చనా, వెంపరాల శ్రీను, సుధాకర్,శివా, కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుడిలోవలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**ఆనందపురం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాల ఆవరణలో ఉన్న దత్తాత్రేయ ఆలయంలో విజ్ఞాన విహార సమితి దత్తజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభం అయిన కార్యక్రమాలు సాయింత్రం దత్త హోమంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ గాయత్రీ నవచక్ర సహిత అమ్మవారికి పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు దత్తవ్రతంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. ఎస్. యన్. రాజు భక్తులను ఉద్దేశించి మట్లాడుతూ శాంతి, సహనం, భక్తి తత్పరత ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలన్నారు. విశాఖ శంకర మఠం కంచి కామకోటి ఆస్థాన వేద ఘానాపాటి కందుకూరి పురుషోత్తం వేద ఆశీర్వచనం అందించారు. భక్త జనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బి వి కె ఆచార్య మూర్తి పాఠశాల సిబ్బంది, శైక్షనిక ప్రముఖ్ మధిర వేంకట రమణ ఆధ్వర్యంలో పూజ క్రతువు నిర్వహించారు.

# పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహనీయుడని జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్ అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 53 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఇంచార్జ్ పరిపాలన అధికారి వి.సుజాత, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నేడు జివిఎంసిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నామని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ తదితర జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని చెప్పారు.

# తెలుగు దనానికి ప్రతీక బాపు



**గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

తెలుగు దనానికి ప్రతీక ప్రముఖ చిత్రకారుడు,దర్శకుడు బాపు అని ప్రముఖ చిత్రకారుడు,చిత్రకళా పరిషత్ విశాఖ ప్రధాన కార్యదర్శి సుంకర చలపతి స్పష్టం చేసారు. ఆదివారం హిమాచల్ నగర్ లో బాపు 91 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ చలపతిరావు మాట్లాడుతూ ప్రముఖ చిత్రకారుడు , సినీ దర్శకుడు పద్మ శ్రీ బాపు అని అన్నారు. ఎందరికో చిత్రకారులకు ఆయన స్ఫూర్తి అనిఅన్నారు. చక్కనైన పదునైన గీతలతో ,ఆకర్షణ గా రేఖ చిత్రాలు వేలల్లో వేసారని భారతం ,భాగవతం, శ్రీక్రిష్ణ లీలలు ,రామాయణం, వంటి చిత్రాలు చిత్రించారని తెలుగు దనానికి చిరునామా అని అన్నారు. బాపు బొమ్మలు , బుడుగు కార్టూన్లు, కథలకు ,రచనలకు కవర్ పేజి బొమ్మలు వేయడం లో బాపు ప్రత్యేకం. తెలుగింటి ఆడపడుచు చిత్రాలను ఎంతో అందంగా చిత్రించారని ఆయనను చిత్రకారులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ సంబంగి ,చిత్రకారులు డి.శ్రీనివాస్ మనోహర్, కె మహేష్, వి.శివ, బాలబాలికలు ,తలిదండ్రులు,పాల్గొన్నారు .

# మహిళలు ఏ రంగంలోన్కైనా రాణించగలరు

## 'మాక్' తొలి వార్షికోత్సవ వేడుకల్లో సూర్యప్రకాశ్

**విశాఖపట్నం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మహిళలు ఏ రంగంలోన్కైనా రాణించగలరని, అందుకు 'మాక్' అధినేత శ్రీవల్లే ఉదాహరణ అని దామోదరం సంజీవయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సూర్య ప్రకాష్ కొనియాడారు. మహిళల చిరునవ్వులే వారి విజయానికి ఓ మైలురాయి అన్నారు. భారత దేశపు మొట్టమొదటి ఏఐ ఆధారిత సౌందర్య క్లినిక్ 'మాక్ ఏస్తటిక్' సంస్థ తొలి ఏడాది వార్షికోత్సవ వేడుకలు నగరంలోని ఆదివారం ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఏడాది కాలంలో 2వేల మంది ఖాతాదారుల్ని సంపాదించుకోవడం ఆషామాషీ కాదన్నారు. ఖాతాదారుల విశ్వాసం చోరగొని మాక్ సంస్థ వారి చిరునవ్వుకు కారణమైందని, విశాఖలోని ద్వారకానగర్‌లో ఉన్న ఈ సంస్థ కేవలం వ్యాపార దృక్పథాన్నే కాకుండా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతోందని, మహిళా సాధికారితకు కృషి చేస్తోందని మరో అతిథి ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్, ఏఎంసీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ కొనియాడారు.

**మాక్ సేవలు అద్భుతం: పైడా కృష్ణ ప్రసాద్**

మరో అతిథి, ప్రముఖ వ్యాపారవేత్త, పైడా విద్యాసంస్థల అధినేత, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంస్థకు దేశ, విదేశాల్లోనూ క్లయింట్లున్నారని, శరీర ఆకృతి పాడవ్వకుండా ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా మోమును తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి అమోఘమన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ ధాతలు కండి - కేఎన్ఆర్



**గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

గాజువాక బిసి రోడ్డులో ఏఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని కోరారు. మూడు వందల యూనిట్లు రక్తదానం చేసిన యువకులకు,దివ్యాంగులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు,గూటూరు శంకరరావు , నాగేశ్వరరావు,రంజిత్,రాహుల్ షా, అనురాగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలోఉన్న కెటిబి సభ్యులకు సహాయ సహకారం అందిస్తాం

## గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్

**గాజువాక, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



గాజువాక బిహెచ్ ఈఎల్ శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కశింకోట పడమటమ్మతల్లి లోవలో వన భోజనాలు ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గాజువాక బిజెపి కన్వీనర్, శ్రీ కృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో కుటుంబంతో గడపడానికి సమయం ఉండటం లేదన్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే వన భోజనాల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని సరదాగా ఆటపాటలతో గడుపుతామని అన్నారు. ఆపదలో ఉన్న కేటిబి సభ్యులను ఆదుకోవడంలో తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. అనంతరం కేఎన్ఆర్ ని సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అందరూ కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బెల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు బొండా బాబూరావు,శ్రీను,ఆదినారాయణ,సన్నీ,షోంబాబు పాల్గొన్నారు.

# మాతృశ్రీ కుసుమకుమారి దేవి జయంతి

**జగదాంబ, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మహానగర విశాఖ రాజీవ్ నగర్లో గల శ్రీ కుసుమ హరనాధ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా మాతృశ్రీ కుసుమకుమారి దేవి జయంతి జరిగింది . ఈ సంధర్భంగా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ కుసుమ హరనాధ దివ్య మంగళ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించిన అనంతరం కుసుమకుమారి దేవి ప్రత్యేక పూజలు నిర్వహించి 24 గంటలు నిర్విరామంగా షోడషాక్షరి నామంతో ఏకాహం ఉయ్యాల ఉత్సవం జరిపారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు బివి బాబాజీ , కార్యదర్శి ఆర్ వి ఎస్ రమేష్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కోశాధికారి ఎస్ అన్నాజీరావు , సంయుక్త కార్యదర్శి కె మంగరాజు , మళ్ల జగన్నాథరావు , అనకాపల్లి కుసుమ హరనాధ మహిళా సమాజం సభ్యులు , ఆశ్రమ కమిటీ సభ్యులు , అధిక సంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము వితరణ చేశారు .

# రోడ్డు ప్రమాదాలు గుర్తించడానికి డ్రోన్ కెమెరాలు



కశింకోట డిసెంబర్, 15, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలును గుర్తించడానికి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలు వినియోగించినట్టు కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆదివారం తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న మండల పరిధిలో కసింకోట జంక్షన్, చేప పెట్రోలుబంకు వద్ద, బయ్యవరం జంక్షన్, తాళ్లపాలెం సెంటర్, ఉగ్గినపాలెం సెంటర్, గొబ్బూరు, నర్సింగపల్లి సెంటర్ల వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం రోడ్డు ప్రమాదాలను ముందుగా గుర్తించడానికి డ్రోన్ కెమెరాలో ఏర్పాటు చేస్తున్నట్టు సిఐ స్వామి నాయుడు తెలిపారు. జాతీయ రహదారికి అనుకొని ఉన్న గ్రామాలకు వెళ్లే రోడ్ల నుండి వచ్చే వాహనదారులు రోడ్డు దాటేటప్పుడు వాహనాలు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి అన్నారు

## తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టి శ్రీరాములు..

ఎలమంచిలి, డిసెంబర్, 15, ప్రభాతవార్త



పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణములోని కూరగాయల మార్కెట్ కుడలి వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు

## శ్రీ పరదేశమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం....





ఎలమంచిలి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గ్రామ దేవత అయిన శ్రీ పరదేశమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం ఆదివారం ఆలయ ధర్మకర్త పిట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అమ్మవారికి సరేతో ఊరేగింపుగా ఎర్రవరం గ్రామం వీధుల్లో అమ్మవారి నామస్మరణతో వీధులన్నీ మారుమోగాయి. మున్సిపాలిటీ పరిధిలో గల భవానీలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పరదేశమ్మ భవానీల పీఠం, శ్రీ దుర్గమ్మ భవానీల పీఠం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆహ్వాన నాటకోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త



పట్టణంలో జార్జి క్లబ్ కళావిపంచి హైదరాబాద్, తెలుగు డ్రామా హైదరాబాద్, సంయుక్త ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవములు పోటీలకు సంబంధించి ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 తారీకు నుండి 23 వరకు కొణతాల వెంకటనారాయణమ్మ కళా ప్రాంగణంలో జరుగుతాయని జార్జి క్లబ్ అధ్యక్షులు బి ఎస్ ఎమ్ కె జోగినాయుడు తెలియజేశారు. నాటకో త్సవముల కరపత్రాన్ని ప్రారంభించారు. ఈనెల 21 శనివారం సాయంత్రం ఉక్కు సంకెళ్లు, (ఆ) సత్యం, 22 ఆదివారం విడాకులు కావాలి, వర్క్ ప్రమ్ హోమ్, 23 ఆదివారం వేదంతాలు, దేవరాజు అనే నాటకాలు ప్రదర్శన జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో. క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్, నాటకోత్సవాల కన్వీనర్ కె ఎమ్ నాయుడు, క్లబ్బు కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 72వ జయంతి వేడుకలు

గొలుగొండ డిసెంబర్, 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పూర్తితో హక్కులు సాధనకు కృషి చేద్దామని సర్పంచ్ లోచుల సుజాత అన్నారు. ఏ ఎల్ పురం పంచాయతీ కార్యాలయములో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు వారి అస్తిత్వాన్ని ఎలుగెత్తి చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు. పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు,ఆధ్వర్యంలో ఆయన ఫోటోకి పూలమాల ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతల బుల్లి ప్రసాద్, టి.డి.పి నాయకులు బొడ్డు జమీల్ మరియు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన పోలీసులు.. పేకాట ,కోడి పందాలు శిబిరాలపై దాడులు...





నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

మండలంలోని ఎస్ రాయవరం పోలీసులు ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో పేకాటలో కోడిపందాలపై పెద్ద ఎత్తున దాడులు పెంచారు. రెండు రోజుల క్రితం భారీ ఎత్తున జరుగుతున్న పేకాట శిబిరంపై దాడిలు చేసి వారిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసిన విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు ఆదివారం సితారాంపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడులు నిర్వహించారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి పదిమందిని అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న 67,000 నగదు 7 బైకులు పది సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. ఇదిలా ఉండగా పెద్ద ఉప్పలం గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై దాడులు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులను మూడు కోళ్లు 600 రూపాయలు నగదును స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు ఎస్సై విభీషణరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 13 మందిపై కేసు నమోదు చేశామని ఆదివారం తెలిపారు. ఈ దాడుల్లో మహిళ పోలీసులతో పాటు హెడ్ కానిస్టేబుల్ హోంగార్డులు నానాజీ తో పాటు పలువురు ఉన్నారు.

## అదనపు తరగతులకు స్పందన






నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, సూచనలు అనుసరించి డిప్యూటీ డిఇఓ అప్పారావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో శని ,ఆదివారాల్లో అదనపు తరగతులు నిర్వహించారు ఈ మేరకు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు నూరు రోజుల ప్రణాళిక రూపొందించడం హలో భాగంగా ఈ తరగతులు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు క్లాస్ నిర్వహించారు లు . సెలవు దినములలో కూడా పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, మధ్యాహ్నం ప్రత్యేక తరగతులు నిర్వహించడం లో భాగంగా విద్యార్థుల్లో సంతోషం కనిపించింది. నక్కపల్లి లోని నక్కపల్లి బాలికోన్నత పాఠశాల తో పాటు పెద్ద బోదిగల్లం ఉన్నత పాఠశాలల్లో తరగతు లను ఎంఈఓ నరేష్ ,వీ. నూకరాజులు పరిశీలించారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవం...

నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త



మండలంలోని, పెద్దబొడుగల్లం గ్రామంలో ఖాదరవల్లి ఉర్సు ఉత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఊరురా తిరిగి బావుటలతో పాటు ఖదర్ వల్లి దర్గా వద్ద ప్రేత్యేక ప్రార్థనలు చేశారు. అన్ని గ్రామాల్లో ఖాదరవల్లి ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఎందుకంటే ఆయన యొక్క ఆశీస్సులు ఉంటే ఆయురారోగ్యాలతో గ్రామంలో ప్రజలు అందరు ఆనందంగా ఉంటారని గ్రామస్తుల నమ్మకంతో ప్రార్థన చేశారు. ఈ పండుగలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ , గ్రామ సర్పంచ్ మున్నిషా , గ్రామ పెద్దలు, గ్రామ కమిటీ , గ్రామస్తులు అందరు కులమతాలకు ఆతీతంగా కలిసి పండుగ మహోత్సవం లో పాల్గొన్నారు .

## నెల్లిపూడి ఊర చెరువు అధ్యక్షులుగా" సూర్యనారాయణ రాజు"





(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని నెల్లిపూడి ఊర చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా అయినంపూడి సూర్య నారాయణ రాజు, ఉపాధ్యక్షులుగా అయినంపూడి సురేష్ రాజు లు ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్, ఉప చైర్మన్ డైరెక్టర్లు ప్రమాణం చేశారు .




## ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు

అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త



అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజనల్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి జిల్లా పోలీస్ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాముల త్యాగాలను గుర్తిస్తూ నెల్లూరు జిల్లాకు 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసారన్నారు. అటువంటి మహనీయుడు వర్ధంతి రోజున స్మరించుకోవడం, నివాళులు అర్పించడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆంధ్రరాష్ట్రము అమరజీవి త్యాగఫలం

### జిల్లా రెవిన్యూ అధికారి సత్యనారాయణరావు

అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు గాందేయమార్గం లో నిరాహారదీక్ష చేసి ఆశయసాధన కోసం కర్తవ్య దీక్ష సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా వదిలి అమరజీవిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ అధికారి మంజుల వాణి, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు లు పాల్గొన్నారు.

## త్యాగమూర్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

త్యాగమూర్తుల జీవితాలను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళీ అన్నారు. పొట్టి శ్రీరాములు భవన్ వ్యవస్థాపకులు మూర్తి ఆధ్వర్యంలో అమరజీవి 72వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువలేనిదని అన్నారు. తెలుగువారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన ఆయన కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుందనడంలో సందేహం లేదని త్యాగమూర్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వారు చూపిన బాటలో మనందరం నడవాలని అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని త్యాగధనుడైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రతి తెలుగువాడు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కృష్ణాజి, హిమగిరి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అప్పికొండ గణేష్, ధర్మకర్తలు పెంటకోట చంద్రరావు, కుక్కలు సత్యవతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సూరిశెట్టి కుటుంబాల వన సమారాధన



అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

ఉమ్మడి కుటుంబాలు తెర మరుగు అవుతున్న నేపథ్యంలో మునగపాకలో సూరిశెట్టి కుటుంబీకులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఉమ్మడి కుటుంబం లో సభ్యులు ఉద్యోగ, వ్యాపారాలరీత్యా దూరంగా ఉంటున్నప్పటికీ ఏడాదికి ఒకసారి వన సమారాధన పేరిట కలుసుకుని కుటుంబ బలం చాటుకుంటారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి అప్పలనాయుడు, సూరిశెట్టి కన్నారావు, సూరిశెట్టి రమణబాబు, నూకరాజు, సాయిరాం, దొరికినాయుడు, గోవింద తదితరులు పాల్గొన్నారు.



## తోటాడలో జోరుగా సభ్యత్వ నమోదు

అనకాపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త

తోటాడ గ్రామం లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా సాగడం అభినందనీయమని మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నార. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన దగ్గరనుండీ చంద్రబాబు నాయుడు వరకూ తెలుగుదేశం పార్టీ పేదవాళ్ల పక్షానే నిలబడిందని అన్నారు. కూడు.. గుడ్డ... నీడ... తెలుగు దేశం పార్టీ నినాదమని అన్నారు. గ్రామం లో సభ్యత్వాలకు మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం లో ఆవకాలువ చైర్మన్ జెకె నాయుడు, పి. మురళి, చదరం భాస్కర్ రావు, వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ పెంటకోట గణేష్, కాలువ డైరెక్టర్ పి. బాలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

## నర్సీపట్నం శ్రీ హర్ష ఎమర్జెన్సీ కేర్ ఆస్పత్రి వైద్యులు హర్ష, శారదా దేవి




**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ప్రస్తుతం గ్రామాలలో గ్రామీణ వైద్యుల అవసరం ఎంతైనా ఉందని బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్ ల అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొప్పన రామారావు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర పదేశ్ పేరిట ఉమ్మడి విశాఖ జిల్లా సమావేశం ఆ అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు బొప్పన లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సీపట్నం శ్రీహర్ష ఎమర్జెన్సీ కేర్ ఆసుపత్రి వైద్యులు శ్రీ హర్ష ఆకెళ్ళ, గైనకాలజిస్ట్ బి శారదా దేవి లు విచ్చేశారు. ఈ సందర్భంగా వైద్యులు హర్ష, శారదా దేవి లు మాట్లాడుతూ అత్యాధునిక వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో నర్సీపట్నంలో మొట్టమొదటిసారిగా వెంటిలేటర్ సదుపాయాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాలలో గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని ఎంతోమంది నిరుపేదలకు, ఆరోగ్య విషయంలో అవగాహన లేని మరి ఎంతో మందికి గ్రామీణ వైద్యులు అందుబాటులో ఉంటూ అందిస్తున్న సేవలు ప్రశంసించదగిందన్నారు. మన్య ప్రాంతంలో ప్రబలుతున్న మలేరియా, డెంగ్యూ, డయేరియా, గుండె, శ్వాస కోస సంబంధిత వ్యాధుల విషయంలో పాటించవలసిన విధానాన్ని వైద్యాధికారి హర్ష వివరించారు. అదే క్రమంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై శారదా దేవి గ్రామీణ వైద్యులకు వివరించారు. మారుమూల గ్రామాలలో సైతం ఈ విధంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులందరినీ ఈ సందర్భంగా అభినందించుకోవడం సంతోషకరంగా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు బొప్పన లక్ష్మణరావు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, నర్సీపట్నం డివిజన్ ల అధ్యక్షులు రాజేశ్వరరావు, అచ్చియ్య నాయుడు, పాఠశాలల ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు చింతపల్లి, జీకే వీధి, జీ మాడుగుల మండల అధ్యక్షులు రమణ, జయ కుమార్, కాసులమ్మ, అల్లూరి జిల్లా మహిళా కన్వీనర్ బి హెచ్ హైమావతి, తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ మోహన్ రావు, కోటనందూరు మండల అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కె రమణ, అధిక సంఖ్యలో బి హెచ్ ఎం పి ఏ సభ్యులు పాల్గొన్నారు.






# పోలవరం నిర్వాసితుల సమస్యలను గుర్తించండి

**సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్:**

**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని అధికారులతో పోలవరం నిర్వాసితుల సమస్యలు, సదుపాయాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో భూములు, ఇల్లు కోల్పోయిన వారి వివరాలు పై రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సమగ్రమైన సర్వే నిర్వహించాలని ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ భూములు కేటాయింపు వాటిపై వచ్చిన ఫిర్యాదులు, ఆర్ఆర్ కాలనీలలో సదుపాయాలు వచ్చిన ఫిర్యాదులు ఎన్ని వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టుపై వారం వారం సమీక్షిస్తామని పేర్కొన్నారు. బాధితుల వివరాలు సమస్యలు సేకరించి సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఏ సంవత్సరంలో భూములు సేకరించారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా . ఎం జె అభిషేక్ గౌడ, చింతూరు ఐటిడిఎ పిఓ అపూర్వ భరత్, రంపచోడవరం పిఓ ఐటిడిఏ కే .సింహాచలం, రంప చోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ,, పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభల జన సమీకరణలో పార్టీ నేతలు

**వి.ఆర్.పురం, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



రంపచోడవరంలో నేడు, రేపు రెండు రోజులపాటు జరుగనున్న సిపిఎం జిల్లా మహాసభలకు భారి జన సమీకరణ చేసే ఏర్పాట్లలో ఆ పార్టీ నేతలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే గ్రామ గ్రామాన పార్టీ శాఖ కార్యాదర్శులు, పార్టీ సభ్యుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన.భీమయ్య భవనంలో ఆ పార్టీ మండల నాయకులు పంకు.సత్తిబాబు అధ్యక్షతన, సిపిఎం జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ మాట్లాడారు. జిల్లా మహాసభల విజయవంతంలో పార్టీ నేతలు నిమగ్నమవ్వాలన్నారు.జిల్లాలోని ప్రజా సమస్యలను చర్చించి, భవిష్యత్ లో ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు జిల్లా మహాసభ వేదిక కానుందని అన్నారు. సమావేశంలో సిపిఎం మండల కార్యాదర్శి వర్గ సభ్యులు సోయం.చినబాబు, సున్నం.రాజులు, కారం.సుందరయ్య, మండల నాయకులు పోడియం.శ్రీరామ్మూర్తి, పూనెం.ప్రదీప్ కుమార్, తోడం.రాజు, తుర్రం.బాబురావు, కారం.సత్తిబాబు, వడ్లాది.రమేష్, కదల కొండారెడ్డి, గుండిపుడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, జల్లి.సత్యనారాయణ, చీరపు.తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు పోరాటం మరువలేనిది:

**రాష్ట్ర జి సి సి చైర్మన్,మాజీ మంత్రి,టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:**



**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం లో స్వాతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కై ఉద్యమం చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భం గా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో సర్దార్ వల్లభాయ్ కీలక పాత్ర పోషించారు అని దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారు అని 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు అని భారత రాజ్యాంగ సభ్యుడుగా ఉన్నాడు అని అలాగే రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల సభ్యుడు గా పని చేశారు అని దేశం కోసం బ్రిటిష్ వారితో చేసిన ఉద్యమం మరువలేనిది అని వారి ఉద్యమం ఫలితం గానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని అలాగే పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు స్వాతంత్ర ఉద్యమ తరహాలో పోరాటం చేశారు అని మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నారు అని పొట్టి శ్రీరాములు పోరాటం ఫలింతం గానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అని వారి త్యాగాలు మరువలేనివి అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మాజీ %+జజ% చైర్మన్ శెట్టి లక్ష్మణుడు ఎంపీటీసీ మహేశ్వరరావు సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి మాజీ ఎంపీటీసీ దేముడు మాజీ ఎంపీటీసీ నూకరాజు మాజీ సర్పంచ్ వెంకటరావు టీడీపీ నాయకులు త్రినాధ్ అచ్చి బాబు అశోక్ తదితరులు ఉన్నారు.

# గిరిజనులకు రగ్గులు పంపిణీ

**దుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మండలంలోని గుంటసీమ పంచాయతీ సరియవలస గ్రామంలోని సుమారు 50 మంది గిరిజనులకు ఆదివాసి గిరిజన సంఘం, శారద ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ నిరుపేద గిరిజనులకు ఇటువంటి సేవలను శారద ట్రస్ట్ అందించడం ఎంతో ఆనందదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు పి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, నాయకులు తిలక్, టి రామదాస్, కే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ:**



**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప మహనీయుడని అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 53 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలితంగా భాషా ప్రయత్నం రాష్ట్రాలు ఏర్పడ్డాయని కొనియాడారు. ఐటీడీఏ కార్యాలయంలో పరిపాలనాధికారి ఎం. హేమలత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు తాహసిల్దార్ వంజంగి త్రినాధ రావు నాయుడు, పరిపాలన అధికారి నాగరాజు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**పాడేరు డిగ్రీ కళాశాలలో:-**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టా అబ్బాయ్ ఆదేశాల మేరకు కళాశాలలో చరిత్ర విభాగము మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు సీనియర్ అధ్యాపకులు ఏ మురళీధర్ రావు కళాశాల సిబ్బంది పొట్టి శ్రీరాములు ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆని అన్నారు. ఈ వర్ధంతిని పురస్కరించుకొని చరిత్ర అధ్యాపకురాలు ఇవి జయలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ పోటీలు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి వైస్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

## నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను సన్మానం

**రైతుల పక్షపాతి ఎన్డీఏ ప్రభుత్వం: రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:**

**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కివర్ల గ్రామ పంచాయతీ లో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం బలపర్చిన కివార్ల బారికి కృష్ణమూర్తి అధ్యక్షులుగా కూడా జోగులు ఉపాధ్యక్షులు గా సభ్యులుగా పాంగి దారప్ప, కె.రామన్న దొర ఏకగ్రీవంగా ఎన్నికావడం తో వాళ్ళని అభినందిస్తూ పూలదండ శాలువాతో అధ్యక్ష, ఉపాధ్యక్ష మరియు సభ్యులను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి,టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ సన్మానించారు. అనంతరం రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలతో రైతు ఆర్థిక అభివృద్ధి ధ్యేయం గా పని చేస్తుంది అని రైతులకు ఉచిత విత్తనాలు భవిష్యత్తులో ట్రాక్టర్లు ట్రిలర్లు ఇరిగేషన్ ద్వారా చెక్ డ్యాం లు నిర్మించే విధంగా చేస్తామని త్వరలో పివిటీజి రైతులకు దుక్కి దున్ని కోవడానికి యేడ్లు ఇచ్చేందుకు సచివాలయం అగ్రికల్చర్ హార్టికల్చర్ ద్వారా పేర్లు తీసుకుంటున్నాం అని రైతు అభివృద్ధి సంక్షేమం ధ్యేయం గా ఎన్డీఏ ప్రభుత్వ పాలన ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ ఎంపీటీసీ దేముడు మాజీ ఎంపీటీసీ నూకరాజు మాజీ సర్పంచ్ వెంకటరావు టీడీపీ నాయకులు గణేష్ ఆచ్చిబాబు త్రినాధ్ తదితరులు ఉన్నారు.

## గురువులు లేని గురుకులం..

# విద్యార్థి అదృశ్యం..!

**పోలీసులకు ఫిర్యాదు- గాలిస్తున్న పాఠశాల యాజమాన్యం,తల్లిదండ్రులు**



**కొయ్యూరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ గురుకులాల్లోని అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు గత నెల రోజులుగా సమ్మె బాట పట్టడంతో, గురుకులాల్లో విద్యాబోధన నిలిచిపోవడమే కాక, విద్యార్థులను అదుపు చేసే గురువులు కరువై, ఏకంగా విద్యార్థులే చెప్పా పెట్టకుండా పాఠశాలను వీడుతున్నారు. కొయ్యూరు గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ (14) ఈ శుక్రవారం నుండి పాఠశాలలో అదృశ్యం అవడంతో ఇటు పాఠశాల యాజమాన్యం, అటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. విద్యార్థి అదృశ్య విషయమై కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాక, తమవంతుగా చుట్టుపక్కల అన్ని గ్రామాలలో, పాఠశాలల్లో వాకబు చేస్తున్నారు. కొయ్యూరు గురుకుల పాఠశాలలో 443 మంది విద్యార్థులకుగాను ప్రిన్సిపాల్ తో కలిపి 22 మంది ఉపాధ్యాయులు ఉండగా, వీరిలో ముగ్గురు రెగ్యులర్ ఉపాధ్యాయులు మినహా, మిగతా 19 మంది ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులే. ఈ 19 మంది గత నెల రోజులుగా పాఠశాలను వీడి, సమ్మె బాట పట్టిన విషయం విధితమే. అయితే పాఠశాలలోని 443 మంది విద్యార్థులను అదుపు చేయడం, ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులకు కత్తి మీద సాములా తయారైంది. ఈ క్రమంలో పుండు మీద కారం జల్లినట్టు విద్యార్థి అదృశ్యం అవడం పాఠశాల యాజమాన్యాన్ని మరింత కలవరపెడుతోంది. ప్రిన్సిపల్ మోహన్ తో సహా సిబ్బంది, అలాగే విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి ఆచూకీకై తీవ్రంగా శ్రమిస్తున్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు 7671973947, 9493684807 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని కోరుతున్నారు. కాగా విద్యార్థి స్వగ్రామం పాడేరు మండలం పాత పాడేరు అని పాఠశాల సిబ్బంది తెలిపారు.

**అవుట్సోర్సింగ్ సమస్య పట్ల ప్రభుత్వం స్పందించాలి :**

ఇదిలా ఉండగా గత నెల రోజులుగా గురుకులాల్లో అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు లేక విద్యాబోధన నిలిచిపోయినప్పటికీ, ఉన్నతాధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థి అదృశ్యానికి పరోక్షకంగా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వార్షిక పరీక్షలు దగ్గరవుతున్న వేళ ఇప్పటికైనా అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి గురుకుల పాఠశాలలు, కళాశాలలో విద్యా బోధనను పునరుద్ధరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



చింతపల్లి మేజర్ పంచాయతీ లో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దురియ పుష్పలత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 15, 1952 సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర సమరయోధుడిని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి అమరజీవిగా గౌరవించబడ్డారని అన్నారు. పొట్టి శ్రీరాములు సామాజిక న్యాయం దళితుల అభ్యున్నతి కోసం ఒక జ్ఞాపకంగా నిలిచారన్నారు. మహాత్మా గాంధీ ప్రభావంతో ఆయన ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా వంటి ఉద్యమాలలో పాల్గొని చురుకైన పాత్ర పోషించారని, అనేకమార్లు జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. నిస్వార్థ సేవ నిబద్ధత మూర్తీభవించిన ఆ మహనీయుని స్మరించుకోవడం ఎంతైనా ఆవశ్యకత ఉందని ఆమె ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, అంబేద్కర్, సింహాచలం, మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నేలరాలిన 'ధాన్యం'గింజలు.. ఆవేదనలో రైతన్నలు..!

**కొయ్యూరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ వరి ఆశాజనకంగా పండినప్పటికీ, కోత కోసే సమయానికి ధాన్యం గింజలు మొత్తం నేలరాలిపోయాయి. దీనితో చేతికి అందుతుందనుకున్న పంట మొత్తం నేల పాలవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఖరీఫ్ లో మండలంలో సుమారు 1900 హెక్టార్ల పైబడి విస్తీర్ణంలో రైతులు వరిని సాగు చేశారు. ఈ ఏడాది వ్యవసాయ శాఖ విత్తనాలు కూడా సకాలంలో అందించడంతోను, వర్షాలు ఆశాజనకంగా కురవడంతోనూ వరి దిగుబడి మెండుగా ఉంటుందని రైతులు ఆశపడ్డారు. అయితే కోత కోసే సమయానికి తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగానో, లేక సోకిన తెగుళ్ల కారణంగానో తెలియదు గాని వరి గింజలు మొత్తం నేల రాలిపోయాయి. మండలంలోని చాలా చోట్ల పొలాల్లో వరి గింజలు నేలరాలడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. తమకు



ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని మండలంలోని బట్ట పనుకుల పంచాయతీ, గన్నర్లపాలెం రైతు చదల రాజేశ్వరి తదితరులు కోరుతున్నారు. వరి వరి గింజలు నేలరాలిపోవడంతో కోతకూలీ తప్పడం లేదు, మరలా గింజలు ఏరివేత కూలి తప్పడం లేదని రైతులు మనస్థాపానికి గురవుతున్నారు.

### పర్యాటకులకు అందుబాటులోకొచ్చిన

# కృష్ణాపురం ఎకో టూరిజం ప్రాజెక్ట్

### పర్యాటకులు హర్షం.

**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో కృష్ణాపురంలో ఏర్పాటు చేసిన ఎకో టూరిజం ప్రాజెక్టును శనివారం నుంచి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అటవీ శాఖ రేంజ్ అధికారి బి .అప్పారావు మాట్లాడుతూ ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి సందర్శించే పర్యాటకుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ప్రకృతిని అమితంగా ఆస్వాదించే పర్యాటకులకు మంచి వసతులతో ఆదిత్య అందించాలని లక్ష్యంతో కృష్ణాపురం వద్ద గల ఫైన్ తోటల్లో ఎకో టూరిజం ప్రాజెక్టును ఏర్పాటు చేశామన్నారు. ఆరు ఎకరాల సీసాల విస్తీర్ణంలో ఒక టూరిజం ప్రాజెక్టును ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకుల కోసం క్యాంపెయింటెంట్లు, నాలుగు కిలోమీటర్ల ట్రెక్కింగ్ పాత్ ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం మరుగుదొడ్లు స్నానపు గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. దీనికిగాను ప్రవేశ రుసుము 30 రూపాయలు, పెద్ద టెంట్ కు 1200, చిన్న టెంట్ కు ఎనిమిది వందల రూపాయలుగా అదే నిర్ణయించినట్లు ఆయన వివరించారు. సందర్శనార్థం వచ్చే పర్యాటకులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ .ఎస్. ఓ. ఎస్ . వెంకటరావు, ఎఫ్బి ఓ ఎం .ఎం వెంకటరావు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు

### పాడేరు ఎమ్మెల్యే ఘన నివాళి:



**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

అమరజీవి పొట్టి శ్రీ రాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి పాడేరు ఎమ్మెల్యే,వైసిపి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఘనంగా నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన మహనుభావులు 1952 డిసెంబరు 15 నా ఆయన తన ప్రాణాలను అరిపించి, అఖిలాంధ్ర రాష్ట్ర విభజన చేశారు. పొట్టి శ్రీరాములు గారీ ఆత్మ ధైర్యం ఆయన చేసిన త్యాగం ప్రజాల కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఈ రోజు మనకు ప్రేరణ ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ పార్టీ పాడేరు మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కిల్లో కోటి బాబు నాయుడు, కూడ సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ పాంగి నాగరాజు, మినుములు కన్నపాత్రుడు, సరభ సూర్య నారాయణ,పార్టీ నాయకులు ఊర్వశి రాణి, బోనంగి రమణ, పాంగీ రాజేష్, అశోక్, అనిల్, రవి, వంతాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### తాజంగి రిజర్వాయర్‌ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శైలజనాథ్.

**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మండలంలోని తాజంగిమేజర్ పంచాయతీ , తాజంగి రిజర్వాయర్ను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాకే శైలజనాథ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తాజంగి డ్యాం రోప్ వే నిర్వాహకులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించి, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. తాజంగి రిజర్వాయర్ తనను అమితంగా ఆకట్టుకుందని, ఇక్కడ అందాలను ఆస్వాదించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడాల్, చింతపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల రాజేష్, చౌడుపల్లి పంచాయితీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గెమ్మెలి రామచంద్రరావు ఉన్నారు.


# త్యాగమూర్తులకు నివాళులు

**నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



ఆంధ్రుల ఆశయ సాధనకోసం తన జీవితాన్నే తృణప్రాయంగా త్యాగం చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ,విశ్రాంత ఉపాధ్యాయుడు,శ్రీపాద సత్యదేవ శర్మ అన్నారు.ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ల వర్ధంతి సందర్భంగా గ్రంధాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన పాల్గొని త్యాగమూర్తుల చిత్రపటాలకు నివాళులర్పించి వారు చేసిన సేవలను విద్యార్థుల కు తెలియజేశారు.ఆంధ్రోద్యమంలో శ్రీరాములు నిర్విరామంగా ఉద్యమించి ఆంధ్రుల చిరకాల వాంఛను నెరవేర్చారన్నారు. 13 ఆంధ్రమహాసభ ల్లో శ్రీరాములు కీలక పాత్రను పోషించారన్నారు .బాగ్ ఒడంబడిక లో ఆయన ప్రధాన భూమిక పోషించారన్నారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు పాల్గొని ఆంధ్రరాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలతో పాటు, సర్దార్ వల్లభ్ భాయ్ సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా,స్వాతంత్ర్య అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనంకావడానికి గట్టిగా కృషిచేసి సఫలుడైన ప్రముఖుడిగా పేరుపొందారన్నారు. జునాగఢ్ లాంటి సంస్థానాలను విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.నేటి తరం విద్యార్థులు ఆ మహనీయులలో ఉన్న దేశభక్తిని గ్రహించి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు.అనంతరం విద్యార్థుల కు పోటీలను నిర్వహించి బహుమతుల ను అందజేశారు .ఈ కార్యక్రమంలో రమణయ్యపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు.సి.హెచ్ .సతీష్ సిబ్బంది రమణమ్మ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## పొట్టు శ్రీరాములకు ఘన నివాళులు...



**నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఎస్. రాయవరం మండలం తహసీల్దార్ కార్యాలయం లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ నీరజ , మండల సర్వేయర్ మూర్తి . మణికంఠ , ఆఫీస్ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు పాల్గొన్నారు.

# బొర్రగుహలకు పోటెత్తిన పర్యాటకులు

**అనంతగిరి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలు కు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు.. శనివారం 7700 మంది గుహలను సందర్శించగా రూ. 6.30 లక్షల ఆదాయం వచ్చింది. ఆదివారం 7800 మంది గుహలను సందర్శించగా రూ.6.35 లక్షల ఆదాయం వచ్చింది పర్యాటకుల తాకిడితో రోడ్లు రద్దీగా మారాయి

### 19న మాదిగల సమస్యలపై

# ఏకసభ్య కమీషన్ కాకినాడ రాక...

### జిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి

**రాజవొమ్మంగి డిసెంబర్, 15, ప్రభాతవార్త**



మాదిగల సమస్యను తెలుసుకొనేందుకు ఈనెల 19 తేదీన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కు ఏకసభ్య కమీషన్ వస్తున్నట్లు ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు తెలిపారని, అందరూ తరలిరావాలని అల్లూరిజిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి పిలుపు నిచ్చారు. బ్రిటిష్ పరిపాలన నుండి మాదిగలు ఏజెన్సీ ప్రాంతంలో ఉండటం జరిగిందని బుజ్జి అన్నారు. ప్రభుత్వం ద్వారా మనకు రిజర్వేషను ఫలాలు పొందాలనే ఏకసభ్య కమీషన్ ముందు ప్రతీ మండలం నుండి హాజరయ్యి ఆధారాలతో తెలుప వలసిన అవసరం ఉందని బుజ్జి వెల్లడించారు.

## జడ్డంగి శివాలయం వద్ద పర్యాటకుల తాకిడి

**రాజవొమ్మంగి డిసెంబర్, 15, ప్రభాతవార్త**



ఆదివారం జడ్డంగి గ్రామ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద పర్యాటకులతో సందడి నెలకొంది. కాకినాడ జిల్లా కాట్రావులపల్లి, జగ్గంపేట ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామిని దర్శించుకొన్నారు. జలపాతాల ప్రాంతాల్లో భోజనాలను తయారు చేసుకొన్నారు. జలపాతాలలో స్నానాలు చేసి భోజనాలను చేసి జల్లుఘట్ట ప్రాంతం, ఆలయ ప్రాంతమంతా తిరిగి బయలుదేరి వెళ్లారు. ప్రతీ రోజూ శివాలయ ప్రాంతం పర్యాటకులతో తిరునాళ్ళలా ఉంటుంది. ఈకార్యక్రమంలో జగ్గంపేట సముద్ర గణేష్, శెట్టిపల్లి ప్రసాద్, కొట్టేటి శ్రీను, గుండముక్కల బ్రహ్మాజీ, మిత్రులు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండకు పోటెత్తిన పర్యాటకులు

**మేఘాల కొండపై ఎటు చూసినా పర్యాటకులే: తెల్లవారు జామునుంచి పర్యాటకుల సందడి:**



**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక ప్రదేశంగా ఖ్యాతి చెందిన మేఘాల కొండను సందర్శించడానికి వచ్చిన పర్యాటకులతో పోటెత్తింది.ఆదివారం సెలవు కావడంతో తెల్లవారుజాము నుంచే వేలాది గా పర్యాటకులు మేఘాల కొండకు రావడంతో కొండ%శీ%తా ఎటు చూసినా పర్యాటకుల సందడితో ఉత్సవంగా కనిపిస్తూ సందడిగా మారింది. వంజంగి మేఘాల కొండకు తెల్లవారు జాము నుంచే.మేఘాలను అలాగే మంచు మేఘాలను చీల్చు కుంటు వచ్చే సూర్య కిరణాల ప్రకృతి దృశ్యాలను తిలకించడానికి ఎంతో శ్రమించి చెమటలు పడుతూ కొండను చేరుకున్న పర్యాటకులు మంచు మేఘాల నుంచి వచ్చే సూర్యకిరణాలు ఆ ప్రకృతి అందాలను తిలకిస్తూ కష్టాన్ని మరిచిపోయి ఎంజాయ్ చేస్తున్న పర్యాటకుల ఆనందం వర్ణనాతీతం.మంచు మేఘాలను,సూర్యకిరణాల కాంతులను మేఘాల విడుతున్న సమయంలో దీవులను తలపించేలా కనిపించే కొండలు చూస్తూ పర్యాటకులు సెల్ ఫోన్లతో సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తూ ప్రకృతి ప్రసాదించే అందాలను తిలకిస్తూ తన్మయం చెందుతూ ఎంజాయ్ చేస్తున్నారు.పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో వంజంగి మేఘాల కొండ కు వెళ్ళే రహదారి పొడవునా వాహనాలు పర్యాటకుల మాదిరిగా బారులు తీరి ఉన్నాయి.వంజంగి మేఘాల కొండను ఆదివారం వేలాదిమంది రావడంతో పాడేరు పట్టణంలో ఉన్న హొటళ్ళు అన్నీ రద్దీగా మారాయి.అలాగే లాడ్జీలు, వంజంగి వద్ద ఉన్న టెంట్లు,రిసార్ట్స్ పర్యాటకులతో నిండాయి.శనివారం రాత్రి కూడా పర్యాటకులు ఫైర్ క్యాంప్ వేసుకుంటూ ఎంజాయ్ చేస్తూ నృత్యాలు చేస్తూ సందడి చేసారు.

## వైభవంగా దుర్గాదేవి ఆలయం

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**- సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు**

**- వేద పండితుల మంత్రో ర్చనలతో ధ్వజస్తంభ ప్రతిష్ట**



**కూనవరం డిసెంబర్, 15, ప్రభాతవార్త**



కూనవరం దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే వందలాది మంది భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. ఒకవైపు వేద పండితుల మంత్రోర్చనలతో, మరోవైపు హెూమం నిర్వహిస్తూ ఉదయం 8:30 నిమిషాలకు ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడం జరిగింది. వేలాది మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. గత రెండు రోజులుగా హెూమాలను నిర్వహించడం జరిగింది. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంకు సుదూర ప్రాంతాల్లో ఉన్న పుట్టింటి ఆడపడుచులు తరలి రావడంతో గ్రామంలో కొత్తశోభ సంతరించుకుంది. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భవానీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మహా అన్నప్రసాదం...**

ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సుమారు 3 వేల మంది భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్య%శీ% కలగకుండా విస్తృత ఏర్పాట్లు నిర్వహించారు.

## మేము వైసీపీ సభ్యులే సుమీ.. అబద్ధాలేమీ..?

### కించవానిపాలెం నీటి సంఘం నూతన సభ్యులు స్పష్టం

**కొయ్యూరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



తామంతా వైసిపి అభిమానులమని, వైసిపి ఎంపీపీ బడుగు రమేష్ బాబు కనుసన్నల్లోనే తామంతా నీటి సంఘం సభ్యుల ఎన్నికల్లో పాల్గొని ఏకగ్రీవంగా గెలుపొందామని మండలంలోని కించవానిపాలెం నీటి సంఘం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు స్పష్టం చేశారు. ఈనెల 14న జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో భాగంగా మండలంలోని కించవానిపాలెం నీటి సంఘం ఎన్నికలలో కూటమి ప్రభుత్వం గెలిచిందని కొంతమంది టీడీపీ నేతలు అబద్ధపు పత్రికా ప్రకటనలు ఇవ్వడంపై నీటి సంఘం నూతన సభ్యులు ఇలా స్పందించారు. ఎంపీపీ బడుగు రమేష్ బాబు స్వగ్రామమైన కించవానిపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం గెలిచిందని అబద్ధపు పత్రిక ప్రకటనలు ఇచ్చేస్తే అబద్ధం నిజమవుతుందా? అని కమిటీ సభ్యులు ప్రశ్నించారు. గ్రామంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో గెలిచిన తామంతా ఒక చైర్మన్,ఒక వైస్ చైర్మన్, నలుగురు డైరెక్టర్స్ కూడా కార్యకర్తలమని,అంతకన్నా ఎక్కువగా ఎంపీపీ బడుగు రమేష్ సన్నిహితులమని, రాష్ట్రం మొత్తం వైసిపి నీటి సంఘం ఎన్నికలు బహిష్కరించినప్పటికీ మండలంలోని కించివానిపాలెం గ్రామంలో ఎటువంటి కూటమి నాయకులు గ్రామానికి సందర్శించలేదన్నారు. ఎన్నికలని ప్రచారం చేయలేదన్నారు. అయినప్పటికీ కించవానిపాలెం నీటి సంఘం ఎన్నికలలో కూటమి గెలిచిందని ప్రత్యేక ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా, ఆశ్చర్యకంగా సిగ్గుగా అనిపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దల మన్నలను పొందడానికి అబద్ధపు ప్రకటనలు ఇవ్వవద్దని నీటి సంఘం చైర్మన్ నత్తూరి కన్నయ్యమ్మ, వైస్ చైర్మన్ పప్పుల సోములు, డైరెక్టర్లు ఎలుసూరి బాలయ్య, ఏలూసూరి సన్యాసిరావు, లోచల పొట్టయ్య, గోకిరి సీతమ్మ హితవు పలికారు.

## నీటి సంఘాల ఎన్నికలను స్వాగతిస్తున్నాం.

### సి.పి.ఎం .జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్.



**చింతపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికలను తాము స్వాగతిస్తున్నామని అదే సందర్భంలో సాగునీటి చెరువుల మరమ్మత్తుల నిమిత్తం వచ్చిన నిధులను సద్వినియోగం చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్యపడాల్ హెచ్చరించారు. చింతపల్లి మండలంలో చింతపల్లి పంచాయతీకి చెందిన ఒక గిరిజన రైతు వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏడాది రైతు సహాయ నిధి ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆరోపించారు. రైతులకు ప్రభుత్వం సరైన ధైర్యాన్ని ఇవ్వలేకపోతుందని పంటల కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ ఏర్పాటు చేయలేక పోవడం వల్ల దళారీలకు రైతులు అమ్ముకొనే పరిస్థితి ఉందన్నారు. రకాన్ని బట్టి పండించిన ధాన్యానికి ఒక్కో రేటు ఉంటుందని అయినప్పటికీ ప్లాస్టిక్ కవర్లలో ఒకే రేటుకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతోపాటు నిన్న జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలను స్వాగతిస్తూనే, నిధులు దుర్వినియోగం కాకుండా ఖర్చు పెట్టి రైతులకు నీరుని అందుబాటులోకి తేవాలని అన్నారు. గడిచిన 15 సంవత్సరాల కాలం నుంచి రిజర్వాయర్లను లక్షల రూపాయలు వచ్చినప్పటికీ ఆయకట్టు నీరు అందక గిరి రైతులు వానల కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఎదురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన వెన్నుదన్నుగా ఉంది అన్యాయం జరిగితే రైతులను కదిలించి పోరాటానికి సిపిఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు మజ్జి రాంబాబు, రైతులు పాల్గొన్నారు.


### వంద కేజీల గంజాయితో ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్ - వాహనం సీజ్



**పాడేరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

ఆదివారం సాయంత్రం పెదబయలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కొల్లి రమణకి అందిన ముందస్తు సమాచారం మేరకు పెదబయలు మండలం అడుగులు పుట్టు పంచాయితీ, సంపంగి పుట్టు జంక్షన్ వద్ద పెదబయలు పోలీస్ సిబ్బంది వాహనములు తనిఖీ నిర్వహించారు.వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా వైపు నుండి రూడ కోట మీదుగా ఒడిస్సా లోని కోరాపుట్ బైలగుడ వైపుగా గంజాయి లోడుతో ఓడిస్సా రిజిస్ట్రేషన్ కార్ వెళుతుండగా కారును పోలీసులు తనిఖీ చేసారు.ఈ తనిఖీల్లో కారులో సుమారు 100 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టు బడ్డారు.గంజాయితో మల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ బ్లాక్,బడపదర్ పంచాయతి పనస గోంది గ్రామానికి చెందిన బుదుర కిలా, మాల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ బ్లాక్,బర్ద బంద బాధపడగ్రామానికి చెందిన సింగు కిల అనే ఇద్దరు నిందితులపై ఎన్ డి పి ఎస్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు ఎస్ ఐ రమణ తెలిపారు.నిందితులు ఇద్దరినీ జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించినట్టు ఎస్ఐ రమణ తెలిపారు.అలాగే గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కారును సీజ్ చేసారు.

### భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు



**చింతూరు, డిసెంబర్, 15, ప్రభాతవార్త**

తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆత్మార్పణ చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని చింతూరు ఐటిడిఏ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగాలను కొని ఆడారు. డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపక బృందంతోపాటు ప్రధానాచార్యులు రత్నమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. చింతూరు ఐటిడిలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఆ.. సర్పంచ్‌పై పువ్వుల వర్షం కురిపించిన గ్రామస్తులు...

**నక్కపల్లి, డిసెంబర్, 15, ప్రభాతవార్త**



ఒక చిన్న గ్రామాన్ని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఆ సర్పంచ్ గ్రామస్తులు ప్రజాప్రతి నిధులు అధికారులు సహకారంతో ఉత్తమ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా తీసుకొని దేశ రాజధాని నుంచి గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఆ గ్రామస్తులు ఆనందానికి అద్దుల్లేకుండా పోయాయి.. మా సర్పంచ్ రెడ్డి వరహాలు గ్రామ కీర్తిని దేశ రాజధాని కి చాటి చెప్పే విధంగా పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలకాలని ఉద్దేశంతో ఎదురు వెళ్లి ఆయన పై పూల వర్షం కురిపించారు. గ్రామస్తుల ఆప్యాయత అనురాగాలు చూసినా ఆయన ఒక్కసారిగా కన్నీరు పరవంతమయ్యారు. నా జీవితంలో ఇటువంటి రోజంటూ ఉంటారని ఊహించలేదని దానికి ప్రధాన సూత్రధారులు పాత్రధారులు గ్రామ ప్రజలు అయితే అందుకు సహకరించిన మండల స్థాయి, గ్రామస్థాయి, జిల్లా స్థాయి అధికారులేనని దీనితోపాటు ప్రోత్సాహం ఇచ్చిన గ్రామ ప్రజాప్రతినిధులు అని చెప్పారు. గ్రామంలోకి స్వాగతించారు. ఇదే స్ఫూర్తితో మరింతగా పని చేస్తానని సర్పంచ్ రెడ్డి వరహాలు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## అమరజీవికి ఘనంగా వర్ధంతి నివాళులు



గరివిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకుని ఆదివారం గరివిడిలో పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో గల పుణ్యజీవి విగ్రహాలు వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అమరజీవి విగ్రహాలుకి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక రైల్వే వంతెన దిగువ ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య, వర్తకుల సంఘాల నేతృత్వంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎస్.ఎస్ గుప్తా, ఆర్యవైశ్య వర్తక సంఘ నాయకులు ఎస్.వెంకటరాజు, సతీష్, బి.కోటి, సత్యారావు, వాసు, మోహనరావు, ప్రాదేశిక సభ్యుడు యడ్ల సూర్యారావు తదితరులు పుణ్యజీవి శ్రీరాములుకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా తాటిగూడ ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరజీవి ఆత్మార్పణ దినం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి మండల విద్యాశాఖాధికారి దుర్గాసి అప్పన్న, హెచ్.ఎం ఎ.సత్యశ్రీనివాస్, సిఆర్పీ డి.కన్నయ్య ఉపాధ్యాయులు బి.మెక్షర్ శ్రీలత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కొండపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దిన కార్యక్రమంలో విద్యాశాఖాధికారి జి.అప్పన్న, ఉపాధ్యాయులు, జి.రామకృష్ణ, బడిగంఇ బంగార్రాజు, వై.వాసుదేవరావు తదితరులు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి ఆలయ ప్రాంగణలో గల శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి అమరజీవిని స్మరించుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి 58 రోజులు నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన దన్యజీవి, పుణ్యజీవి, అమరజీవి, పొట్టి శ్రీరాములు అని వక్తలన్నారు. బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి, తెలుగు ప్రజల ఆరాధ్య వ్యక్తి అని పొట్టి శ్రీరాములుని కీర్తించారు.

## ప్రత్యేక గిరిజన పంచాయతీ ఏర్పాటు చేయాలి

శృంగవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త




మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ రెండుగా విభజించి ఒక ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత గిరిజనుల నుంచి వినతులు వెల్లివెత్తుతున్నాయి. అయితే ఈ వినతులు ఇప్పటివి కావు చాలా ఏళ్ళు నుంచి గిరిజనులు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మూల బొడ్డవర పంచాయతీ ఏర్పడిన ప్రారంభంలో ఒక రకంగా గిరిజన పంచాయతీ అనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే పంచాయతీ ఏర్పడిన సమయంలో 98 శాతం పైగా గిరిజనులే నివసించేవారని తెలుస్తుంది. ఆ తరువాత క్రమ క్రమంగా గిరిజనేతరులు ఉద్యోగరీత్యా కొందరు అలాగే వ్యాపారరీత్యా మరికొందరు పంచాయతీలో అడుగు పెట్టారు. దీంతో కాలక్రమేనా ఉద్యోగ, వ్యాపారస్తులు తదితరులు పంచాయతీలో భూములు కొనుగోలు చేసి పక్కా గృహాలను ఏర్పాటు చేసుకుని స్థిర పడ్డారు. తరువాత కాలంలో పంచాయతీలో గిరిజనేతరల ప్రజల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ పంచాయతీలో జనాభా అలాగే ఓటర్ల ప్రాతిపదికన చూసినా ఇప్పటికి గిరిజన కుటుంబాలు, ఓటర్ల సంక్య కూడా వారే ఎక్కువగా ఉన్నారు. దీంతో ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని గిరిజనుల నుంచి వినతులు ఊపందుకున్నాయి. పంచాయతీలో మొత్తం 16 గ్రామాలు ఉన్నాయి. సుమారు 4,700 మంది జనాభా ఉన్నట్లు తెలుస్తుంది. ఇక 2,900 వేల మంది పైగా ఓటర్లు ఉన్నారు. ఇందులో సుమారు రెండు వేల మంది గిరిజన ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక గిరిజనేతరులైన మిగిలిన వివిధ కులస్తులకు సంబందించిన సుమారు 900 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం మరి ఈ విధంగా చూస్తే మూలబొడ్డవర పంచాయతీని రెండు పంచాయతీలుగా విభజించి ఒక ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. నిబంధనల ప్రకారం ఐదువందల మంది జనాభా కలిగిన గ్రామాన్ని ఒక కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తుంది. మరి ఎన్నోఏళ్ళు నుంచి మూల బొడ్డవర పంచాయతీలో ఉన్న పలువురు గిరిజనులు ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని చేస్తున్న వినతులపై ప్రజాప్రతినిదులు సంబందత అధికారులు స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఏ మేరకు చర్యలు చేపడతారో చూడాల్సిందే.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

విజయనగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి



పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని, వారి త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినంను నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు జ్యోతి ప్రజ్వలనం చేసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా రాష్ట్రమంతటా జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రా ష్ట్రం కావాలని పోరాటం చేసి మనకు ప్రత్యేక గుర్తింపును తేవడంతో పాటు ప్రాణ త్యాగం కూడా చేసిన దేశ భక్తుడని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని, ప్రతి విద్యార్థి వారి జీవిత చరిత్రను తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, బి.సి సంక్షేమాధికారి పెంటోజీరావు, డీఈఒ మాణిక్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.అండ్.బి అధికారులు ఎక్కడ మీ చిరునామా!



చీపురుపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

పట్టణ ప్రధాన కేంద్రంలోని ప్రదాన రహదారి రోజు రోజుకి యథేచ్ఛగా అక్రమణకి గురవుతున్నప్పటికీ సంబందిత అధికారులు గాని, పాలకులుగాని, పట్టించుకోవడం లేదంటూ పలువురి నుంచి విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు అక్రమణకు గురి కావడంతో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల కారణంగా చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. చీపురుపల్లి పట్టణంలో శివారు నుంచి ఆంజనేయపురం ప్రాంతం సరిహద్దు నుంచి చీపురుపల్లి నుంచి రాజాం పోయే ప్రధాన రహదారి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వరకు యథేచ్ఛగా అక్రమణలకు గురి కావడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 50 అడుగుల వెడల్పు మేర రహదారి ఉన్నప్పటికీ రోడ్డునకు ఇరువైపులా ప్రదాన కాలువలు నిర్మాణం జరిగినప్పటికీ కాలువలపైన సిమెంటు కప్పులు వేసి మరి రోడ్డును ఆక్రమించుకుని పలువురు వ్యాపారస్తులు యథేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాలువల పైన పలకలు వేయడంతో పాటు రహదారిని కూడా అక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో 50 అడుగుల రహదారి మధ్యలో డివైడర్ కూడా కలిగి ఉండటంతో 30 అడుగులకి పరిమితం కావడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారస్తులు తమ వ్యాపార సౌలభ్యం కోసం రోడ్డును అక్రమించుకుని షాపులలో ఉంచాల్సిన సామాగ్రిని రోడ్డుపైనే ఉంచి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికి రహదారి పక్కనున్న కాలువపై పలకలు వేసి వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకున్నప్పటికీ సంబందిత ఆర్.అండ్.బి అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పలకలతో రోడ్డని ఆక్రమించడంతో షాపులకు వచ్చే కొనుగోలుదారులు సైతం తన వాహనాలను రోడ్డు పక్కనే ఉంచడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ ప్రదాన రహదారిలో ట్రాఫిక్ సమస్య కూఆ అధికమవుతుందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా చీపురుపల్లి వంశీ విష్ణు థియేటర్ జంక్షన్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రోడ్డు పక్కన గల ప్రదాన కాలువలు కనిపించకుండా సిమెంటు పలకలతో కప్పేయడంతో రోడ్డు కూడా అక్మణకి గురి కావడంతో వాన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా కబ్జాకు గురైన రోడ్డు కారణంగా రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల నివారణ పట్ల పోలీస్ అధికారులు కూడా దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. పాలకులు సైతం ఆక్రమణ గురైన రహదారితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పట్ల దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## పొట్టి శ్రీరాములు ఓ మహోన్నత వ్యక్తి : మంత్రి

సాలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర అవతరణ కోసం అమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్త పొట్టి శ్రీరాములని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆమె చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకమైన రాష్ట్రం రావాలని ప్రాణాలను సైతం లెక్క చేయకుండా 53 రోజులు నిరాహారదీక్ష చేసి ప్రాణాన్ని అర్పించి తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. అంతేకాకుండా ప్రజల స్వేచ్ఛ కోసం భవిష్యత్ కోసం నిరంతరం ఆలోచించిన పొట్టి శ్రీరాములు మహా త్యాగమూర్తి అని కొనియాడారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, నిమ్మాది చట్టి, అముదాల పరమేష్, పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి

కురుపాం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



వాహనాలు నడిపి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు అన్నారు. ఆదివారం కురుపాం సమీపంలో గల మూలగూడ సెంటర్ వద్ద ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తమ వాహనానికి సంబందించిన రికార్డులతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల దాని ఉపయోగంపై వివరించారు. అలాగే కారులో ప్రయాణించినప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొనా న్నరు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు, వల్లబాయ్ పటేల్ వర్ధంతి





పార్వతీపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుక కారణభూతుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. భారతదేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్‌పటేల్ అని కలెక్టర్ కొనియాడారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు, వల్లబాయ్‌పటేల్ వర్ధంతి కార్యక్రమం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర పాల్గొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగుభాషకు కొత్త అర్థం చెప్పిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములన్నారు. తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహారదీక్ష చేసి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ బోదించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన వమానీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా బి.సి సంక్షేమ శాఖాధికారి ఎస్.కృష్ణ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు జి.శ్రీరామమూర్తి, సి.హెచ్. రాదాకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ మలుపులు ప్రమాదానికి పిలుపులు

పాచిపెంట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



పాచిపెంట నుంచి పి.కోనవలస చెక్‌పోస్టు వరకు ఆర్.అండ్.బి రహదారిలో ఉన్న మలుపులు ప్రమాదానికి పిలుపులని పలు వాహనదారులు వాపోయారు. ఈ రహదారి గుండా నిత్యం ద్విచక్ర వాహనాలు ఆటోలతో లారీలు ప్రయాణిస్తుంటాయి. రహదారి ఇరువైపులా ఉన్న చెట్టు చుట్టూ పొదలు దట్టంగా ఉండటం వల్ల వచ్చే పోయే వాహనాలకు మలుపులు దగ్గర ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి ఆర్.అండ్.బి ఇంజనీరింగ్‌శాఖ పర్యవేక్షణలో ఉంది. పాచిపెంట దన్నాళ్ల జోరు మలుపు, పి.కోనవలస జంక్షన్ వరకు ఉన్న మలుపులు అధికంగా ఉండటంతో నిత్యం ప్రయాణించే ద్విచక్ర వాహనాలు ఆటో వాహనదారులు ఎప్పుడు ఏ సంఘటన జరుగుతోందనని బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడుపుతున్నామన్నారు. సంబంధిథ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్టు పొదలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల

మక్కువ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



గిరిశిఖర గ్రామమైన బాగుజోల పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల సమయంలో విద్యార్థుల పైన ఎప్పుడు ఏ పెచ్చు పడుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షం కరిసిన సమయంలో పాఠశాల భవనం మొత్తం నీళ్లు కారిపోయే పరిస్థితి ఉందని, పాఠశాలను ఇప్పటికైనా మరమ్మతు చేయించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అపూర్వ విద్యార్థుల కలయిక ... గురువులకు ఘన సత్కారం

గజపతినగరం, డిసెంబరు 15 ప్రభాతవార్త



వాళ్లంతా 1994-99 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు. సరిగ్గా పాతిక సంవత్సరాల పూర్తయిన సందర్భంగా తామంతా ఒక చోట కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకు తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలనే వేదికగా చేసుకున్నారు. అనుకున్న ప్రకారం ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వేదికగా చేసుకుని తమ జ్ఞాపకాలను, బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ ఒకరిని చూసి ఒకరు మురిసిపోయి ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ ఆనంద డోలికల్లో మునిగితేలారు. అప్పుడే వేదిక వద్దకు వచ్చిన తమ గురువులు, అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు అల్లు అప్పలస్వామి మాస్టార్ని తొలి వేద మం త్రోచ్చరణల నడుమ ఆహ్వానం పలుకుతూ వేదికపైకి తీసుకువెళ్లారు. అలాగే మిగతా అప్పటి ఉపాధ్యాయులు మర్రాపు వేణు, మాస్టర్, పద్మావతి, భాష టీచర్, దైవ కృప వరలక్ష్మి, కాసులమ్మ, రామారావు, భాను ప్రకాష్, సురేష్ మాస్టార్లను కూడా వేదమంత్రాలు నడుమ వేదికపైకి తీసుకువెళ్లారు. అనంతరం తమ గురువులను ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. తమ శిష్యులు పాతిక సంవత్సరాల తర్వాత తమకు గుర్తుపెట్టుకుని ఈ విధంగా సత్కరించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని సభలో తమ అభిప్రాయాలను గురువులు వ్యక్తం చేశారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

లక్కవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని జమ్మాదేవిపేట కేంద్రంగా పని చేస్తున్న మహాత్మాజ్యోతిబా పూలే బిసి బాలికల పాఠశాలలో ఆదివారం ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని ప్రిన్సిపల్ యు. విజయ్‌కుమార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొన్ని నిముషాలు మౌనం పాటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు బాషా మాట్లాడే వారి కోసం ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అమరణ నిరాహారదీక్ష చేసి ఏ విధంగా ప్రాణాలు విడిచింది విద్యార్థినీలకు వివరించారు. కొత్తవలస మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో గెలుపొందిన వై యశస్విని, వి.లతశ్రీ, కీర్తనలను ప్రిన్సిపాల్ అభినందించారు.


## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు డిపిఎం ఆనంది

లక్కవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యవంతమైన పంటలు ప్రకృతి వ్యవసాయంతో మాత్రమే సాద్యం అని ఈ సాగుద్వారా రైతులకు గిట్టుబాటు అయి మేలు జరుగుతుందని విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎం.ఆనందరావు లక్కవరపుకోట మండలం లింగంపేట యూనిట్లో అలాగే చందులూరు యూనిట్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సంబందించిన ఏటిఎం మోడల్ ఎ.గ్రేడ్ మోడల్‌లను ఆదివారం విజిట్ చేయడం జరిగింది. అదేవిధంగా అపరాల్లో వేసిన అంతర పంటలు, కాయగూరంలో వేసిన అంతర పంటలను కూడా పరిశీలించడంతో పాటు వాటికి సంబందించిన సూచనలు, సలహాలు రైతులకు ఇవ్వడం జరిగింది. చందులూరు గ్రామంలో వేరుశెనగ పంటలను పరిశీలించి రైతులకి ప్రదాన పంటలలో అంతర పంటలు, ఎర్రపంటలు వేయడం వల్ల ప్రదాన పంట ఆదాయంతో పాటు అంతర పంట ద్వారా కొంత ఆదాయం పొంది ప్రదాన పంటకు పెట్టుబడిగా పెట్టవచ్చునని ఎర్ర పంటలు వేయడం వల్ల పంటకు ఆశించే చీడ, పీడలను నివారించవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ఎ వరప్రసాద్, ఎం.టి కోటిబాబు, ఈశ్వరరావు, ఎల్.ఒ.సి బి.జానకి, బి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభను నిరూపించుకోవాలి

శృంగవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. ఎస్.కోట ప్రభుత్వ బాలికల హైస్కూల్లో ఆదివారం సుపద సేవా సంఘం ఆధ్వర్యంలో సుపద ప్రతిభ పోటీ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొని పరీక్షలలో మంచి ప్రతిభను కనబరిచిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొత్తం 500 మంది విద్యార్థులు ప్రతిభ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ పరీక్ష నిర్వాహకులు శ్రీవారి వర్మ, బాస్కరశర్మ, మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్‌నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, పట్టణ ఉపాధ్యక్షుడు పి.సాయిరాం, ఐటిడిపి ఉపాధ్యక్షుడు ఎ.చెల్లయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ రాజేంద్ర తదతరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జరజాపుపేటలో చెరువు గర్భం ఆక్రమణ తొలగింపు

నెల్లిమర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త :



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలోని సర్వే.నం. 100లో సుమారు 2 సెంట్ల ప్రభుత్వ చెరువు గర్భం ఆక్రమణను రెవెన్యూ అధికారులు ఆదివారం తొలగించారు. ఈ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకుని శాశ్వత నిర్మాణాలు ప్రారంభిస్తున్న విషయాన్ని తహసీల్దార్ బి.సుదర్శనరావు తెలుసుకుని తక్షణ మే ఆక్రమణలను తొలగించాల్సిందిగా ఇచ్చిన ఆదేశాల మేరకు విఆర్ఓ సౌజన్య, సర్వేయర్ తుమ్మ్మ అశోక్ పునాది నిర్మాణాలను ధ్వంసం చేశారు. అలాగే ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుదర్శనరావు గ్రామానికి వచ్చి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు గర్భాలను, వాగులు, వంకలను పూడ్చడం గాని, ఆక్రమించడం గాని చేయరాదని తెలిపారు. ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, పా ండ్రంకి సత్యనారాయణ, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్మ్మ వెంకటరమణ, ఆర్ఐ వేణు, విఆర్ఓ సౌజన్య, సర్వేయర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### సినిమా థియేటర్ ఆకస్మిక తనిఖీ

అలాగే తహసీల్దార్ నెల్లిమర్లలోని సాయి సుభద్ర సినిమా థియేటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. రేట్‌లను అడిగి తెలుసుకున్నారు. థియేటర్‌లోని వసతులతో పాటు మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చర్యలు తప్పవని అన్నారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయించరాదని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆర్ఐ వేణు, విఆర్ఓ రెడ్డి గోవింద్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బద్దంగా సాగునీటి ఎన్నికలు

శృంగవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ప్రజాస్వామ్య బద్దంగా సాగునీటి ఎన్నికలు జరిగాయని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 85 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయన్నారు. ఇందులో 75 అధ్యక్ష, ఉపాధ్యక్ష మెంబర్లు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మరో ఏడు సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. ప్రజా బలంతో పాటు బలమైన నాయకులు కార్యకర్తలు ఉండటం వల్ల సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా టీడీపీ పార్టీ సొంతం చేసుకుందన్నారు. రైతులకు టీడీపీ పార్టీ ఎప ఉపడు అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుడు, మెంబర్లు రైతులు సద్వినియోగం చేసుకుంటూ నియోజకవర్గంలో ఎక్కడ నీటి కొరత లేకుండా రైతు సంక్షేమం కోసం పని ఏయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల అద్యక్ష, ఉపాధ్యక్ష మెంబర్లకు కోళ్ళ అభినందనలు తెలిపారు.

## అన్నా క్యాంటీన్ కోసం పేదలు ఎదురు చూపులు

సాలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :



గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అన్నా క్యాంటీన్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పట్టణ ఎమ్మార్ కార్యాలయం ఎదురుగా మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి కొన్ని నెలలు గడుస్తుంది. అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభిస్తారని పేద ప్రజలు తమ ఆకలి తీరుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అలాగే ఇతర గ్రామాల నుంచి తహశీల్దార్ కార్యాలయం పనులపైనే వచ్చే ప్రజలు ఐదు రూపాయలకే క్యాంటీన్ భోజనం అందుబాటులో ఉంటుందనుకున్నా వారికి నిరాశే మిగులుతుంది. అందుకే అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసే చర్యలు మంత్రిమ్మ తీసుకోవాలని తమ ఆకలి తీర్చాలని పేద ప్రజలు కోరుతున్నారు.

## పార్కు స్థలం అభివృద్ధికి ఆనంద్‌కుమార్ నిర్ణయం

### స్వంత సొమ్ము వెచ్చించేందుకు అంగీకారం



నెల్లిమర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త :

తన స్వంత నిధులతో గాంధీనగర్ కాలనీలోని పార్కుస్థలాన్ని అభివృద్ధి చేయనున్నట్లు టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ కాలనీలోని పార్కు స్థలంలో సుమారు 300 అడుగుల పొడవుగల ప్రహారీ గోడ నిర్మాణానికి, రెండు గేట్లు ఏర్పాటుకు, తాగు నీటి కోసం బోరు ఏర్పాటుకు ఆనంద్‌కుమార్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆ స్థలంలో ఆదివారం ఉదయం భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల అభివృద్ధికి తాను పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తోడ్పాటును అందిస్తానని అన్నారు. పార్కు స్థలంలో ప్రహారీ గోడ నిర్మిస్తే ఆక్రమణలకు తెర పడుతుందని అన్నారు. పార్కు స్థలాన్ని కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, మజ్జి ఆదినారాయణ, బయిరెడ్డి కళ్యాణ్‌చక్రవర్తి, బూసురోతు శ్రీను, కొత్తకోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

గజపతినగరం, డిసెంబరు 15 ప్రభాతవార్త :



అమరజీవి పొట్టి శ్రీరాములు 75 వ వర్ధంతి కార్యక్రమాన్ని గజపతినగరం సచివాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నరవ కొండమ్మ, పంచాయతీ కార్యనిర్వాహక అధికారి పి.జనార్ధనరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. అలాగే గజపతినగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి మోహనరావు శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## దేవాదాయ శాఖా మంత్రి ఆనంతో అశోక్ గజపతి భేటీ

విజయనగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి



దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ ఒడ్డిని ఆదివారం విశాఖలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు కలిశారు. శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ పనులు, దేవాదాయ శాఖకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించారు.

## ఈ నెల 18న ఉరుసు మహోత్సవం

విజయనగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని కోట్లమాదప్పవీధిలో వెలసి ఉన్న హజరత్ సయ్యద్ దరియాఖాన్ బాబా అవులియా గంధ ఉరుసు మహోత్సవాలను ఈ నెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు దరియాఖాన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ఉరుసు నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూరి చేశామని తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బాబాదర్గాలో ప్రత్యేక ఆద్యాత్మిక కార్యక్రమాలను జరుపుకొని అనంతరం అన్ని మతాలకు బారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి భక్తులందరూ తప్పక హాజరు కావాలని వారు కోరారు.

## గుట్టుగా తరలించాలనుకున్నారు... పోలీసుల చేతికి చిక్కారు

### గంజాయితో ఇద్దరు అరెస్ట్



మెళియాపుట్టి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శనివారం మెలియాపుట్టి పోలీసులు పట్టుకున్నారు. సీఐ రామారావు, మెలియాపుట్టి ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు ఒరిస్సా అడవ గ్రామానికి చెందిన జోసెఫ్ బీర్, అదే విధంగా బీహార్‌కు చెందిన అఫ్రోజ్ అలం అనే ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తూ మెలియాపుట్టి మహేంద్ర తనియ బ్రిడ్జి వద్ద పోలీసులకు దొరికారు. వీరు ఒరిస్సాలోని నువాగోడో గ్రామం నుంచి మహారాష్ట్రకు తరలించే క్రమంలో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి 22.12 కిలోల గంజాయి, 48 వేల రూపాయల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. వారిరువురిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును తక్షణమే రద్దు చేయాలి : సిర్ల ప్రసాద్




కొత్తూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును వెంటనే రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం నివగాంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 1995 సంవత్సరంలో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌ను గతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లకు లీజుకు ఇవ్వడం జరిగిందని, చాలా అన్యాయమని ఆర్టీసీ జోనల్ అధికారులు, జిల్లా అధికారులు ఈ విషయమై జోక్యం చేసుకుని ఈ లీజును రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రజల మద్ధతుతో ఈ ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని సూచన ప్రాయంగా హెచ్చరికలు చేశారు. అనంతరం ఈ విషయమై స్థానిక ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపడుతున్నామని ఆర్టీసీ అధికారులు, జిల్లా అధికారులను కలిసి వీటిని సమర్పిస్తామని ఆయన అన్నారు. ఈ కాంప్లెక్స్ లీజును తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తలతంపర నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



కంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

కంచిలి మండలం తలతంపర పంచాయతీలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా దిక్కల గోపి, వైస్‌ఛైర్మన్‌గా బెందాళం కన్నయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బొడ్డ కిరణ్, దిక్కల దామోదర్, బల్లెడ శ్రీను, మాదిన రమణ, పూర్ణ, నీలంబర్, ఫణీంద్ర పాల్గొన్నారు.

## నారు జనార్ధనరావుకు ఘన సన్మానం

రేగిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషిచేస్తానని నారు జనార్ధనరావు అన్నారు. మండలం సంకిలి గ్రామంలో శుక్రవారం నీటి సంఘ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో నీటి సంఘం అధ్యక్షులుగా నారు జనార్ధనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన నీటి సంఘ అధ్యక్షుడు నారు జనార్ధనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి సంఘాలు ఎన్నికలు రద్దు చేయడంతో సాగునీటి వనరుల నిర్వహణ ముందుకు సాగక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నికలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ముమ్ముందు అన్ని మంచి రోజులే అని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ,గ్రామ ప్రజలకు నారు జనార్ధనరావు ధన్యవాదాలు తెలిపారు. నీటి సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నారు జనార్ధనావు మాట్లాడుతూ ఏ నమ్మకంతో అయితే పదవిని అప్పగించారో అదే నమ్మకంతో నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలందిస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడు జనార్ధనరావుకు సంకిలి టీడీపీ క్యాడర్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వీరితో పాటు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా మనందరి మదిలో చిరస్థాయిగా మిగిలారని, అహింస, హరిజనోద్ధరణ కోసం పని చేసిన మహనీయుడు చూపిన బాటలో మనందరం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి హాజరై అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పని చేసిన ఆయన ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని స్వాతంత్రానంతరం ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పేరుతో జిల్లా ఉండటం ఆయన త్యాగాలకు గుర్తుగా నిలుస్తాయన్నారు. అటువంటి మహనీయుడుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవల్సిన తరుణమిదని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన ఆయన కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుందనడంలో సందేహం లేదు. త్యాగమూర్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలి. వారు చూపిన బాటలో నడవాలి. అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి. త్యాగధనుడైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రతి తెలుగువాడు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి అనురాధ, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, డిఎస్‌ఓ సూర్యప్రకాష్, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు బీసీసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియులకు అండగా నిలుస్తా



కవిటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

అగ్నికుల క్షత్రియులకు అండగా నిలుస్తానంటూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అగ్నికుల క్షత్రియ సామాజిక భవనంలో డాక్టర్



బెందాళం అశోక్‌కు కవిటి అగ్నికుల క్షత్రియ కులం తరపున ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారంపై ఎల్లవేళలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించనని అన్నారు. నియోజకవర్గంలో అగ్నికుల క్షత్రియులకు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నానని అన్నారు. మండల కేంద్రంలో గల అగ్నికుల క్షత్రియుల సమస్యలను ఇప్పటికే పరిష్కార దిశగా ప్రయత్నాలు చేపట్టి సఫలీకృతులమ య్యామని, మరో మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. పొల్లాయి లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ ఎంసి ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ, తెలుగుదేశం నాయకులు బెందాళం కామరాజు, వజ్జ రంగారావు, ఆరంగి త్రివిక్రమరావు, భావన రవి, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ కుత్తుమ లక్ష్మణరావు, కులపెద్దలు పొల్లాయి లక్ష్మణరావు, పొల్లాయి కృష్ణారావు, పొల్లాయి దేవరాజు, పొల్లాయి సింహాచలం, దున్న పురుషోత్తం, గొరకల రామారావు, పొల్లాయి ముకుందరావుతో పాటు పలువురు గ్రామపెద్దలు, దేశం నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాలకు చెందిన అగ్నికుల క్షత్రియ కులపెద్దలు పాల్గొన్నారు.

## ఈ బోరింగ్ పంపును బాగు చేయండి గురూ!

రాజాం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ అమ్మవారి కాలనీ దగ్గరలో ఉన్న మడ్డువలస నిర్వహిత కార్యాలయం దగ్గరలో చాలా రోజులుగా చేతిపంపు బోరింగ్ మరమ్మతులకు గురి కావడంతో నిరుపయోగంగా మారింది. ఇంత వరకు ఈ బోరింగ్ విషయంలో ఏ ఒక్క అధికారులు స్పందించక పోవడంతో దాని చుట్టూ పిచ్చి మొక్కలు, ఈత చెట్లు పెరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ చేతి పంపు బోరింగ్ వలన అమ్మవారి కాలనీ, ఆదర్శ నగర్ కాలనీ వాసులకు చాలా ఉపయోగంగా ఉండేది.రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ చేతి పంపు బోరును బాగు చేయవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## 18న పాలకొండలో మినీ జాబ్‌మేళా

### -జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్



వీరఘట్టం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మినీ జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదువకుని 18-28 ఏళ్ల నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు అర్హులని చెప్పారు. అర్హత కలిగిన యువత డిసెంబర్ 18 బుధవారం ఉదయం 9 గంటలకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించు మినీ జాబ్ మేళాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాకు వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు (ఒరిజినల్ మరియు జిరాక్స్), ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో జాబ్‌మేళాకు హాజరు కావాలని వివరించారు. మరిన్ని వివరాలకు 6301275511 మొబైల్ నెంబర్‌కు సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటన చేయడం అమరజీవి త్యాగాలకు నిజమైన నివాళిగా పేర్కొంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి, పాలక నారాయుడు, ఎఎంఓ కోటిబాబు, ఉద్యానవనాల అధికారి సత్యారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, త్రినాధరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త



## పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి



రేగిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఆదివారం రేగిడి ఆముదాలవలస రోడ్డుకు రూ.70లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మౌళిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో పంచాయతీ నిధులు రూ.13వేల కోట్లను దారి మళ్లించి పల్లెలను, గ్రామ పరిపాలనను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు. గాడి తప్పిన పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. అనంతరం కొమిరి గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోండ్రు జగదీష్, కిమిడి అశోక్‌కుమార్, దూబ ధర్మారావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, గురవాన నారాయణరావు, ధనుంజయ్, రమేష్, మజ్జి శ్రీను, బెవర రాంబాబు, కడగల నాగరాజు, జయరాం, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వెంచర్ పార్కులో సండే సందడి





సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో పర్యాటకుల సండే సందడి చేశారు. ఆదివారం కావడంతో పెద్దఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. మెట్టుగూడ జలపాతం, ఆడలి యు పాయింట్ వద్ద పర్యాటకులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పార్కును తిలకించి బోట్ షికార్, హ్యాంగింగ్ బ్రిడ్జ్, స్కై సైకిల్, 5డి థియేటర్ వంటివి వాటిలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్ధంతిని ఆత్మార్పణ దినంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో తిప్పన లక్ష్మణరావు, బచ్చు జగన్, ఉపేంద్రకుమార్ పొరిఢ, అనపాన తిరుపతి, మహేష్, శ్రీను, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఈ సీజన్‌ను ప్లాటినం లవ్ బ్యాండ్స్‌తో సెలబ్రేట్ చేసుకోండి

టెక్కలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

చలికాలంలో స్వచ్ఛమైన గాలి ప్రేమతో నిండిపోతుంది. ఈ కాలం ప్రత్యేక బంధాలను ఆనందంగా జరుపుకునే వేదికగా మారుతుంది. అది పెళ్లి కావచ్చు, వార్షికోత్సవం కావచ్చు, ఇంకా ఏదైనా కావచ్చు, ప్రేమ అనేది అందమైన రూపాలలో విరబూస్తుంటుంది. ఈ రోజుల్లో జంటలు తమ ప్రేమను సంప్రదాయాలకు తలొగ్గకుండా స్వతంత్రంగా ఆస్వాదిస్తున్నారు. సందేహాలు, భయాలు వీడి తమ ప్రేమను చాటుకుంటున్నారు. ఒకరికి ఒకరు గౌరవించుకుంటూ తమ భవిష్యత్తుకు పునాది వేసుకుంటున్నారు. ఈ విశేషమైన క్షణాలను విశిష్టంగా జరుపుకోవడానికి ఉన్న ఏకైక లోహం 'ప్లాటినం'. ఇది బంధం ఎంత విలువైనదో గుర్తు చేసే అరుదైన లోహం.

## టీకేఎం నుంచి క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్ ఆవిష్కరణ

గార, డిసెంబర్ 15 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సెడాన్ టు ది కోర్‌గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వాహనాన్ని శుక్రవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉందన్నారు. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్ ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటి లేని అధునాతనతను తెస్తుందన్నారు. తద్వారా ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వాహనం వినియోగదారుల అంచనాలను మించిన అనుభవాలను అందిస్తుందన్నారు.

16 -12pg 9 cheli.qxd:16 -12pg 9 cheli.qxd 1/1/02 5:55 AM Page 1



# ఆధ్యాత్మిక ప్రాధాన్యం గల ధనుర్మాసం



సాధారణంగా కొన్ని మాసాలలో భక్తులు నిష్టలతో, భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తుంటారు. అలాంటి మాసాలే శ్రావణమాసం, కార్తీక మాసం, మాఘమాసం. చాలామంది ఈ మాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉందనుకుంటారు. కానీ ధనుర్మాసం కూడా ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యంగల నెల. ఈ నెలకు కూడా చాలా ప్రత్యేకత ఉంది. ఈ ధనుర్మాసం శ్రీమహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసం. ఒక సంవత్సరాన్ని రెండు ఆయనాలుగా విభజించారు. మొదటిది ఉత్తరాయణం, రెండవది దక్షి ణాయనం. దక్షి ణాయనమంటే దేవతలకు రాత్రి, ఉత్తరాయణమంటే పగలు. దక్షి ణాయనమంటే రాత్రి వదిలి పగలు ప్రవేశించే సమయం, ప్రాతఃకాలం వంటిది. మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో దక్షి ణాయన ముగిసి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది.

సూర్యుడు నెలకు ఒక్కసారి చొప్పున 12 నెలలు 12 రాశులలో సంచరిస్తాడు. ఈ విధంగా సూర్యుడు ధనస్సు రాశిలోకి సంచరించే సమయాన్ని ధనుర్మాసం అని పిలుస్తారు. సాధారణంగా ధనుర్మాసం ఎప్పుడూ కూడా చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబర్ 15 లేదా 16వ తేదీన వస్తుంది. ఈరోజు నుంచి ప్రొద్దున్నే ప్రాతఃకాలంలో ఆలయాలన్ని సూర్యోదయానికి ముందే తెరుచుకుంటాయి బ్రహ్మీ ముహూర్తంలో. సూర్యోదయానికి ముందే అర్చనాధి కార్యక్రమాలని పూర్తిచేస్తారు దేవాలయాల్లో. ధనుర్మాసానికి ఇంత ప్రత్యేకత రావడానికి కారణాలేంటో తెలుసుకుందాం. ఆండాళ్ లేదా గోదాదేవి శ్రీ విష్ణుచిత్తుల వారికి పూల తోటలో లభించిన కుమార్తె. విష్ణు చిత్తుల దంపతులు ఈమెను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయసు వచ్చాక గోదాదేవి స్వామి రంగనాథుడిని తన భర్తగా పొందాలని తలచింది. అందుకోసం తిరుప్పావై వ్రతాన్ని ఆచరిస్తుంది. ఈమె 30 గీతాలు అంటే 30 పాసురాల్ని తానే రాసి స్వామి వారి కోసం రోజు ఒక గీతాన్ని ఆలపించి స్వామివారిని అలరిస్తుంది. దాంతో రంగనాథుడు పెద్దల సమక్షంలో ఆమెను వివాహం చేసుకుంటాడు. కళ్యాణం జరిగిన వెంటనే గోదాదేవి స్వామి వారిలో ఐక్యమైపోతుంది.

ఈ నెల రోజులు పల్లెలు, పట్టణాలు కళకళలాడుతూ కనిపిస్తాయి. ధనుర్మాసం ఆరంభాన్ని సంక్రాంతి పట్టడం అంటారు. ఈ మాసం రోజులు హరిదాసుల కీర్తనలు, జంగమదేవరలతో, గంగిరెద్దులు ఆడించే వాళ్ళతో బహు సందడిగా ఉంటుంది ఊరువాడా. ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు కనువిందు చేస్తాయి. ధాన్యపు రాశులను ఇళ్లకు చేర్చిన రైతుల సంబరాలతో పల్లెలు సంక్రాంతి పండుగ కోసం ఎదురు చూస్తుంటాయి.



ధనస్సు రాశికి బృహస్పతి అధిపతి. బృహస్పతి అంటే బుద్ధిని వికసింప చేసేవాడు, జ్ఞానవంతుడు, సంస్కారవంతుడు. కాబట్టి ధనుర్మాస వ్రతం చేసేవారు జ్ఞానవంతులు, ఐశ్వర్యవంతులు అవుతారని పెద్దలు చెబుతారు. ఈ మాసంలో శ్రీ మహావిష్ణువును మధుసూదనుడు అని కూడా అంటారు. కాబట్టి ఈ ధనుర్మాస వ్రతానికి మధుసూదన వ్రతం అని పేరు. భక్తులు తమ శక్తి కొలది బంగారం, వెండి, రాగి లేదా మట్టితో చేసిన విష్ణు విగ్రహాన్ని అయినా చేయించి పూజా మందిరంలో పెట్టి పూజిస్తారు. బ్రహ్మీ ముహూర్త కాలంలో స్నానాధికాలు ముగించుకుని నిత్య పూజదికాలు పూర్తి చేసుకుని ఆ తర్వాత పంచామృతాలు కొబ్బరినీళ్ళు, పాలు, సుగంధ ద్రవ్యాలతో స్నానంచేయిస్తారు. శ్రీమహావిష్ణువు అలంకార ప్రియుడు, తులసి దళాలంటే ప్రీతి. పసుపు రంగు అంటే మహా ఇష్టం. కాబట్టి పసుపుపచ్చని పూలతో, తులసి దళాలతో ఆయనను అర్చిస్తాం. అలరిస్తం, అలంకరిస్తాం. విష్ణు నామాన్ని గానం చేస్తాం. కొన్నిచోట్ల నగర సంకీర్తన కూడా చేస్తారు. రకరకాల ప్రసాదాలు నైవేద్యం పెడతారు. వీటిలో చక్కెర పొంగలి, దద్దోజనం తప్పనిసరిగా ఉంటాయి. పులగం, కట్టెపొంగలి, పులిహోరలను మన శక్తి కొలది చేసుకోవచ్చు. ఈ ప్రసాదాలన్నింటిలో ఆరోగ్యకరమైన ఔషధ గుణాలు ఉన్నాయి. కాబట్టి మనం వీటిని ప్రసాదంగా స్వీకరించడం వల్ల ఆరోగ్యం దోషాలు తొలగిపోతాయి .

ఈ ధనుర్మాసం ముగ్గుల కి కూడా పెద్దపేట వేసిందనే చెప్పాలి.

తెలతెలవారేసరికి ముద్దులొలికే లోగిళ్ళలో అందమైన ముగ్గులు వేసి ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మల్ని ముగ్గులో పెట్టి పూలతో అలంకరిస్తారు. గొబ్బెమ్మలకు గుమ్మడి, బంతి, చామంతి, ముళ్ల గోరింటాకు మొదలైన పూలతో ఇంటి ఆడపడుచులు అలంకరించి తమ కోరికలు తీర్చుకుంటూ వారి కోర్కెల చిట్టాకు పాట కట్టి తమ కుటుంబాన్ని చల్లగా చూడ మంటూ ఇంతులంతా వేడుకునే తరుణమే ఈ గొబ్బెమ్మల సంబరం. అలాగే ఆవు పేడ క్రిమిసంహారిణి, భూసారాన్ని సారవంతం చేయడానికి కూడా ఇవి దోహదపడతాయి. మరో భక్తీ, ఆధ్యాత్మి కతల కలబోత హరిదాసుల నగర సంకీర్తన. హరిదాసులు తల మీద ఒక పాత్ర పెట్టుకొని రెండు చేతులలో చిడతలు, తాళాలు పట్టుకొని హరినామ సంకీర్తన చేస్తూ ఇంటింటికి వస్తారు. అందులో మనం ధాన్యాన్ని వేస్తాము. దేశం మొత్తం అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఇలా హరిదాసుల్ని ఆదరిస్తారు. ఇంకా ఈ ధనుర్మాసంలో గంగిరెద్దులు కూడా ఊరువాడ సందడి చేస్తాయి. పాడికి ఆవులు, పైరు పంటలకు ఎద్దులు చాలా ఉపకారం చేస్తాయి. కాబట్టి ఈ గోమాతని, ఎద్దుల్ని పూజించి కృతజ్ఞతా పూర్వకంగా ఈ గంగిరెద్దులని అలంకరించి గౌరవించడం మన సంప్రదాయం. ఈ మాసంలో సూర్యుడు ధనుస్సులో ప్రవేశించేటువంటి సమయం ప్రత్యేకంగా ధనుర్మాసం అనే పేరుతో మరల " కార్ముకంతు పరిత్యజ్య జషం సంక్రమతే రవిహి". అంటే ధనస్సును విడిచిపెట్టి మకరంల్లోకి ప్రవేశించేంతవరకు ధనుర్మాసం. అదే జనవరి 14వ తేదీ లేదా 15వ తేదీ ఉత్తరాయణంతో ధనుర్మాసం పూర్తవుతుంది. భోగి పండుగతో ధనుర్మాసానికి సమాప్తి. ఆరోజు గోదాదేవి కళ్యాణం చేస్తే ధనుర్మాసం పరిపూర్ణమవుతుంది.

ఫ్రెండ్స్ అందరికీ ధనుర్మాస ప్రారంభ శుభాకాంక్షలు.

**-పింగళి భాగ్యలక్ష్మి**

## తిరుప్పావై
## 1వ పాశురము



మార్గళిత్తింగళ్ మదినిఱైన్ద
నన్నాళాల్
నీరాడ ప్పోదువీర్ పోదుమినో
నేరిళైయీర్!
శీర్‌మల్‌గుమ్ ఆయ్పాడి
శెల్వచ్చిఱుమీర్ కాళ్ కూర్‌వేల్
కొడున్దొళిలన్ నన్ద కోపన్
కుమరన్
ఏరార్న్ద కణ్ణి యశోదై యిళం
శింగమ్
కార్‌మేని చ్చెంగణ్ కదిర్
మతియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే
పఱైతరువాన్
పారోర్ పుగళప్పడిన్దేలో
రెమ్బావాయ్

మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచి రోజు. మార్గశిరస్నానము చేయగోరు అందమైన ఆభరణ ములుగల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికల, రెండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి ఖిపరఖి యను సాధనమును పొందుట. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు.మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహము అయిన కృష్ణుడిని కాపాడుతున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్య ముతో నిండిన కన్నులుగల, సూర్యచంద్రుని ముఖముగల, ఎర్రని నేత్రములుగల, తాపమును పోగొట్టగల, మన ఇష్ట దైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి ఖిపరఖి యను సాధన మును అడుగుదాం రెండు అని అండాళ్ళల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

ఫలం : "కాలం కలిసిరావటానికి"

## చెలి చిట్కా

- గుమ్మడిగింజలను అముదపు దీపమున కాల్చి మసిచేసి తమలపాకులతో మడిచి తినవలయును ఎక్కిళ్ళు తగ్గును.
- చింతగింజలను తనెతో గంధముతీసి పచ్చకూర్పురమును చేర్చికంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.
- మజ్జిగలో సుద్ద కలిపి రాసిన కాలినపుండ్లు మానును.

# పట్టు చీరెలు పదిలంగా ..

ఎంతో ఖరీదైన పట్టు చీరలను మహిళలు కట్టుకోవటం కంటే అల్మారాల్లోనే ఎక్కువ రోజులు దాచుకుంటూ ఉంటారు. ఏదో ఫంక్షన్ కు కాసేపు కట్టుకుని మళ్లీ అల్మారాకే పరిమితం చేస్తారు. మరి అలాంటి పట్టుచీరలను పదేపదే ఉతకటం సాధ్యం కాదు. కాబట్టి... కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మనసుకు నచ్చిన చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవచ్చు. అదెలాగంటే... పట్టు చీరలను



**ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవాలంటే...**

- ఒకసారి వాడిన చీరను రెండు మూడు గంటలసేపు నీడలో గాలి తగిలేలా ఆరేయాలి. ఆ తరువాత పైట చెంగు లోపలివైపు వచ్చేలా మడతపెట్టాలి. పైటంచు భాగం లోపలివైపు ఉంటే మంచిది. పొడిగా ఉండే తెల్లటి కాటన్ లేదా మస్లిన్ వస్త్రంలో చుట్టి బీరువాలో పెట్టాలి.
- పట్టుచీరలను మూడు నెలలకోసారి బయటకు తీసి కాసేపు నీడపట్టున ఆరేయాలి. ఆ తరువాత గతంలో వేసిన మడతను మార్చాలి. ఒకే మడతలో ఎక్కువ రోజులుంటే పోగులు తెగిపోవచ్చు.
- వీటిని డ్రైక్లీనింగ్‌కు ఇవ్వాలి. చీర మీద కాఫీ, టీ మరకలు పడితే అక్కడ రెండు చుక్కలు షాంపూ వేసి చన్నీటితో శుభ్రం చేయాలి.
- పట్టుచీరలను హ్యాంగర్‌లకూ తగిలించొచ్చు. కానీ హ్యాంగర్‌కు ఒక్క చీరే ఉండాలి. వేరే హ్యాంగర్లకు మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. స్టీలు/ ఇనుప హ్యాంగర్ల వల్ల చీరలపై మెటల్ మరకలు పడే ప్రమాదముంది కాబట్టి చెక్క హ్యాంగర్లనే వాడాలి.
- నాఫ్తలిన్ ఉండలను వేసి మూటకట్టి చీరల మధ్య పెడితే పురుగుల బెడద ఉండదు. మంచి పరిమళమూ వస్తుంది. అలాగే ఎండు వేపాకులను మూటకట్టి చీరల అడుగున పెట్టాలి. దీనివల్ల చిన్నచిన్న పురుగులు దరిచేరకుండా పట్టుచీరలకు చిల్లులు పడకుండా ఉంటాయి.











# పిల్లలకు కథలు చెప్పిస్తాయి..

అమ్మ చెప్పే కథ వింటేచాలు. బుజ్జాయిలు కంటినిండా నిద్రపోతారు. ఆ కథలోని పాత్రలను ఊహించుకుంటూ నిద్రలోకి జారుకుంటారు. అలాగే చిన్నారుల సృజనాత్మకతను పెంచడానికి వస్తున్న వీటన్నింటినీ వాళ్ల గదిలో ఉండేలా చూస్తే చాలు. వాళ్ల చిట్టి బుర్రను కథాలోకంలోకి వెళ్లేలా చేసేస్తాయి.

అడవి, రాజురాణి కోట వంటి పెయింటింగ్స్ ఆకర్షణీయమైన రంగుల్లో వస్తున్న వాల్పేపర్స్ పిల్లల గది గోడలకు ఉండేలా చేయాలి. వాటిని చూస్తే చిన్నారుల మనసులో ఎన్నో ఊహలు మెదులుతాయి. మరెన్నో ఆలోచనలు మొదలవుతాయి. వాటి నుంచి కథాప్రపంచంలోకి అడుగు పెడతారు. వారికొచ్చే సందేహాలను తీర్చి, ఆ బొమ్మల నుంచి కథ అల్లేలా చేయాలి. పిల్లలు చూస్తే కార్టూన్లు వాళ్ల నిద్రపోయే తలగడలా మారితే ఎలా ఉంటుంది? వాళ్ల ఊహాప్రపంచాన్ని మాటల్లో వర్ణించలేం. బార్బీ, చోటా భీమ్, ఢోక్లా వంటి పాత్రలన్నీ వారికి సమీపంలోనే ఉన్నట్లు అనిపించి మురిసిపోతారు. వాటికి సంబంధించినవన్నీ కథలుగా చెప్పడం మొదలు పెడతారు.



నదిలో నావలు, వాటిలో డిస్నీ క్యారెక్టర్లు ప్రయాణిస్తున్నట్లూ, బుజ్జాయిలకు నచ్చే జంతువులు డ్యాన్స్ చేస్తున్నట్లూ ఉండే బొమ్మల కార్పెట్లను పిల్లల గదిలో పరిచి చూడండి. వాటి నుంచే వాళ్ళు ఎన్నో కథల్ని ఊహించి చెప్పేస్తారు. ఏడాదిలోపు చిన్నారుల కోసం అక్షరాలు, అంకెల కార్పెట్లు పరిస్తే... వాటిని చూస్తూ నేర్చేసుకుంటారు. అలాగే వారి బెడ్‌పై పరిచే దుప్పట్లూ, కప్పుకొనే బ్లాంకెట్లపై బొమ్మలుంటే ఇక చెప్పనవసరం లేదు. ఆ డిజైన్ల పై ఇష్టంగా నిద్రపోతారు. అంతేకాదు, మత్స్యకన్యలా తయారుచేసిన బ్లాంకెట్, దిండు కలిపి కూడా వస్తున్నాయి. వీటిని చూసి ఏవేవో ఊహిస్తూ చిన్నారులు చెప్పే కథలను మనం వినాల్సిందే.



# జొన్న లడ్డు



**కావలసిన పదార్థాలు**

జొన్న పిండి: ఒక కప్పు, బెల్లం: అర కప్పు, పల్లీలు: అర కప్పు, నెయ్యి: పావు కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్.


తయారీ విధానం

పల్లీలను దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో పావుకప్పు నెయ్యి వేసి, వేడయ్యాక జొన్నపిండి జోడించి పచ్చి వాసన పోయేవరకు సన్నని మంటమీద వేయించాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్ తీసుకుని వేయించిన పల్లీలు, జొన్నపిండి, బెల్లం వేసి మెత్తగా మిక్సీ పట్టి ప్లేట్లో తీసుకోవాలి. పిండి మిశ్రమంలో మిగతా నెయ్యి, యాలకుల పొడి జోడించి బాగా కలిపి లడ్డూలు చేసుకుంటే కమ్మటి జొన్న మిఠాయి సిద్ధం.

# తగ్గాలంటే ఎన్ని మెట్లెక్కాలి?

వ్యాయామానికి సమయం లేదు... దగ్గర్లో జిమ్ లేదు అనేవారికి నిపుణులు ఇస్తున్న సలహా మెట్లు ఎక్కమనే! కెలోరీలు తగ్గిస్తూ దృఢంగా ఉండేలా చేయడం దీని ప్రత్యేకత. సరే కానీ...

ఇంతకీ ఎన్ని మెట్లు ఎక్కాలి అంటే... హాయ్ ఇంటెన్సిటీ వర్కవుట్... ఇది మెట్లు ఎక్కడకు సరిగ్గా సరిపోతుంది. పూర్తి శరీరానికి వ్యాయామం. నడక లాంటివాటితో ప్రస్తుత




ఎక్కువ కెలోరీలు ఖర్చయ్యేలా చేయగలదు. మెట్లు ఎక్కడం వల్ల నిమిషానికి 811 కెలోరీల వరకూ ఖర్చవు తాయట. అందుకే తరచూ చేస్తే త్వరగా బరువు తగ్గేలా చేయగలదు. వారానికి అయిదురోజులు అరగంట చొప్పున చేస్తే మేలట. లేదంటే 500700 మెట్లు ఎక్కినా మంచిదే. అయితే ఇలాపాటు ఆరోగ్యకరమైన ఆహారంపైనా దృష్టిపెట్టాలి. అంతేకాదు, కొన్ని విషయాలనూ గుర్తుంచుకోవాలి. 30 నిమిషాలు మెట్లు ఎక్కడం ఇబ్బందిగా అనిపిస్తే చాలాసేపు ఆగకుండా చేసి, ఆపై చిన్నపాటి విరామాలు తీసుకోవచ్చు. లేదా వీలున్నప్పుడల్లా ఎక్కినా సరే! ఇక్కడ ఎంత వేగంగా ఎక్కితే అంతే వేగంగా కెలోరీలు కరుగుతాయి. అయితే వంగిపోయినట్లుగా నడవొద్దు. పూర్తిగా శరీరాన్ని నిటారుగానే ఉంచాలి. ఇంకా చేతిలో బరువులు ఉంచుకుంటే ఫలితం మెరుగవుతుంది. దిగేప్పుడూ లిపిని ఉపయోగించకుండా మెట్లదారినే నడవండి.. ఇదీ మేలు చేసేదే!

# టచ్ చేయనివ్వకండి !

**ఇప్పుడు అందరి కాలక్షేపం ఫోనుగా మారిపోయింది. మారాం చేస్తున్నారనో, పనికి అడ్డుపడుతు న్నారనో పిల్లల చేతికి ఫోనులు ఇచ్చేస్తున్నాం.** తీరా అది వదులుకోని అలవాటుగా మారాక... ఎలా మాన్పించాలో తెలియక సతమతమవుతున్నాం. ఈ పరిస్థితి మీకూ ఎదురయ్యిందా? అయితే వెంటనే అడ్డుకట్ట వేయండి. లేదంటే శారీరకంగా, మానసికంగా వారిలో ప్రతికూల లక్షణాలెన్నో చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తోంది డబ్ల్యూహెచ్ అధ్యయనం. అంతేకాదు. వీరి సూచనల ప్రకారం ఐదేళ్లలోపు చిన్నారులు రోజు మొత్తంలో గంటకు మించి గ్యాడ్జెట్స్ ఉపయోగించకూడదట. మరేం చేయాలి?

**వ్యాపకాలు కావాలి:** భార్యాభర్తలిద్దరం ఉద్యోగులం. పిల్లల్ని కని పెట్టుకోలేకపోతున్నాం... ఫోనుని వదలడం లేదని వాపోతుంటారు చాలామంది. అరచేతిలోనే కావల్సినంత వినోదం, కాలక్షేపం దొరుకుతున్నప్పుడు దాన్నెలా వదులుతారు? మీరే ఆ దృష్టిని మళ్లించాలి. ఇందుకోసం వారికి ఇష్టమైన వ్యాపకాలు కల్పించాలి. అభిరుచులు ఏర్పరచాలి. మెచ్చిన ఆటలో శిక్షణకు పంపండి. సంగీతం నేర్పించండి. ఇవే కాదు... పెయింటింగ్, డ్యాన్స్... ఇలా పిల్లలు మెచ్చేది ఏదైనా పరవాలేదు. మెదడు పనితీరునీ మెరుగు



పరుస్తుంది. సమయం ఇవ్వండి. ఇంట్లో కొన్ని ప్రదేశాలను అంటే.. డైనింగ్ టేబుల్, రీడింగ్, పడక గదులను టెక్ ఫ్రీగా ఉంచడం తప్పనిసరి. ఒక్కసారి ఫోన్ చూడొద్దని ఆంక్షలు పెడితే మీకు తెలియ కుండా. ఇతరుల ఫోన్లపై ఆధారపడటం, కాస్త పెద్దపిల్లలైతే దొంగతనంగా మొబైల్స్ కొనడం జరుగు తుంది. మీరా అవ కాశం ఇవ్వకుడి నెమ్మదిగా అలవాటుని తప్పించుకోవ డానికి ముందు రోజుకి గంట సమయాన్ని సెట్ చేయండి. క్రమంగా ఆ టైం లేకుండా వారికి పనులు కల్పించండి.

# చర్మ సంరక్షణకు తాగండి !



చర్మ సంరక్షణ విషయంలో చాలా పట్టింపుతో ఉంటారు దక్షి ణ కొరియా వాసులు. చర్మం ఆరోగ్యంగా, నిగారింపుతో ఉండాలంటే ఎంత మోతాదులో నీరు తీసుకోవాలి అనే అంశంపై బుసాన్కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం చేశారు. 2040 ఏళ్ల మధ్య వయసున్న మందిని దీనికోసం ఎంచుకున్నారు. రోజులో ఎంత నీరు తీసుకున్నారు. ఎన్నిసార్లు మాయి రాసుకున్నారన్న దాన్నిబట్టి వాళ్లని బృందాలుగా విభజించారు. నెల తర్వాత వారి చర్మంపై పరిశీలించారు. ఎక్కువ నీరు తీసుకోవడంవల్ల మాయిశ్చర్ స్కిన్ వచ్చిందని తేల్చారు. అయి మెరుగైన చర్మ ఆరోగ్యానికి నీరు తీసుకోవడంతోనే సరిపెట్టుకోకుండా, మాయిశ్చరైజర్నీ వాడమంటున్నారు.

# ముగ్గులకు ఆహ్వానం

**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**



**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

# 'డాకు మహారాజ్' నుంచి మొదటి గీతం విడుదల



**కథల ఎంపికలో** వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతో ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన తదుపరి చిత్రం 'డాకు మహారాజ్'ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

కేవలం ప్రకటనతోనే 'డాకు మహారాజ్' పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ, ఇప్పుడు ఈ చిత్ర పాటల పండుగ మొదలైంది.

బాలకృష్ణ నటించిన గత మూడు చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించి, ఆ ఘన విజయాలలో కీలక పాత్ర పోషించిన తమన్ 'డాకు మహారాజ్'చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ది రేజ్ ఆఫ్ డాకు' పేరుతో మొదటి గీతం విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే, సంగీత ప్రియుల్లో ఉండే అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, తమన్ ఈ పాటను అద్భుతంగా స్వరపరిచారు. 'డాకు మహారాజ్' పాత్ర తీరుని తెలియజేసేలా గీత రచయిత అనంత శ్రీరామ్ అర్థవంతమైన, శక్తివంతమైన సాహిత్యాన్ని అందించారు.

"డేగ డేగ డేగ దేఖో వో దేఖో బేగా.. ఈ గుర్రంపై నరసింహం చేసే సవారి ఇదేగా" వంటి పంక్తులతో మరోసారి తన కలం బలం చూపించారు. ఇక గాయకులు భరత్ రాజ్, నకాష్ అజీజ్, రితేష్ జి. రావు, కె. ప్రణతి తమ అద్భుతమైన గాత్రంతో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. లిరికల్ వీడియోలో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. విజువల్‌గా అద్భుతంగా ఉంది. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపిస్తోంది. అలాగే ప్రగ్యా జైస్వాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు, బలమైన భావోద్వేగాలతో సినిమా అద్భుతమైన అనుభూతిని పంచనుందని లిరికల్ వీడియో స్పష్టం చేస్తోంది.

ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

'డాకు మహారాజ్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'ఉల్లాసంగానే ఉత్సాహంగానే' టీజర్ లాంచ్



**లోకేష్ బాబు దాసరి,** శిరీష నులు హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ఉల్లాసంగానే ఉత్సాహంగానే'. ఈ సినిమాను శ్రీ మైత్రీ క్రియేషన్స్ పతాకంపై యార్లగడ్డ ఉమామహేశ్వరరావు నిర్మిస్తున్నారు. కేవీజీ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఎండీ కలామ్, ఖదీర్ కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, ఏ సినిమాకైనా మంచి ప్రమోషన్ చేయాలంటే పీఆర్‌ఓ బాగా పనిచేయాలి. ఈ సినిమాకు నివాస్ బాగా ప్రమోషన్ చేస్తున్నారు. కొత్త ప్రొడ్యూసర్ ఇండస్ట్రీకి వస్తే ప్యాషనేట్‌గా సినిమాలు నిర్మిస్తారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే టైటిల్ ఫ్రెష్‌గా ఉంది. టీజర్ ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు జబర్దస్త్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజు గారికి, ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. మా జబర్దస్త్ నుంచి వచ్చిన ఎంతోమంది హీరోలు, మంచి ఆర్టిస్టులు అయ్యారు. అలా నాకు కూడా ఈ చిత్రంతో మంచి పేరు దక్కుతుందని ఆశిస్తున్నా. అన్నారు. హీరో లోకేష్ బాబు మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా రాజు గారికి థ్యాంక్స్. అలాగే మా ప్రొడ్యూసర్స్‌కు కూడా కృతజ్ఞతలు చెబుతున్నా. సినిమా కోసం మా రాజు గారు, ప్రొడ్యూసర్స్ ఎంత కష్టపడ్డారో దగ్గరగా చూశాను. ఇదొక మంచి లవ్ స్టోరీ. ఫీల్ గుడ్‌గా ఉంటూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది. ఈ సినిమా మా టీమ్‌కు మంచి సక్సెస్ ఇస్తుందని ఆశిస్తున్నాని అన్నారు. దర్శకుడు కేవీజీ రాజు మాట్లాడుతూ, దేవుడు మనకు డైరెక్ట్ గా సాయం చేయకుండా మరో మనిషి ద్వారా సాయం చేస్తుంటాడు. అలా నాకు మా ప్రొడ్యూసర్స్ రూపంలో వచ్చి సాయంచేశాడు. ఈ చిత్రంలో లోకేష్ ఎనర్జిటిక్‌గా నటించాడు. ఈ మధ్య మన హీరోలు లవ్ స్టోరీస్ తగ్గించారు. లోకేష్ మంచి లవ్ స్టోరీస్ చేస్తే పేరు తెచ్చుకుంటాడు. మా ఉల్లాసంగానే ఉత్సాహంగానే మూవీ టీజర్ చూశారు. మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాం. మా సినిమాలో మచ్చరవి గారు హీరో ఫాదర్ రోల్ చేశారు. అలాగే నాగమహేశ్ గారు హీరోయిన్ ఫాదర్ రోల్ చేశారు. మా హీరోయిన్ శిరీష మరో మూవీలో బిజీగా ఉండి రాలేకపోయింది. త్వరలో సాంగ్స్, ట్రైలర్ కూడా రిలీజ్ చేస్తాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే టీజర్ ఎలా ఉంది. మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. సినిమా కూడా అంతకంటే బాగుంటుంది. ఒక మంచి లవ్ స్టోరీని ఈ చిత్రంలో తెరకెక్కించారు మా డైరెక్టర్ రాజు గారు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. కో ప్రొడ్యూసర్ ఎండీ కలామ్ మాట్లాడుతూ, మా ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమా టీజర్ లాంఛ్‌కు వచ్చిన పెద్దలు రామసత్యనారాయణ గారికి థ్యాంక్స్. టీజర్ ఎంత బాగుందో మూవీ అంతకంటే బాగుంటుంది. త్వరలోనే చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

## శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'బాబు జగజ్జీవన్ రామ్'



**స్వాతంత్ర్య సమర యోధుడు,** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జీవితవిశేషాల ఆధారంగా రూపొందుతున్న సినిమా బాబు జగజ్జీవన్ రామ్. ఈ చిత్రాన్ని పెదరావూరు ఫిలిం స్టూడియోస్, తెనాలి బ్యానర్‌పై దర్శకుడు దిలీప్ రాజా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉన్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర షూటింగ్ విశేషాలను హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో చిత్రబృందం వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ సేవల గురించి ప్రేక్షకులకు తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాను. ఇప్పటికి రెండు షెడ్యూల్స్ కంప్లీట్ అయ్యాయి. బాబు జగజ్జీవన్ రామ్ గారి వర్థంతి అయిన జూలై 6న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని డాక్యుమెంటరీలా కాకుండా ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిస్తున్నాం. గాంధీజీ, నేతాజీ, లాల్ బహదూర్ శాస్త్రి, చంద్రశేఖర్ ఆజాద్ పాత్రలు ఉంటాయి. పీరియాడిక్ మూవీ కాబట్టి చిత్రీకరణకు కొంత సమయం ఎక్కువగానే తీసుకున్నా మంచి క్వాలిటీతో మూవీ చేస్తున్నాం. తెలుగుతో పాటు పాన్ ఇండియా భాషల్లో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రాన్ని రిలీజ్‌కు తీసుకొస్తాం అని అన్నారు. నటుడు మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ దిలీప్‌రాజా గారికి థ్యాంక్స్. బాబు జగజ్జీవన్ రామ్ గొప్పదనాన్ని ఈ మూవీ ద్వారా మనకు తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్న డైరెక్టర్ దిలీప్ రాజా గారికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

నటి మోనిక రెడ్డి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ చిత్రంలో ఇందిరా గాంధీ పాత్రలో నటిస్తున్నాను. ఇలాంటి అరుదైన పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది అన్నారు.

## మోడ్రన్ అప్సరసలా రెజీనా మెరుపులు



**సౌత్‌లో గ్లామరస్** హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ రెజీనా కసాండ్ర. ఈ అమ్మడు 2005లో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే 2010లో శివ మనసులో శృతి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. నెక్స్ట్ సందీప్ కిషన్‌కి జోడీగా రొటీన్ లవ్ స్టోరీ అనే మూవీలో చేసింది. ఈ సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు.

అయితే రవితేజకి జోడీగా చేసిన 'పవర్', సాయి ధరమ్ తేజ్ మొదటి సినిమా 'పిల్లా నువ్వు లేని జీవితం' రెజీనాకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చాయి. ఈ సినిమాల తర్వాత అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. ఆమె చివరిగా తెలుగులో 'ఎవరు' అనే మూవీతో సూపర్ హిట్ అందుకుంది. ఆ తరువాత చెప్పుకోదగ్గ మూవీస్ పడలేదు. తమిళంలో కూడా వరుసగా సినిమాలు చేస్తోన్న స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు మాత్రం రావడం లేదు. రీసెంట్‌గా తెలుగులో ఉత్సవం అనే మూవీతో రెజీనా ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ మూవీ పెద్దగా మెప్పించలేదు. అజిత్ విడాముయార్చి సినిమాలో రెజీనా కీలక పాత్రలో నటించింది. హిందీలో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాబీ డియోల్ హీరోగా తెరకెక్కుతోన్న 'జాట్' మూవీలో నటించింది. అలాగే 'సెక్షన్ 108', 'ఫ్లాష్ బ్యాక్' అనే హిందీ సినిమాలు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇలా ఈ బ్యూటీ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే ఈ రోజు రెజీనా కసాండ్రా బర్త్ డే సందర్భగా సోషల్ మీడియాలో చాలా మంది ఆమెకి విషెస్ చెబుతున్నారు.




## కొంటెచూపుతో కుర్రకారు మనసు దోచేస్తున్న రాశి సింగ్..



**వెండితెరపై** నటీనటులు యాక్టివ్‌గా ఉన్నా లేకపోయినా వారిని ప్రేక్షకులకు దగ్గర ఉంచేది సోషల్ మీడియా. అలా తన సోషల్ మీడియా పోస్టులతో ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది రాశి సింగ్. మామూలుగా ఒక క్యారెక్టర్ ఆర్టిస్టా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన నటికి హీరోయిన్‌గా అవకాశాలు రావడం చాలా అరుదు. కానీ రాశి సింగ్‌కు ఆ అదృష్టం దక్కింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్ను ప్రారంభించిన రాశి సింగ్.. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించి అలరించింది ఆ తర్వాత తనకు హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విలన్‌గా కూడా బ్యాక్ టు బ్యాక్ ఛాన్సులు వచ్చాయి. 'భూతద్దం భాస్కర నారాయణ' లాంటి కామెడీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్లో రాశి సింగ్ నటన చాలామంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. సుహాస్ హీరోగా నటించిన 'ప్రసన్నవదనం'లో విలన్‌గా నటించిన తర్వాత రాశి సింగ్ టాలెంట్ ఏంటో చాలామంది తెలిసింది. ప్రస్తుతం రాశి సింగ్ అప్‌కమింగ్ సినిమాలపై ఎలాంటి క్లారిటీ లేకపోయినా.. తన సోషల్ మీడియా ఫోటోలతో కుర్రకారును కవ్వించడం మాత్రం ఆపదు ఈ ముద్దుగుమ్మ. తాజాగా పింక్ కలర్ లెహెంగాలో ఫోటోలు షేర్ చేసి కొంటెచూపులు చూస్తూ మరోసారి తన ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది రాశి.

## డైరెక్టర్లే నాకు గురువులు

### - మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ

**'మా ఇంట్లో అత్త,** అక్కలు వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. అలా నిశితంగా గమనించటంతోనే సంగీతాన్ని నేర్చుకుంటూ వచ్చాను'అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ. ఆయన సంగీతాన్ని అందించిన పీరియాడిక్ వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడతో స్పెషల్ చిట్ చాట్..



**నేపథ్యం..?**

వైజాగ్‌లో పుట్టి పెరిగాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుకున్నాను. టిసిఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా 2011 నుంచి 2018వరకు జాబ్ చేశాను. ఉద్యోగం మానేసిన సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఈ క్రమంలో నాకు మా ఫ్యామిలీ నుంచి చాలా మంచి సపోర్ట్ వచ్చింది.

**మ్యూజిక్ అంటే ఆసక్తి ఎందుకు?**

మా ఇంట్లో అత్తలు, అక్క వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ముందు గిటార్ నేర్చుకోవాలనుకున్నాను. అందుకని శరత్ మాస్టర్ దగ్గర రెండున్నర నెలల పాటు బేసిక్స్ నేర్చుకున్నాను. తర్వాత నాకు నేనుగా సొంతంగా ప్లే చేస్తూ నేర్చుకోవటం స్టార్ట్ చేశాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ జాయిన్ అయిన తర్వాత కాస్త ఎక్కువ సమయం దొరికినట్లయ్యింది. కొన్ని సందర్భాల్లో అయితే కాలేజీలకు బంకులు కొట్టేసేవాడిని. అక్కడ మ్యూజిక్ బ్యాండ్స్‌తో కలిసి తిరగటం వల్ల మ్యూజిక్‌పై కాస్త పట్టు పెరిగింది.

**సినీ రంగంలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు?**

2011నుంచి 2018 వరకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూనే షార్ట్ ఫిల్మ్స్‌కు వర్క్ చేసేవాడిని. ఈ క్రమంలో ప్రదీప్ అద్వైత్ నన్ను జగన్నాటకం డైరెక్టర్ ప్రదీప్‌కు పరిచయం చేశారు. అలా సినీ ఇండస్ట్రీలోకి నా తొలి అడుగు పడింది. తర్వాత ఇండిపెండెంట్‌గా వర్క్ చేసుకుంటూ వస్తుండేవాడిని. ఆ సమయంలో నా చిన్ననాటి స్నేహితుడు మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల నన్ను గూఢచారి సినిమాలో కీ బోర్డ్ ప్రోగ్రామింగ్ కోసం వర్క్ చేయమని అడగటంతో వర్క్ చేశాను. ఆ తర్వాత క్షీర సాగర మథనం, నేడే విడుదల, మిస్సింగ్, శ్రీరంగనీతులు సినిమాలకు వర్క్ చేశాను. సినిమాలతో వెబ్ సిరీస్‌లైన సేవ్ ది టైగర్స్ సీజన్1, సీజన్2లకు సంగీతాన్ని అందించాను. రీసెంట్‌గా వికటకవి సిరీస్‌కు వర్క్ చేశాను.

**ఆయ్ సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?**

నేను సంగీతాన్నందించిన మిస్సింగ్ మూవీలో ఓ బీజీఎం బిట్ విన్న నిర్మాత బన్నీవాస్‌గారికి అది బాగా నచ్చింది.తప్పకుండా కలిసి పని చేద్దామని ఆ సందర్భంలో బన్నీవాస్‌గారు చెప్పారు. అన్నట్లుగానే ఆయ్ సినిమాకు వర్క్ చేసే అవకాశాన్ని కల్పించారు. అలా ఆయ్ సినిమాకు వర్క్ చేశాను.

**పీరియాడిక్ సిరీస్ వికటకవి వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ ?**

డైరెక్టర్ ప్రదీప్ మద్దాలికి ఏం కావాలనే దానిపై పక్కా క్లారిటీ ఉంది. అందువల్ల నేను వికటకవి సిరీస్‌కు వర్క్ చేసేటప్పుడు ఎక్కువగా కష్టపడలేదు. డైరెక్టర్సే నాకు గురువులు. అందువల్ల డైరెక్టర్ ప్రదీప్ మద్దాలికి కావాల్సిన ఔట్‌పుట్ ఇస్తూ వెళ్లానంతే. ఆయ్ సినిమాకు వర్క్ చేసేటప్పుడే వికటకవి సిరీస్‌లో మూడు ఎపిసోడ్స్‌కు మ్యూజిక్ చేశాను. ఆయ్ రిలీజ్ తర్వాత మరో మూడు ఎపిసోడ్స్‌ను కంప్లీట్ చేశాను. నేను డైరెక్టర్స్ టెక్నీషియన్.. వాళ్లకి కావాల్సిన ఔట్‌పుట్ ఇవ్వటమే నా ప్రయారిటీ. అది ఏ జోనర్ సినిమా అయినా, సిరీస్ అయినా మ్యూజిక్ చేయటానికి సిద్ధమే.

**మీకు ఇన్‌స్పైరింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?**

దేవిశ్రీ ప్రసాద్‌గారంటే నాకు చాలా ఇష్టం.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్?**

ప్రస్తుతం త్రీరోజెస్ సీజన్ 2తో పాటు ఆహాలో మరో రెండు వెబ్ సిరీస్‌లకు వర్క్ చేస్తున్నాను. కొన్ని సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే వాటి వివరాలను తెలియజేస్తాను.

## 'సతీ లీలావతి' టైటిల్ అనౌన్స్‌మెంట్



**వైవిధ్యమైన పాత్రలతో** కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. డిసెంబర్ 15,లావణ్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేసిన చిత్ర యూనిట్, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసింది. 'సతీ లీలావతి' చిత్రంతో మరోసారి డిఫరెంట్ రోల్, ఎగ్జయిటింగ్ కథాంశంతో మెప్పించటానికి లావణ్య త్రిపాఠి సిద్ధమయ్యారు. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తుండగా, బినేంద్ర మీనన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఉదయ్ పొట్టిపాడు మాటలు అందిస్తుండగా.. కోసనం విఠల్ ఆర్ట్ డైరెక్టర్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

16-12pg10exHMNWJQEPT.qxd:16-12pg10exHMNWJQEPT.qxd 1/1/02 5:58 AM Page 1



# భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా




## రెండో రోజు ఆట ముగిసే సరికి 405 పరుగులు

**న్యూఢిల్లీ:** బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, టీమిండియా మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తూ పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సరికి ఆసీస్ 7 వికెట్లు నష్టానికి 405 పరుగుల స్కోర్‌తో పటిష్ట స్థితిలో ఉంది. క్రీజులో అలెక్స్ కేరీ 4 పరుగులు, మిచెల్ స్టార్క్ 7 పరుగులతో ఉన్నారు. ఉదయం 28 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆదివారం 377 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు ట్రావిస్ హెడ్ 160 బంతుల్లో 18 ఫోర్ల సాయంతో 152 పరుగులు, భారీ శతకంతో మరోసారి సత్తాచాటగా, స్టీవ్ స్మిత్ 190 బంతుల్లో, 12 ఫోర్ల సాయంతో 101 పరుగులు చేసి సెంచరీతో రాణించాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో అదరగొట్టాడు. సిరాజ్, నితీశ్ కుమార్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. వర్షం కారణంగా తొలి రోజు 13 ఓవర్ల ఆట సాధ్యపడింది. దీంతో రెండో రోజు అరగంట ముందుగానే మ్యాచ్ ప్రారంభమైంది.

280 ఓవర్ నైట్ స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్, బుమ్రా, నితీశ్ దెబ్బకు 75 పరుగులకు మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు నాథన్ మెక్‌స్వీనీ 9 పరుగులు, ఉస్మాన్ ఖవాజా 21 పరుగులు చేసేటప్పటికి వారిని బుమ్రా ఔట్ చేశాడు. అనంతరం మార్నస్ లబుషేన్ 12 పరుగులు చేయగా, అతన్ని ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ వెనక్కి పంపాడు. లబుషేన్ ఔట్ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన ట్రావిస్ హెడ్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో స్మిత్ నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత బౌలర్ల దాడిని సమర్థంగా ఎదుర్కొంటూ ఈ జోడీ క్రీజులో చాలాసేపు పాతుకుపోయింది. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు ఏకంగా 241 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ సెంచరీ మార్క్ దాటేశారు. టెస్టుల్లో హెడ్‌కు ఇది 9వ శతకం కాగా, భారత్‌పై మూడోది కావడం గమనార్హం. ఇక స్మిత్ దాదాపు 25 ఇన్నింగ్స్‌ల తర్వాత శతకం బాదాడు. టెస్టుల్లో అతడికి ఇది 33వ సెంచరీ అయింది. ఇక సెంచరీలతో మరింత ప్రమాదకరంగా మారిన హెడ్, స్మిత్‌ను యార్కర్ కింగ్ బుమ్రా విడదీశాడు. స్వల్ప వ్యవధిలో స్మిత్, మిచెల్ మార్ష్ 5 పరుగులు చేసే సమయానికి ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్‌కు చేర్చి, భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. దీంతో రెండో రోజు ఆఖర్లో టీమ్ ఇండియా మళ్లీ రేస్‌లోకి వచ్చింది. ఇక మిగిలిన మూడు వికెట్లను మూడో రోజు తొలి సెషన్ లోనే పడగొట్టి, భారీ స్కోర్ నమోదు చేస్తేనే భారత్ గేమ్‌లో ఉంటుంది.

## మహిళల ఐపిఎల్ మినీ వేలంలో..
# ఆటగాళ్లపై రూ.కోట్ల వర్షం
### విండీస్ ఆల్ రౌండర్‌కు రూ.1.7 కోట్ల భారీమొత్తం

**న్యూఢిల్లీ:** మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుఐపీఎల్) మినీ వేలంలో ఆటగాళ్లపై కోట్ల రూపాయల వర్షం కురుస్తోంది. బెంగళూరు వేదికగా ఆదివారం జరిగిన ఈ వేలంలో విండీస్ ఆల్‌రౌండర్, లేడీయూనివర్సల్ బాస్గా పిలువబడే డియాంద్రా డొట్టిన్ను గుజరాత్ జెయింట్స్ రూ.1.7 కోట్ల భారీ మొత్తనికి సొంతం చేసుకుంది. ఈ మినీ వేలంలో మొదటిగా సోల్డ్ ఔటైన ప్లేయర్ డొట్టినే. డొట్టిన్ను 2023 డబ్ల్యూ పీఎల్ ఇనాగురల్ ఎడిషన్లో కూడా గుజరాత్ జెయింట్సే సొంతం చేసుకుంది. ఆ సీజన్లో జెయింట్స్ డొట్టిన్ను రూ.60 లక్షలకు దక్కించుకుంది. అయితే ఏమైందో ఏమో తెలీదు కానీ లీగ్ ప్రారంభానికి ముందే జెయింట్స్ డొట్టిన్ను వదిలేసింది. డొట్టిన్ తొలుత 2022లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. అయితే ఈ ఏడాది టి20 వరల్డ్ కప్ ముందు డొట్టిన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది. ఈ యేడు పొట్టి ప్రపంచ కప్‌లో డొట్టిన్ అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఐదు ఇన్నింగ్స్‌లో 120 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీసింది. కాగా, ఈసారి మెగా వేలంలో గుజరాత్ జెయింట్సే అత్యధిక పర్స్ వాల్యూతో బరిలోకి దిగింది. జెయింట్స్ వద్ద రూ.4.4 కోట్ల పర్స్ బ్యాలెన్స్ ఉంది.

# ఐపిఎల్‌లో భారత్ ఫ్యూచర్ స్టార్లు
### వీరిపైనే అందరి చూపు


అభిషేక్ శర్మ


హర్షిత్ రాణా


ముషీర్ ఖాన్


వైభవ్ సూర్యవంశీ

**న్యూఢిల్లీ:** పలువురు క్రికెటర్లు భవిష్యత్తులో టీమిండియా స్టార్‌లుగా ఎదగగలరని ఈ ఏడాదిలో నిరూపించుకున్నారు. ఇదే ఏడాదిలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వంటి వెటరన్ క్రికెటర్లు కూడా టి20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, ఈ ఏడాది టీమ్ ఇండియాకు కొత్త స్టార్లు కూడా వచ్చారు.వీరిలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ నుంచి అభిషేక్ శర్మ వరకు పేర్లు ఉన్నాయి. భవిష్యత్తులో టీమిండియాకు కాబోయే స్టార్‌లుగా మారే సత్తా ఉన్న ఐదుగురు ఆటగాళ్లపైనే అందరి దృష్టి నెలకొంది. ఐపిఎల్-2024లో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్నప్పుడు చాలా వివాదాలు సృష్టించాడు. ఈ ఐపిఎల్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు అతనికి రివార్డ్ లభించింది ఇప్పటి వరకు 12 టి20 మ్యాచ్‌లు ఆడి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీతో 256 పరుగులు చేశాడు. అలాగే ఈ ఏడాది రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేశాడు. తొలిసారే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టులో 150 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఇప్పటివరకు 6 టెస్టుల్లో 3 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాయంతో 371 పరుగులు చేశాడు. ప్రస్తుతం టీమిండియాతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు. ఇక 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇంకా టీమ్ ఇండియా జెర్సీని ధరించలేదు. ఈ ఏడాది ఐపిఎల్ వేలంలో వైభవ్‌ను పంజాబ్ కింగ్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల అండర్ 19 ఆసియా కప్‌లో అతడు అద్భుత ప్రదర్శన చేశాడు. కాగా సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్ ఈ ఏడాది దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అతను 2024 అండర్19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున 2 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతను రంజీ ట్రోఫీలో వడోదరపై డబుల్ సెంచరీ చేశాడు. మరో ప్లేయర్ హర్షిత్ రాణా 2024 ఐపీఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టు ద్వారా ఈ ఫాస్ట్ బౌలర్ టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీశాడు.



## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# మోహన్ బగాన్ జోరు

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో మోహన్ బగాన్ ఫుట్‌బాల్ క్లబ్ జోరు కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 3-2 గోల్స్ తేడాతో కేరళ బ్లాస్టర్స్ విజయం సాధించింది. మొహన్ బగాన్ తరఫున జేమీ మెక్లారెన్ 33వ నిమిషంలో, జాసన్ కమింగ్స్ 86వ నిముషంలోను, అల్బెర్టో రోడ్రిగ్వేజ్ 90+5వ ని.లోను తలా ఒక గోల్ సాధించారు. కేరళ బ్లాస్టర్స్ తరఫున జెసెస్ జిమెనెజ్ 51వ నిముషంలో, మిలోస్ డ్రింకిక్ 77వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తాజా సీజన్లో 11 మ్యాచ్‌లు ఆడిన మోహన్ బగాన్ జట్టు 8 విజయాలు, ఒక పరాజయం, 2 డ్రాలతో 26 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇక కేరళ బ్లాస్టర్స్ 11 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 7 పరాజయాలు, 2 డ్రాలతో 11 పాయింట్లు సాధించి పట్టికలో పదోస్థానంలో కొనసాగుతోంది. కాగా బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్, గోవా ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 2-2 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. బెంగళూరు తరఫున ర్యాన్ విలియమ్స్ 71వ నిమిషంలో, జార్జ్ డియాజ్ 83వ నిముషంలో చెరో గోల్ చేయగా, గోవా తరఫున సందేశ్ జింగాన్ 7వ నిముషంలో, సాహిల్ తవోరా 66వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తొలి సగంలో ప్రత్యర్థికి ఆధిక్యం సమర్పించుకున్న బెంగళూరు జట్టు, ద్వితీయార్థంలో సత్తాచాటి స్కోరు సమం చేసింది. తాజా సీజన్లో 12 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు 7 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానంలో ఉండగా, గోవా 19 పాయింట్లుతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ విక్టరీ
### 36-32 తేడాతో గుజరాత్ జెయింట్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** రెండు వరుస పరాజయాల తర్వాత తెలుగు టైటాన్స్ గెలుపు బాటపట్టింది. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్-11)లో భాగంగా పూణేలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 36-32తో గుజరాత్ జెయంట్స్‌పై విజయం సాధించింది. 12 పాయింట్లు సంపాదించిన స్టార్ రెయిడర్, కెప్టెన్ పవన్ సెహ్రావత్ కూతకెళ్లిన ప్రతీ సారి ప్రత్యర్థుల్ని హడలెత్తించాడు. 18 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 12 పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచర రెయిడర్ ఆశిష్ నర్వాల్ కూడా 6 పాయింట్లుతో రాణించాడు. ఆల్‌రౌండర్ విజయ్ మాలిక్ 18 పాయింట్లతో అదరగొట్టాడు. ప్రమార్ధం ముగిసే ఆఖరి నిమిషంలో గుజరాత్ ఒకసారి తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేస్తే, ద్వితీయార్ధంలో పవన్, ఆశిష్, విజయ్‌లు చెలరేగడంతో ప్రత్యర్థి జట్టును స్వల్ప వ్యవధిలో రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలిచింది. గుజరాత్ జట్టులో కెప్టెన్ గుమన్ సింగ్ 9 పాయింట్లు, రాకేశ్ 10 పాయింట్లు రెయిడింగ్‌లో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన హరియాణ స్టీలర్స్ దబంగ్ ఢిల్లీ షాకిచ్చింది. ఢిల్లీ జట్టు 44-37తో స్టీల్స్‌పై గెలుపొందింది. రెయిడర్, ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ లిక్ 15 పాయింట్లతో అద్భుతంగా రాణించాడు. అదేపనిగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచరుల్లో రెయిడర్ నవీన్ 7 పాయింట్లు, డిఫెండర్లు యోగేశ్ 4 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లతో రాణించారు. హరియాణా జట్టులో ఆల్ రౌండర్ మొహమ్మద్ రెజా 9పాయింట్లు, రెయిడర్ శివమ్ పతారే 6పాయింట్లతో ఆదుకున్నారు. సంజయ్, నవీన్, వినయ్ తలా 3పాయింట్లు చేశారు. జైదీప్, రాహుల్ చెరో 2 పాయింట్లు కొట్టారు.

# యేడాది మొత్తం రియల్ ఎస్టేట్ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 15:** భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్‌బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు, బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ యేడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో



రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ.5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం, ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ విదిశి, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణె, హైదరాబాద్.

48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ యేడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. 2024 సంవత్సరంలో గృహాల విక్రయాలు 9 నెలలు (జనవరి సెప్టెంబర్) కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, ఈ కాలంలో 3,80,000 కోట్ల రూపాయల విలువైన 2,000,000 యూనిట్లు అమ్ముడయ్యాయని నివేదిక పేర్కొంది. పండుగల కారణంగా గృహాలకు డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఢిల్లీ విదిశి ముందుంది సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఢిల్లీ విదిశి అమ్మకాల విలువ, విక్రయాల ప్రాంతం రెండింటిలోనూ ముందంజలో ఉంది. ఇది పెద్ద, ప్రీమియం గృహాలకు బలమైన డిమాండ్‌తో నడిచింది. ఈ ప్రాంతంలో దాదాపు 90 మిలియన్ చదరపు అడుగుల స్థలం విక్రయాలు జరిగాయి. 39,322 యూనిట్లలో రూ.1,20,000 కోట్ల కంటే ఎక్కువ విలువైనది. ఇది గత సంవత్సరం మొత్తం అమ్మకాల కంటే ఎక్కువ. విక్రయించిన ఇళ్ల విలువ పరంగా ఎన్‌సిఆర్ తర్వాత ముంబై రెండవ స్థానంలో ఉండగా, విక్రయించబడిన ప్రాంతం పరంగా బెంగళూరు రెండవస్థానంలో ఉంది. ముంబై లోని అపార్ట్‌మెంట్లు ఎక్కడ చిన్నవిగా ఉన్నాయో ఇది స్పష్టంగా సూచిస్తుంది. పండుగల సీజన్, హౌసింగ్ డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నందున, బెంగళూరులో ఇంటి విక్రయాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ త్రైమాసికంలో అమ్మకాలు 75,000 యూనిట్లను దాటే అవకాశం ఉంది గత మూడు త్రైమాసిక సగటుకు సమానంగా, మించి, పూర్తి సంవత్సర అమ్మకాలను 305,000 యూనిట్లకు తీసుకు వస్తుంది.

# భారత్‌లో నియామకాల జోరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగ నియామకాలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. ఇండియా డీకోడింగ్ జాబ్స్ రిపోర్ట్ ప్రకారం, గత సంవత్సరంతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతీయ కంపెనీల నియామక వృద్ధి 9.75% ఉండనుందని అంచనా వేస్తోంది. అకాడమీలో సగటున 3000 మంది ఉద్యోగులతో దేశవ్యాప్తంగా ఉన్న 200 ప్రముఖ కంపెనీల నివేదిక అందించింది. ఈ సంవత్సరం ఇండియా ఇంక్ 2025 వర్సెస్ 2024లో సగటున 9.75% ఎక్కువ ప్రొఫెషనల్‌ని నియమించుకునే రంగాల్లో కంపెనీలతో సానుకూల సంకేతాలను చూపుతోంది. ఐటీ పరిశ్రమ ఇంకా పుంజుకోనప్పటికీ ఈ పెరుగుదల ఉందని టాగ్డ్ వ్యవస్థాపక సభ్యుడు, సీఈవో దేవాశిష్ శర్మ ఈటీకి తెలిపారు. 2026 కోసం చాలా వరకు నియామకాలు (దాదాపు 76 శాతం) భర్తీ చేయబోతున్నాయని తెలిపింది. అయితే తాజా నియామకాలు కంపెనీలు ప్లాన్ చేసిన మొత్తం నియామకాల్లో 24% మాత్రమే. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు), కోర్ సెక్టార్, ఇంజినీరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, బిఎఫ్ఎస్ఐల ద్వారా నియామకాల వృద్ధిని చూడవచ్చని తెలిపింది. పరిశ్రమలలో 30% పైగా నియామకాలు భారతదేశంలోని టైర్ 2, 3 నగరాల్లో జరుగుతున్నాయి. పరిశ్రమలలోని 10 మంది యజమానులలో ఆరుగురు టైర్ 2, టైర్ 3 నగరాలు రాబోయే సంవత్సరంలో తమ టాలెంట్ అక్విజిషన్ ప్లాన్‌లో భాగమని శర్మ పేర్కొన్నారు. అన్ని పరిశ్రమలలో డిజిటల్, సైబర్ సెక్యూరిటీలలో అధిక డిమాండ్ ఉంది. ప్రస్తుతం భారతదేశంలో 1.66 మిలియన్ల మంది నిపుణులు పనిచేస్తున్నారు 1,600 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లులు ఉన్నాయి. ఇది 2025లో 36% వరకు వృద్ధి ఉంటుందని అంచనా వేశారు. ఫలితంగా ఈ జిసిసిల ద్వారా నియామకాలు ఉన్నాయని, వీటిలో ఎక్కువ భాగం కొత్త నియామకాలేనని చెబుతున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 12% పెరిగే అవకాశం ఉందని సీఈవో దేవాశిష్ శర్మ అన్నారు.



## వాణిజ్యం

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు 'ఛార్జింగ్' కొరత

**ముంబై, డిసెంబరు 15:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడంలేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం ప్యాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే చాలా తక్కువగా ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో 'ఇవి'లు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్‌లో 10శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే ఉండటం విశేషం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఛార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 'ఇవి'లకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది 'ఇవి'లకు, అమెరికాలో20 'ఇవి'లకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈవిధంగా మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ కోసం హోమ్ ఛార్జింగ్ సొల్యూషన్లపై ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పని చేయాలంటే వాటికి ఛార్జింగ్ అవసరం. వీటిని ఛార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ ఛార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణఆలస్యం



కారణంగా కొన్ని నిర్మాణాలకు ఉన్నాయి. ఛార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు 'ఇవి' ఛార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అది ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుండి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోని మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల ప్రత్యేక టాటా మోటార్స్‌దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తిని కొనసాగించాలి.

# బ్లూస్టోన్ జ్యుయెలరీ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 15:** బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న బ్లూస్టోన్ జ్యుయలరీ కంపెనీ ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1,000 కోట్లను సమీకరించాలని చూస్తున్నట్లు డీఆర్హెచ్పీ వివరాల ద్వారా వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ డైమండ్స్, గోల్డ్, ప్లాటినమ్, స్టడెడ్ జ్యుయెలరీ కేటగిరీల కింద ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ పోర్టన్ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద కలరీ కేపిటల్ ద్వారా 70,73,980 షేర్లు, సామా కేపిటల్ 41,00,970 షేర్లు, సునీల్ కాంత్ ముంజాల్, హీరో




ఎంటర్‌ప్రైజ్ పార్టనర్ వెంచర్స్, ఇతర భాగస్వాములు 40,00,000 షేర్లను విక్రయించనున్నాయి. అలాగే కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించనున్న తాజా ఇష్యూ రూ.750 కోట్లను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. బ్లూస్టోన్ మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,266 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 64 శాతంఅధికం. ఇదే క్రమంలో కంపెనీ నికరనష్టాలు స్వల్పంగా తగ్గి రూ.142 కోట్లకు చేరుకున్నాయి. కంపెనీని 2011 లో విద్యా నటరాజ్, గౌరవ్ కుష్వాహ స్థాపించారు. 2024 జూన్ నాటికి కంపెనీకి దేశవ్యాప్తంగా 110 సొంత స్టోర్లు ఉన్నాయి.

# క్రెడిట్ స్కోర్ పెరుగుదలకు టిప్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** క్రెడిట్ కార్డ్ పరిధిని పెంచడంతో పాటు త్వరగా లోన్ పొందడానికి మంచి క్రెడిట్ స్కోర్ అవసరం. దీనిని సిబిల్ స్కోర్ అని కూడా అంటారు. ఇది మూడు అంకెల సంఖ్య. ఇది 300నుండి 900 వరకు ఉంటుంది. ఇది కస్టమర్ సకాలంలో చెల్లింపు తీరును చూపిస్తుంది. ఇప్పటి వరకు మీ పర్సనల్ లోన్, హోమ్ లోన్, ఆటో లోన్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగం, సకాలంలో లోన్ రీపేమెంట్ మీ స్కోర్ బాగుండేందుకు కారణం. ఈ స్కోర్ మీరు మీ బకాయిలను సకాలంలో చెల్లించడం కోల్పోయారో లేదో చూపుతుంది. ఈ కారకాలన్నీ మీ క్రెడిట్ కార్డ్ స్కోర్‌ను రూపొందించడంలో సహాయపడతాయి. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణించబడుతుంది. బ్యాంకులు తక్కువ స్కోర్లు ఉన్న కస్టమర్లను రిస్క్‌గా పరిగణిస్తాయి. బ్యాంకులు ఎప్పుడైనా డిఫాల్ట్ అవుతాయని భావిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకు క్రెడిట్ కార్డ్ పరిమితిని కూడా చాలాసార్లు తగ్గిస్తుంది. మంచి క్రెడిట్ స్కోర్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఎక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్నవారు తరచుగా తక్కువ వడ్డీరేట్లతో ఎక్కువ రుణాలను పొందుతారు. ప్రాధాన్య రీపేమెంట్ వ్యవధిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు బీమా కంపెనీలు కూడా క్రెడిట్ స్కోర్‌ల ఆధారంగా ప్రీమియంలను సెట్ చేస్తాయి. అధిక క్రెడిట్ స్కోర్ ఆటో, ఆరోగ్యం లేదా ఇతర బీమా పాలసీలపై ప్రీమియంలను కూడా తగ్గిస్తుంది. ఎందుకంటే బీమా కంపెనీలు ఎక్కువ స్కోర్లు ఉన్న వ్యక్తులను తక్కువ రిస్క్, డిస్కౌంట్ ప్రీమియంలుగా పరిగణిస్తాయి. కొన్నిసార్లు అలాంటి కస్టమర్లు పాలసీపై 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే, రుణం పొందే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వారు వడ్డీపై తగ్గింపును కూడా పొందుతారు. ఇది చాలా డబ్బు ఆదా చేస్తుంది. ఉదాహరణకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సిబిల్ స్కోర్‌ను బట్టి మారుతూ ఉండే రాయితీ ప్రభావవంతమైన వడ్డీ రేట్లతో హోమ్ లోన్ సౌకర్యాలను అందిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించండి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.